ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

1-10-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 242, పేజీలు : 12 వెల : 8.00

బిజెపి అధికారంలోకి రాగానే ఇంటికో ఉద్యోగం: చౌహాన్
స్వామినాథన్‌కు కన్నీటి వీడ్కోలు
9లో

ఐఆర్ఆర్ కేసు

## లోకేష్‌కు సిఐడి నోటీసులు



### 4న విచారణకు హాజరు కావాలని ఆదేశం

**విజయవాడ,సెప్టెంబరు30,ప్రభాతవార్తప్రతినిధి:**ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో మాజీ మంత్రి నారా లోకేష్‌కు సిఐడి 41 సిఆర్పీసి కింద నోటీసులు జారీ చేసింది.ఢిల్లీలో శనివారం ఆయనకు నోటీసులు స్వయంగా అందజేసింది. అక్టోబరు 4న ఉదయం 10గంటలకు సిఐడి కార్యాలయంలో విచారణకు హజరు కావాలని విచారణకు హజరు కావాలని కోరారు.లోకేష్ కోసం నిన్న ఢిల్లీ చేరుకున్న సిఐడి అధికారులకు ఆయన జాడ తెలియలేదు.దీంతో వారు లోకేష్‌కు వాట్సాప్ ద్వారా 41 సిఆర్పీసి కింద నోటీసులు పంపించారు. అనంతర పరిణామాల్లో ఆయన టిడిపి ఎంపీ గల్లా జయదేవ్ కార్యాలయంలో ఉన్నట్లు గుర్తించి, లోకేష్‌కు స్వయంగా నోటీసులను ఇచ్చారు. అమరావతి ఇన్నర్ రోడ్డు కేసులో లోకేష్ సిఐడిని ఏ14గా చేరుస్తూ సిఐడి న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేసింది.ఈ పరిణామాల్లో లోకేష్ హైకోర్టును ఆశ్రయించారు. ఆయన పిటిషన్‌పై విచారణ చేపట్టిన న్యాయస్థానానికి అమరావతి ఇన్నర్ రింగ్‌రోడ్డు ఎలైన్‌మెంటు స్కామ్ వ్యవహారంలో నమోదైన కేసులో ఏ14గా నారాలోకేష్ పేరును సిఐడి చేర్చినట్లు, ఇది అన్యాయమని లోకేష్ తరపు న్యాయవాది వాదించారు.నారా లోకేష్ ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో ముందస్తు బెయిల్ దాఖలు చేయడం ఆశ్చర్యకరమని సిఐడి తరపున ఎజి శ్రీరామ్ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. ఇన్నర్‌రింగ్‌రోడ్డు కేసులో 41ఏ సిఆర్‌పిసి నోటీసులు ఇస్తామని ≫2

పట్టణాలు, నగరాల్లో

# శాశ్వత భూహక్కు పథకం

### 123 అర్బన్ ప్రాంతాల్లోని 15 లక్షల ఎకరాల్లో భూ సర్వే

### నిర్దిష్ట వ్యవధిలో సర్వే ప్రక్రియ పూర్తికి చర్యలు : సిఎం జగన్



**విజయవాడ,సెప్టెంబరు30, ప్రభాతవార్తప్రతినిధి:** పట్టణ,నగర ప్రాంతాల్లో వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్ష పథకాన్ని క్రీయాశీలకంగా అమలు చేసే దిశలో కార్యణ ముమ్మరంగా జరగాలని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి సంబంధిత అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు.రాష్ట్రంలో శాసన సభలో ప్రస్తావించిన అంశాలకు అనుగుణంగా ప్రభుత్వం ప్రణాళికాయుతంగా చర్యలు చేపట్టింది. పట్టణ,నగర ప్రాంతాల్లో ఇప్పటి వరకు వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్ష పథకం కింద జరుగుతున్న పనులను ప్రణాళికయుతంగా చేపట్టాలని సిఎం వైఎస్ జగన్ అధికార యంత్రాంగానికి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎప్పటికప్పుడు స్పష్టమైన అంచనాలతో ముందుకు అడుగులు వేయాలని సిఎం జగన్ సూచించారు. ఈ సర్వేని నిర్దేశిత వ్యవధిలో పూర్తి చేసేందుకు చేపట్టిన చర్యలపై అప్డేట్ నివేదికలు అవసరమని వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్ష పథకం ప్రగతి గుర్తించగలమని స్పష్టం చేసారు. సిఎం జగన్ అధికారులతో ఆయన నేరుగా మాట్లాడే సందర్భంలో 123 అర్బన్ ప్రాంతాల్లో 15,02, 392 సర్వే కార్యక్రమాన్ని పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు అందుబాటులో ఉంచాలన్నారు. ఇప్పటికే గ్రామీణ పత్రాల్లో మొదటి దశ సమగ్ర భూసర్వేను పూర్తిచేసి, 2000 మందికి శాశ్వత భూమి హక్కు పత్రాలు అందించామన్నారు. దేశంలోనే ఒక ఆదర్శవంతంగా చేపట్టిన శాశ్వత భూహకు భూరక్షపథకం ఆదర్శనీయంగా నిలిచిందన్నారు. సర్వేకి సంబంధించిన ప్రతి అంశానికి సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.పైలెట్ ప్రాజెక్ట్ పూర్తి, సంచార న్యాయశాలలు ఉంటాయన్నారు.ఇవి సర్వే ప్రక్రియలో నాణ్యత అనే అంశం కీలకమన్నారు.
వివాదాల పరిష్కారంలో కుడా అలాంటి క్వాలిటీతో కూడిన ప్రక్రియలన్ని ఉండాలన్నారు.సమగ్ర సర్వే థర్డ్ పార్టీ పర్యవేక్షణ ఉండాల్సిందేనన్నారు.దీని వలన పక్షపాతం,వివక్ష, అవినీతికి ఆస్కారం లేకుండా ఉంటుందన్నారు. సిబ్బందిలో జవాబుదారీ తనం కుడా వస్తోందన్నారు.సర్వేలో ఏరియల్ ఫ్లైయింగ్, డ్రోన్ ఫ్లైయింగ్ నెలవారీ లక్ష్యాలను పెంచాలన్నారు. సర్వే అనంతరం శాశ్వత భూ హక్కు కల్పిస్తూ ల్యాండ్ టైటిలింగ్ కార్డు జారీ చేయటం జరుగుతుందన్నారు. ఆధార్ తరహాలోనే ఈకార్డుకుకూడా 14 నెంబర్లతో యూనిక్ ఐడెంటిఫి కేషన్ సంఖ్యను కేటాయిస్తామ ≫2

# గతితప్పిన జగన్ పాలన



శనివారం మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాలకృష్ణ

### ప్రజల దృష్టిని మళ్లించడానికే అక్రమ కేసులు

### స్కిల్ డెవలప్‌మెంట్‌లో ఒక్క రూపాయి అవినీతి లేదు

### రేపటినుంచి భువనేశ్వరి నిరాహారదీక్ష: టిడిపి ఎమ్మెల్యే బాలకృష్ణ

**నంద్యాల, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:** టిడిపి జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును గత 20 రోజుల క్రితం ఎక్కడైతే సిఐడి అధికారులు అరెస్టుచేశారో అక్కడే శనివారం రాష్ట్రస్థాయి పొలిటికల్ కమిటీ ప్రత్యేకంగా సమావేశం అయింది. ఈసమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు అచెనాయుడు, నందమూరి బాలకృష్ణ, యనమల రామకృష్ణుడు, బిసి జనార్ధన్‌రెడ్డి, రామనాయుడు, నక్క ఆనందబాబు, కొల్లు రవీంధ్ర, వంగలపూడి అనిత, షరీఫ్, పయ్యావుల కేశవ్, కాల్వ శ్రీనివాసులు, నారా లోకేష్, బీద రవిచంద్రయాదవ్, చింతకాయల అయ్యన్నపాత్రుడులు ఉన్నారు. వీరిలో నారా లోకేష్ ఢిల్లీ నుంచి వర్చువల్‌గా సమావేశంలో పాల్గొన్నారు. బీద రవిచంద్ర యాదవ్, అయ్యన్నపాత్రుడు హాజరుకాకపోవడం విశేషం. సమావేశం అనంతరం హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ మాట్లాడుతూ అరెస్టులకు అదిరేది లేదు, బేదిరేదిలేదన్నారు. నంద్యాలకు చేరుకున్న బాలకృష్ణకు టిడిపి నాయకులు, జనసేన నాయకులు ఘనస్వాగతం పలికారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడడానికి ప్రతిఒక్కరు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.
రాష్ట్రంలో వైఎస్సార్సీ గతి తప్పిన పాలన చేస్తుందన్నారు. అక్రమ కేసులకు భయపడేది లేదని మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిక్కమీద వెంట్రుక పీకలేరని ఘాటైన వ్యాఖ్యాలు బాలకృష్ణ పేర్కొనడం విశేషం. స్కిల్ డెవలప్‌మెంటు కేసులో ఒక్కరూపాయ అవినీతి లేకపోయినా అక్రమ కేసు పెట్టారని ఆరోపించారు. జగన్‌రెడ్డి దోపిడితో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇసుక, మద్యం, దోపిడితో పాటు అన్నిరకాల బాదుడే బాదుడు ప్రజలపై పెనుభారం మోపుతున్నారన్నారు. చంద్రబాబు, లోకేష్ చేపట్టిన యాత్రలకు ప్రజలు బ్రహ్మరథం పట్టడం వైఎస్సార్సీ ప్రభుత్వానికి కంటిమీద కునుకులేకుండా పోయిందన్నారు. మా సోదరి భువనేశ్వరీ అక్టోబరు 2న గాంధీ జయంతి నాడు నిరాహారదీక్ష చేస్తుందని సమాచారం ఇచ్చిందన్నారు. జనసేన అధిపతి పవన్ కల్యాణ్ చేపట్టె వారాహి యాత్రకు టిడిపి పార్టీ పూర్తి మద్దతు ఇస్తుందన్నారు. చంద్రబాబు అరెస్టు తరువాత రాష్ట్రంలో కొంతమంది తట్టుకోలేక గుండె అగి చనిపోయిన కుటుంబాలకు వ్యక్తిగతంగా పరామర్శించి ≫2

## నేటి నుంచి పవన్ నాలుగోవిడత వారాహి యాత్ర



**విజయవాడ, సెప్టెంబరు30, ప్రభాత వార్తప్రతినిధి:** జనసేన అధినేత పవన్ కల్యాణ్ రాష్ట్రంలో నాలుగువ విడత వారాహి యాత్రను అక్టోబరు 1 నుంచి ప్రారంభిస్తున్నారు.ఈ యాత్రకు తెలుగుదేశం పార్టీ సంఘీభావం ప్రకటించింది. టిడిపి ఎంఎల్‌ఏ నందమూరి బాలకృష్ణ ఈ విషయాన్ని స్పష్టం చేసారు.చంద్రబాబు అరెస్టయి జైలులో ఉన్న నేపథ్యంలో పవన్ చేపట్టిన ఈ యాత్రకు రాజకీయంగా అత్యంత ప్రాధాన్యతను సంతరించుకుంది.చంద్రబాబు అరెస్ట్ తరువాత రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్న చంద్రబాబును పవన్ కల్యాణ్ ములాఖత్‌లో కలుసుకున్నారు.
అనంతర పరిణామాల్లో టిడిపితో జనసేనతో పొత్తుకు నిర్ణయించు కుందని పవన్ ప్రకటించారు. చంద్రబాబు అరెస్ట్‌కు వ్యతిరేకంగా జనసేన టిడవిపితో కలిసి సంఘటిత ఉద్యమాలను చేస్తోంది.ఈ క్రమం లోనే పవన్ కల్యాణ్ నాలుగవ విడుత వారాహి యాత్రను చేపట్టాలని నిర్ణయంచుకున్నారు.ఈ యాత్ర ఉమ్మడి కృష్ణాజిల్లా దివిసీమలోని ఆదివారం .అవనిగడ్డలో ప్రారంభంకానున్నది. అవనిగడ్డ నుంచి మచిలీపట్టణం, పెడన, కైకలూరు నియోజకవర్గాల మీదుగా ఈయాత్ర సాగే విధంగా రూట్ మ్యాప్‌ను ఖరారు చేసినట్లు జనసేన రాజకీయ వ్యవహారాల ఇన్‌చార్జీ నాదెండ్ల మనోహర్ తెలిపారు.
తెలుగుదేశంతో ఎందుకు జనసేన పొత్తులో వెళ్తుంది,చంద్రబాబు అక్ర మంగా అరెస్ట్ చేసిన వ్యవహారంపైన పవన్ వారాహి యాత్ర సందర్భంగా చంద్రబాబు కీలకంగా వెల్లడిస్తారని తెలిపారు.జగన్ ప్రభుత్వ అనుచిత విధానాలను ప్రజలకు వివరిస్తార న్నారు. వారాహి యాత్రలో టిడిపి పాల్గొంటుందన్నారు.



శనివారం ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం

### ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు

## రాష్ట్రమంతా ప్రారంభం

### తొలి రోజున 630 శిబిరాలు మొదలు

### 5 దశలుగా జరుగుతున్న కార్యక్రమం

**విజయవాడ,సెప్టెంబరు30,ప్రభాతవార్తప్రతినిధి:** జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా శనివారం రాష్ట్రమంతటా తొలిరోజున 630 శిబిరాలు ప్రారంభమయ్యాయి. ఎపిలో జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.ఈ నెల 15న ప్రారంభమైన ఈ కార్యక్రమం అయిదు దశలుగా జరుగుతుంది.జగనన్న ఆరోగ్య సురక్షకు సంబంధించిన నాలుగవ దశ కార్యక్రమలను శుక్రవారం సిఎం జగన్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ రోజు శిబిరాలన్ని కార్యచరణలోకి వచ్చాయి. ఇందుకు సంబంధించి సిఎం జగన్ ఆదేశాలను జారీ చేస్తూ ఈ ప్రొగామ్ లైన్ డిపార్టుమెంటు అధికారులంతా సమన్వయంతో వ్యవహరిస్తూ మంచి ఫలితాలను సాధించేలా కృషిచేయాలన్నారు. ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు ఏఎన్ఎం/సిహెచ్‌ఓల ఇంటింటి సర్వే నిర్వహిస్తున్న ఆరోగ్య సిబ్బంది తీసుకుని వచ్చిన సమాచారం.వివిధ పరీక్షలను అనుసరించి ఆరోగ్యశిబిరాల నిర్వహహణ ఉండాలన్నారు.అవసరమైన శిక్షణను, ప్రచార సామాగ్రిని టెస్టింగ్ కిట్లను, ఔషధలను, అవసరమైన ఇతర సామాగ్రిని ముందుగానే వారికి అందజేయాలని ఆరోగ్య సిబ్బంది ఇంటింటి సర్వే నిర్వహించే సమయంలో సాధారణ వ్యాధులతో పాటు దీర్ఘకాలిక వ్యాధులు. గర్భిణీలు, బాలింతలు తగిన బరువులేని పిల్లలు,క్షయ,కుష్టు సంక్రమించని, సంక్రమించే వ్యాధులతో బాధపడేవారిపై ప్రత్యేక దృష్టి సారించేలా చూడాలన్నారు.
ప్రత్యేకించి గిరిజన ప్రాంతాల్లో సికిల్‌సెల్ అనీమియా, మలేరియా,డెంగ్యూ తదితర వ్యాధులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.పట్టణ ప్రాంతాల్లోని మురికివాడ ప్రజలకు పూర్తిస్థాయిలో ఆరోగ్య పరీక్షలు నిర్వహించిన నివేదికలను అనుసరించి వారిలో ఎటువంటి ఆరోగ్య సమస్యలు ఉన్నా వెంటనే తగిన వైద్యసేవలు అందజేయా ≫2

# పోలీసులు జీపుతో ఢీకొట్టి చంపారు?

### పారిపోతున్న నిందితునిపై సెబ్ పోలీసుల అరాచకం

### గాయపడిన ఇద్దరిపై కేసు నమోదు చేయించిన పోలీసులు

### పారిపోతూ తమ జీపును ఢీకొట్టారని పోలీస్ వాదన

### పోలీసులపై హత్య కేసు నమోదు చేయాలని బాధితుల డిమాండ్

### పోస్టుమార్టంగది వద్ద ఆందోళన, గిరిజన సంఘాల మద్దతు



పోస్టుమార్టంగదివద్ద ఆందోళన చేస్తున్న బంధువులు

**కర్నూలు, సెప్టెంబరు 30, ప్రభాతవార్త :** గిరిజన తాండాలో ఉన్న గిరిజనులు నాటు సారా తరలిస్తున్నారన్న అనుమానంతో సెబ్ పోలీసులు వెంబడించారు. వారిని చూసి ద్విచక్ర వాహనంపై వెళ్తున్న గిరిజనులు మరింత వేగంగా వెళ్లారు. ఈ క్రమంలో సెబ్ పోలీసుల జీపు తగలడంతో గాయపడ్డారు. ఒకరు కోలుకోగా మరొకరు కోలుకోలేక మృతి చెందారు. వేగంగా వెళుతూ తమ జీపు ముందు వైపు బైక్‌తో ఢీకొనడంతో ప్రమాదం జరిగిందని పోలీసులు చెబుతున్నారు. ఆ మేరకు ఎఫ్ఐఆర్ నమోదు చేయించారు. అయితే పోలీసులే ఉద్దేశ్యపూర్వకంగా జీపుతో ఢీకొట్టి చంపారని బాధితులు చెబుతున్నారు. ఈ కేసులో ≫2



### బ్రాహ్మణి పిలుపుతో మార్మోగిన గ్రామాలు, పట్టణాలు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో,సెప్టెంబరు 30, ప్రభాతవార్త:** చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా తాడేపల్లి పేలస్‌లో ఉన్న జగన్‌కు వినబడేలా రాష్ట్రంలో ప్రతీఒక్కరూ వారికి అందుబాటులో ఉన్న విధంగా కంచాలపై గరిటెతో, వారు ఉన్న చోటునుండి హారన్, విజిల్స్, వారికి కుదిరిన విధంగా నిరసన వ్యక్తం చేయాలని నారా బ్రాహ్మణి ఇచ్చిన పిలుపు మేరకు కాకినాడ జిల్లాలో నగరాలు, గ్రామాలు, ప్రజలు చేసిన నిరసనతో మారు మ్రోగించారు. పాదయాత్రలో ≫2

అంతిమ విజయం

## న్యాయానిదే

### 'మోత మోగిద్దాం'లో పాల్గొన్న భువనేశ్వరి, బ్రాహ్మణి



హైదరాబాద్‌లో 'మోతమోగిద్దాం' కార్యక్రమంలో భువనేశ్వరి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, సెప్టెంబరు 30, ప్రభాతవార్త :** ఆలస్యం అయినా అంతిమంగా న్యాయమే గెలుస్తుందని నారా లోకేష్ సతీమణి నారా బ్రాహ్మణి అన్నారు. ప్రజల ప్రేమాభిమానాలు, దేవుడి ఆశీస్సులతో చంద్రబాబు బయటకువస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ రాజమహేంద్రవరంలోని విద్యానగర్‌లో పెద్ద ఎత్తున మహిళలతో కలిసి టిడిపి పిలుపునిచ్చిన 'మోత మోగిద్దాం' కార్యక్రమంలో నారా బ్రాహ్మణి పాల్గొన్నారు. చంద్రబాబు అరెస్టును వ్యతిరేకిస్తూ డమరుకంతో శబ్ధం వినిపించిన అనంతరం విజిల్ ఊది, డప్పుకొట్టి బ్రాహ్మణి తన నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బ్రాహ్మణి మాట్లాడుతూ ' మోత మోగిద్దాం' అనే పిలుపు కేవలం చంద్రబాబుకు మద్దతు తెలపడం ఒక్కటే కాదని న్యాయం జరగాలని కోరుకునే కార్యక్రమం అని పేర్కొన్నారు. న్యాయం గెలవాలి.. న్యాయమే తప్పకుండా గెలుస్తుందన్నారు. టిడిపి చేపట్టిన మోత మోగిద్దాం కార్యక్రమంలో పిలుపులో పాల్గొన్న రాష్ట్ర ప్రజలకు, మహిళలకు బ్రాహ్మణి ధన్యవాదాలు తెలిపారు. ≫2

# మాకు రాముడైనా, కృష్ణుడైనా ఎన్టీఆరే

### ఎన్టీఆర్ శిష్యుడిగా కెసిఆర్ హ్యాట్రిక్ కొడతారు: తెలంగాణ మంత్రి కెటిఆర్

**ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం/సత్తుపల్లి:** రాముడైనా, కృష్ణుడైనా ఎలా ఉంటాడో తెలియదు. మాకు రాముడైనా, కృష్ణుడైనా నటసార్వభౌమ నందమూరి తారక రామారావేనని మంత్రి కెటిఆర్ అన్నారు. తెలుగుజాతికీర్తిని నాడు ఎన్‌టిఆర్ దేశానికి చాటితే, తెలంగాణ అస్తిత్వం, పౌరుషాన్ని కేసీఆర్ దేశానికి రుచి చూపించారని అన్నారు. రాజకీయంగా ఎన్‌టిఆర్ సాధించలేకపోయిన హ్యాట్రిక్‌ను సిఎం కెసిఆర్ సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. శనివారం ఉమ్మడి ఖమ్మం జిల్లా పర్యటనకు వచ్చిన కేటీఆర్ మంత్రులు వేముల ప్రశాంత్‌రెడ్డి, పువ్వాడ అజయ్‌కుమార్‌లతో కలిసి రూ.1470 కోట్ల అభివృద్ధి పథకాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా నాలుగు చోట్ల జరిగిన సభల్లో కాంగ్రెస్ టార్గెట్‌గా కేసీఆర్ నిప్పులు చెరిగారు. ఖమ్మంలో జరిగిన ఎన్‌టిఆర్ పార్కు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎన్‌టిఆర్‌ను ఆకాశానికి ఎత్తుతూ ప్రసంగించిన కెటిఆర్ ఆ పేరులోనే ఏదో మహత్తు ఉందని అన్నారు. అదే పేరు తనకు పెట్టడాన్ని గర్విస్తున్నానని అన్నారు. మిగిలిన సభల్లోమాత్రం కాంగ్రెస్‌పార్టీపై సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ 420 పార్టీ అని దుయ్యబట్టారు. వారెంటీ లేని పార్టీ గ్యారెంటీ కార్డులంటూ ప్రజలను మరోమారు మోసగించడానికి సిద్ధమవుతుందని ఆరోపించారు. ఆరు దశాబ్దాలుగా అధికారంలో ఉండి ప్రజలను అరి గోస పెట్టిన ఆ పార్టీ ఇప్పుడు మళ్లీ విద్యుత్ కోతలు, ఎరువుల కోసం బారులు, సాగునీరు, తాగునీరు లేక అలమటించిన పల్లెలు ఇంకా కళ్ల ముందు మెదులుతూనే ఉన్నాయన్నారు. ఇటువంటి కాంగ్రెస్ పార్టీ పచ్చని తెలంగాణను ఆగం చేయడానికి ముందుకు వస్తుందని అన్నారు. అభివృద్ధిలో భాగస్వాములముదామో... ఆగమవుదామో ప్రజలే తేల్చుకోవాలని పిలుపునిచ్చారు.

**సీతారామ ప్రాజెక్టు పూర్తి చేసి తీరుతాం..**

సీతారామ ప్రాజెక్టు రూపకర్త ముఖ్యమంత్రి కేసీఆర్ అని, 90 శాతం పనులు పూర్తయ్యి జిల్లాలో 7 లక్షల 50 వేల ఎకరాలకు ఈ ప్రాజక్టు ద్వారా ఎక్కువ సత్తుపల్లిలో 2 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడానికి సిద్దంగా ఉన్నామని కేటీఆర్ అన్నారు. అలాంటి ఈ ప్రాజెక్టును తాము పూర్తి చేసి ఈ ప్రాంత ప్రజలకు గోదావరి జలాలతో కాళ్లు కడుగుతాను అనే పనికి మాలిన వ్యాఖ్యలు చేయడాన్ని మంత్రి కేటీఆర్ పరోక్షంగా మాజి మంత్రి తుమ్మలను విమర్శించారు. 55 ఏళ్ల కాంగ్రెస్ పార్టీ పరిపాలన చేసిన సమయంలో ప్రజల సమస్యలు పరిష్కరించలేకపోయిందని, అందుకే బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు పట్టం కట్టారని, ఈ సదర్భంగా మంత్రి కెటిఆర్ అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో రైతు పక్షపాతిగా రైతు బంధు పథకంతో 70 లక్షల మంది రైతు ఖాతాల్లో ఈ పథకం కింద రూ. 73 వేల కోట్లు జమ చేయ డం జరిగిందని, మిషన్ భగీరథ పేరుతో రూ.43 వేల కోట్లతో ఇంటిటికి త్రాగునీటి సౌకర్యం కల్పించామని అన్నారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు పేదల పక్షపాతి అని, ఆయన చేసిన సేవలు మరువలేనివని ముఖ్యమంత్రి కెసిఆర్ ఆయన శిశ్యుడిగా రాజకీయాలతో సబంధం లేకుండా అభివృద్దే ధ్యేయంగా సిఎం కేసీఆర్ పని చేస్తున్నారని ఈ సందర్భంగా మంత్రి కేటిఆర్ అన్నారు.



శనివారం న్యూఢిల్లీలోని 'భారత మండపం'లో 'సంకల్ప్ సప్తాహ్'ను ప్రారంభించిన ప్రధాని మోడీ

# శాశ్వత భూహక్కు పథకం

≫ న్నారు. ఈ కార్డులో యజమాని పేరు, ఫోటో, వారసుల వివరాలతోపాటు యు ఐడి నెంబర్‌తో పాటు భూమి కొలతలు, సరిహద్దులు అన్నీ పొందుపరుస్తామని,కేంద్రం నుంచి ల్యాండ్ టైట్లింగ్ చట్టానికి ఆమోదం పొందేలా చూడాలన్నారు.ఆ విధంగా ఒక సంస్కరణ ప్రక్రియకు నాంది పలికామన్నారు. సర్వే ప్రక్రియకు ఎక్కడా నిధుల కొరత లేకుండా చూడాలన్నారు.సర్వే తరువాత అన్నింటికీ పక్కాగా హద్దులు చూపాలన్నారు.మొత్తం సర్వే పూర్తయిన తరువాత వెబ్ల్యాండ్‌లో వివరాలు పొందుపరచాలన్నారు. జంగిల్ క్లియరెన్స్ కింద వాటన్నింటిని తొలగించి,వివరాలు రైతుల సమక్షంలోనే సర్వే రాళ్ళు పాతాలన్నారు..ఆ విధంగా రైతుల ప్రమేయం స్పష్టంగా ఉండాలన్నారు.ప్రతి గ్రామ సచివాలయంలో సబ్‌రిజిస్ట్రార్‌ను అందుబాటులో ఉంచుతామన్నారు.గ్రామాలు, ఆవాసాలు, పట్టణాలు, నగరాలతో కలిపి ఆటవీ ప్రాంతాలు మినహా 1.26 లక్షల చదరపు కిలోమీటర్ల మేర సర్వే, 17,460 గ్రామాల్లో సర్వే మొదటి విడతలో 5వేలు, రెండో విడతలో 6,500, మూడో విడతలో 5,500 గ్రామాల్లో సర్వే పట్టణాలు, నగరాల్లోని 3343.93 చదరపు కిలోమీటర్ల పరిధిలో సర్వే జరుగుతుందని వివరించారు.రీసర్వేలో భాగంగా ప్రతి గ్రామానికి ఇద్దరు సర్వేయర్లు, ఒక వీఆర్‌ఓ, ఒక వీఆర్ఏలతో కూడిన బృందాలను ఏర్పాటుచేశామన్నారు. రీసర్వేలో సంతృప్తి చెందిన వారికి శాశ్వత భూహక్కు కల్పిస్తూ ల్యాండ్ టైటిలింగ్ కార్డు జారీ చేయడం జరుగుతుందన్నారు. ఆధార్ తరహాలోనే ఈకార్డుకు కూడా 14 నెంబర్లతో యూనిక్ ఐడెంటిఫికేషన్ సంఖ్యను కేటాయిస్తామన్నారు. ఈ కార్డులో యజమాని పేరు, ఫోటో, వారసుల వివరాలతోపాటు యు ఐడి నెంబర్‌తో పాటు భూమి కొలతలు, సరిహద్దులు అన్నీ పొందుపరుస్తామని, రీసర్వే తర్వాత గ్రామ, వార్డు సచివాలయాల్లోనే రిజిస్ట్రేషన్ సేవలుకూడా అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ప్రభుత్వం యోచిస్తోందన్నారు. బిడ్డకు తల్లిపై మమకారం ఎలా ఉంటుందో భూమిపై రైతుకూ అలాగే ఉంటుందన్నారు.ఇంటి స్థలమైనా, ఇల్లు అయినా యజమానికి ప్రాణంతో సమానమేనన్నారు. తమ పిల్లలకు ఆస్తిగా ఇవ్వాలనుకుని రూపాయి రూపాయి కూడబెట్టి కష్టంతో సంపాదించిన భూమి, స్థలం వివాదాల్లోకి వెళితే, కబ్జాకు గురైతే యజమాని ఎలాంటి నరకాన్ని అనుభవిస్తాడో తాను పాదయాత్రలో చూశానన్నారు.భూములు, స్థలాలు కాజేస్తే న్యాయపోరాటం చేసే శక్తిలేని కుటుంబాల పరిస్థితి ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఈపరిస్థితులు మార్చాలి, మన ఆస్థిపై ఎవరైనా చేయివేసే అవకాశం ఇవ్వకూడదు అనే సంకల్పంతో ఈయజ్ఞాన్ని చేపట్టామన్నారు. ఏ ఒక్కరి భూమి వారి పరధి నుంచి చేజారి పోకూడదనే శాశ్వత భూమి హక్కు కార్యక్రమాన్ని అందుబాటులోకి తెచ్చామన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో తొలి విడుతలో పలువురు శాశ్వత హక్కు పత్రాలు అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు.

# జీపుతో ఢీకొట్టి చంపారు?

≫ మృతుడు ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా పోలీసులు ఎందుకు వాంగ్మూలం నమోదు చేయలేదని గిరిజన సంఘాలు ప్రశ్నిస్తున్నాయి. సెబ్ పోలీసుల దురాగతాన్ని సివిల్ పోలీసులు కప్పిపుచ్చి గిరిజనులకు అన్యాయం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని వారంటున్నారు. ఈ కేసులో పోలీసుల వాదన బాధితుల వాదన పూర్తి విరుద్ధంగా ఉన్నాయి. కాగా బాధితులు మానవ హక్కుల కమిషన్‌ను ఆశ్రయించే యోచనలో ఉన్నారు. ఇప్పటికే ఉమ్మడి జిల్లాలోని గిరిజన సంఘాలు ఆందోళనకు దిగాయి. తమకు న్యాయం చేయాలంటూ కర్నూలు నగరంలోని జనరల్ ఆస్పత్రి పోస్టుమార్టం గది వద్ద బాధితులతో కలిసి ఆందోళన చేశారు. కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు.

ఈ విషయానికి సంబంధించి మృతుడి భార్య బాలీబాయి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. నంద్యాల జిల్లా ప్యాపిలి మండలం ఆలేబాద్ తాండకు చెందిన బాలు నాయక్ (50) తాండాలో ఉంటూ కూలీ పనులు చేసుకుంటూ జీవిస్తున్నాడు. అయితే అతను నాటు సారా కాచి అమ్ముకుంటారని ఆరోపణలు ఉన్నాయి. ఆ క్రమంలో బుధవారం తెల్లవారుజామున బాలునాయక్ తన బావమరిది బాలు నాయక్ తో కలిసి బైక్ పై తాండా నుంచి ప్యాపిలి వైపు వెళ్తున్నాడు. అదే సమయానికి సెబ్ పోలీసులు బైక్ పై వారిని వెంబడించారు. పోలీసులు అడుపులతో భయపడ్డ వారు ఆగకుండా మరింత వేగంగా బైక్‌పై వెళ్లారు. దీంతో ఆగ్రహించిన పోలీసులు వారిని జీపుతో ఢీకొట్టారు.

దీంతో బైక్ పై ఉన్న ఇద్దరు గాయపడ్డారు. ఒకరికి స్వల్ప గాయాలుకాగా, మరోకరికి కాలు పెరగడంతో పాటు తలకు బలమైన గాయాలయ్యాయి. గాయ పడిన వారిద్దరిని పోలీసులు తమ జీపులో తీసుకొని డోన్ ఆసుపత్రిలో చేర్పించారు. ఒకరి పరిస్థితి విషమంగా ఉండని అక్కడి వైద్యులు చెప్పడంతో అతనిని కర్నూల్ లోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు. అక్కడ రెండు రోజుల వరకు చికిత్స అందించారు, కోలుకోలేక శుక్రవారం చనిపోయాడు. దీంతో బాధితుని కుటుంబ సభ్యులతో పాటు తాండావాసులు మృతదేహం పోస్టుమార్టం జరిగిన కర్నూలు జనరల్ హాస్పిటల్ చేరుకున్నారు. అక్కడ శవపరీక్షలు నిర్వహించేందుకు సంతకం చేయమంటూ భీష్మించుకుని కూర్చున్నారు. తమకు న్యాయం జరిగే వరకూ తాము ఎలాంటి సంతకాలు చేయమని, మృతదేహం కూడా తమకు వద్దని... పోస్టుమార్టం గది ముందు బైఠాయించి పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వారి ఆందోళన గమనించి స్పెషల్ పార్టీ పోలీసులతో పాటు పలువురు పోలీస్ అధికారులు అక్కడికి చేరుకొని వారి ఆందోళన విరమింపచేందుకు ప్రయత్నించారు. మృతుడు బాలునాయక్‌ను జీపుతో ఢీకొట్టి చంపిన పోలీసులపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని, గిరిజనులపైనా తమ పట్ల దురుసుగా ప్రవర్తించినందుకు పోలీసులపై ఎస్సీ ఎస్టీ చట్టం మేరకు కేసు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. సుమారు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు పోస్టుమార్టం గది ముందు ఆందోళన కొనసాగింది. చివరకు బాధితుని భార్యతో పాటు గిరిజన సంఘ నాయకుడ్ని పోలీసులు బలవంతంగా అక్కడి నుంచి జీపులో ఎక్కించుకొని తీసుకువెళ్లారు. దీంతో పరిస్థితి కొంత శాంతించింది. అయితే వారికి న్యాయం చేస్తామని కనీస హామీ కూడా దక్కకపోవడం గమనార్హం.

ఈ విషయాన్ని పోలీసులు మరో విధంగా వివరణ ఇచ్చారు. మృతి చెందిన బాలునాయక్ నాటు సారా కాచేవాడని అతన్ని పట్టుకునేందుకు ఎన్నిసార్లు ప్రయత్నించిన తప్పించుకు తిరుగుతున్నాడని చెప్పారు. ఈ క్రమంలో సమాచారం మేరకు బుధవారం తెల్లవారుజామున అతను తన బావమరిదితో కలిసి మోటర్ బైక్ పై నాటుసారా తరలిస్తున్నాడని సమాచారం అందిందన్నారు. ఆ మేరకు జైక్లో పోలీసులు వారిని వెంబడించి ఆపాలని కోరారు. అయితే పోలీసులకు దొరికితే కేసులు పెడతారనే భయంతో బైకును మరింత వేగంగా నడిపారు.

పోలీస్ జీపును వారు ఢీకొన్నారు. దీంతో వారికి గాయాలయ్యాయి. గాయపడ్డ ఇద్దరిని డోన్ ఆసు పత్రికి తరలించామని అక్కడ పరిస్థితి మెరుగు కాకపోవడంతో కర్నూల్లో ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించామని చెబుతున్నారు. ఈ విషయంలో ఈఘటనా అంశం పోలీస్‌కేసు నమోదు చేయడం. గాయపడిన బాలు నాయక్‌పై సెబ్ పోలీసులు సివిల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. తమ వాహనానికి తగిలి కింద పడ్డంతో గాయపడ్డారని ఎఫ్‌ఐఆర్ చేయించారు. ఈకేసు ఎంఎల్‌సీ కావడంతో పోలీసులు చికిత్స పొందుతున్న వారి నుంచి వాంగ్మూలం నమోదు చేయాలి. కాని ఈ కేసులో అలాంటి పని జరుగలేదు. కాగా సెబ్ పోలీసులే తమ వారిని ఢీ కొట్టి పోలీసులే బాధితులపై కేసు నమోదు చేయించారని బాధితులు చెబుతున్నారు. ఇది పూర్తిగా పోలీసుల నిరంకుషమని బాధితులు ఆరోపిస్తున్నారు. ఏది ఏమైనా సెబ్ పోలీసులపై హత్య కేసు నమోదు చేసి తమకు న్యాయం చేయాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు.



ఖమ్మంలో శనివారం ప్రారంభించిన ఎన్టీఆర్ పార్కు దృశ్యం

# కాంగ్రెస్ ఆవు పేడనూ వదల్లేదు

## తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తిన ప్రధాని మోడీ

రాయ్‌పూర్, సెప్టెంబరు 30: కాంగ్రెస్ హయాంలో తీసుకొచ్చిన ప్రతి స్కీమ్‌లోనూ స్కామ్ జరిగిందని ప్రధానమంత్రి నరేంద్రమోడీ దుయ్యబట్టారు. రేషన్, మద్యం దగ్గర్నుంచి చివరకు ఆవు పేడనూ వారు వదల్లేదని ఎద్దేవా చేశారు. ఛత్తీస్‌గఢ్‌లోని బిలాస్‌పూర్‌లో శనివారం జరిగిన పరివర్తన్ మహా సంకల్ప్ ర్యాలీలో ప్రధాని పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. పేదలకు కాంగ్రెస్ చేసినంత అన్యాయం ఇంకెవరూ చేయలేదు. కోవిడ్ సమయంలో నేను పిఎం గరీబ్ కల్యాణ్ యోజన కింద అందరికీ ఉచిత రేషన్ పంపిణీ చేస్తే ఛత్తీస్‌గఢ్ కాంగ్రెస్ ప్రభుత్వం అందులోనూ అవినీతికి పాల్పడింది. మద్యం విక్రయాల్లోనూ కుంభకోణానికి పాల్పడ్డారు. చివరకు ఆవుపేడను వదల్లేదు. అవినీతి, దుర్మార్గ పాలనలో ఈ రాష్ట్రం కూరుకుపోయింది. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రతి స్కీమ్‌లో ఓ స్కామ్‌జరిగింది అని మోడీ ధ్వజమెత్తారు. 30 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న మహిళా రిజర్వేషన్లను మేం పూర్తిచేశాం. ఇప్పుడు కాంగ్రెస్‌కు భయం పట్టుకుంది. అందుకే కులాల వారీగా రిజర్వేషన్లంటూ కొత్త గిమ్మిక్కు మొదలుపెట్టింది. మహిళలను విడదీయాలనుకుంటోంది. వారి ఉచ్చులో పడొద్దు అని మోడీ హస్తం పార్టీపై విమర్శలు గుప్పించారు. ప్రజల కలలే తన తీర్మానాలని ప్రధాని ఈ సందర్భంగా తెలిపారు. ఆ కలలను సాకారం చేసేందుకు ఎలాంటి కఠిన నిర్ణయాలనైనా తీసుకుంటానన్నారు.

# నోటీసులు

≫ ఆయన తెలిపారు.ఇందుకు సంబంధించిన నిబంధనలను పాటిస్తామని కోర్టుకు వివరించారు. 41ఏ సిఆర్‌పిసి నోటీసులు అంటే అరెస్ట్ ప్రస్తావన రానందున ముందస్తు బెయిల్ విచారణను ముగిసిస్తున్నట్లు న్యాయమూర్తి తెలిపారు.అయితే ఈ కేసులో నారా లోకేష్ సిఆర్‌పిసి 41 కచ్చితంగా తీసుకోవాలని ఆయనను హైకోర్టు ఆదేశించింది.ఈ కేసులో లోకేష్ నోటీసులు తీసుకుని విచారణలో సిఐడికి సహకరించాలని ఏపి హైకోర్టు స్పష్టం చేసింది.ఈ క్రమంలో ఢిల్లీలో ఉన్న నారా లోకేష్‌కు 41ఏనోటీసులు ఇచ్చేందుకు సీఐడీ అధికారులు ఢిల్లీ వచ్చారు.ఆయన ఆచూకీ తెలియకపోవడంతో ముందు వాట్సాప్ ద్వారా నోటీసులు ఇచ్చారు.అందుకు లోకేష్ స్పందించారు..అనంతర పరిణామాలలో స్వయంగా లోకేష్‌కు నోటీసులు అందించారు.

# గ్రామాలు, పట్టణాలు

≫ ఉన్న జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు జ్యోతుల నెహ్రూ మార్లావ గ్రామంలో కంచాలు, గరిటెతో శబ్దం చేస్తూ, విజిల్స్, హారన్‌లతో టిడిపి నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పేలస్‌లో ఉన్న జగన్‌కి వినపడేలా నిరసన వ్యక్తం చేశారు.

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:30/09/23

DAY - SINGAM SERIES Dr No:206
1st Prize Rs.100000/- 137610
2nd Prize Rs.7000/- 54321
3rd Prize Rs.3500/-
01034 25437 25540 33571 45006
51358 51846 52858 60566 81265
4th Prize Rs.200/-
0197 0965 1183 2558 3837 4385 5769
5834 6304 6961
5th Prize Rs.100/-
1086 1387 1572 1984 2844 5078 5770
8813 9183 9442
6th Prize Rs.50/-
0353 1866 3240 4652 6552 8002 9029
0385 1973 3476 4887 6591 8024 9108
0576 2082 3661 5022 6656 8044 9313
0597 2555 3725 5090 6932 8117 9397
0675 2609 3858 5121 6936 8207 9445
0763 2661 3940 5203 7008 8263 9520
0866 2665 4039 5230 7149 8392 9528
0901 2814 4226 5353 7191 8452 9529
0971 2815 4260 5590 7249 8495 9687
1027 2833 4270 5629 7419 8506 9772
1042 2913 4322 5922 7595 8584
1128 3012 4346 6056 7659 8621
1268 3032 4411 6395 7697 8697
1538 3064 4528 6418 7714 8787
1561 3122 4608 6461 7760 8980

DAY - KUIL SERIES Dr No:206
1st Prize Rs.100000/- 695909
2nd Prize Rs.7000/- 59441
3rd Prize Rs.3500/-
26160 28458 29990 33802 36471
44359 57885 69039 75939 86007
4th Prize Rs.200/-
0080 0293 0693 5042 6535 6704 6863
7161 7670 8704
5th Prize Rs.100/-
0361 0398 1377 2001 2062 2801 3638
6699 6962 7056
6th Prize Rs.50/-
0166 1322 2479 3760 5586 7014 8525
0251 1432 2549 3903 5587 7165 8679
0336 1529 2608 3907 5674 7427 8706
0455 1541 2766 3909 5687 7655 8733
0464 1699 2812 3917 5693 7951 8771
0476 1865 2849 4205 5908 8002 8880
0572 1870 2889 4371 5993 8157 8952
0601 1920 3015 4443 6378 8179 8986
0609 1975 3077 4447 6407 8222 9838
0718 1994 3143 4547 6565 8245 9951
0931 2024 3150 4690 6595 8278
0959 2136 3209 5067 6607 8302
0966 2263 3236 5184 6663 8327
1214 2409 3270 5365 6735 8475
1253 2475 3319 5460 6832 8488

ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:30/09/23

DAY - ROSA SERIES Dr No:206
1st Prize Rs.100000/- 722375
2nd Prize Rs.7000/- 55954
3rd Prize Rs.3500/-
24282 34721 45017 55650 60184
72671 77080 85501 89137 96611
4th Prize Rs.200/-
0447 0955 3699 4456 4817 5291 6380
6649 7032 9303
5th Prize Rs.100/-
1827 3973 4755 7527 7999 8206 8381
9260 9284 9723
6th Prize Rs.50/-
0012 1570 3089 4303 5450 7380 9085
0137 1819 3097 4364 5554 7443 9132
0154 1897 3150 4371 5607 7445 9164
0189 1909 3323 4418 5740 7654 9178
0216 1934 3363 4431 5856 7720 9324
0243 2112 3385 4446 5895 7985 9409
0312 2168 3446 4665 6008 8093 9627
0583 2234 3483 4713 6091 8434 9747
0724 2286 3574 4759 6246 8459 9794
0747 2467 3744 4802 6422 8505 9829
1015 2473 3760 4924 6603 8590
1016 2487 3870 5026 6782 8592
1270 2502 4124 5079 6908 8725
1408 2664 4131 5251 7181 8758
1567 2717 4164 5279 7270 8955

DAY - DEAR SERIES Dr No:206
1st Prize Rs.100000/- 882746
2nd Prize Rs.7000/- 01277
3rd Prize Rs.3500/-
03098 07386 19507 26558 41006
46984 49859 58169 74679 76271
4th Prize Rs.200/-
0171 0409 4558 4758 6535 6663 7933
8673 9726 9921
5th Prize Rs.100/-
1268 1375 3767 4454 4806 4811 5091
6531 6551 6840
6th Prize Rs.50/-
0157 2539 3433 4752 6009 7547 8764
0229 2556 3446 4910 6222 7628 8769
0343 2608 3548 5045 6329 7780 9256
0356 2642 3653 5111 6389 7886 9305
0982 2737 3773 5155 6391 7952 9309
1050 2750 3999 5259 6575 8004 9673
1313 3102 4025 5355 6586 8030 9727
1370 3114 4045 5415 6908 8069 9818
1383 3134 4141 5538 7051 8237 9863
1388 3213 4341 5624 7102 8260 9895
1721 3221 4523 5654 7220 8329
1733 3265 4537 5684 7282 8395
1997 3314 4539 5806 7314 8589
2201 3394 4547 5823 7422 8697
2346 3404 4640 5930 7428 8710

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:30/09/23

DAY - THANGAM SERIES Dr No:206
1st Prize Rs.100000/- 634109
2nd Prize Rs.7000/- 81209
3rd Prize Rs.3500/-
11657 25063 31451 40722 43881
49712 59264 71903 72125 84606
4th Prize Rs.200/-
0378 1100 2442 2997 3923 4303 4465
4593 5654 6055
5th Prize Rs.100/-
0188 1645 2441 2861 3025 3335 5455
7346 8176 8817
6th Prize Rs.50/-
0355 1993 3684 5161 6611 7536 9225
0420 2028 3750 5195 6646 7752 9272
0742 2139 3847 5448 6654 7772 9275
0743 2359 4056 5516 6686 7952 9393
0994 2428 4102 5680 6759 8106 9426
1079 2439 4105 5688 6962 8291 9545
1266 2460 4212 5705 7057 8365 9687
1343 2797 4485 5832 7194 8413 9702
1377 2874 4533 5935 7290 8451 9814
1432 3000 4675 6254 7353 8559 9937
1570 3090 4766 6268 7406 8740
1793 3104 4828 6284 7409 8795
1805 3152 4947 6411 7410 9070
1962 3512 5084 6510 7486 9081
1977 3513 5114 6552 7526 9140

DAY - VAIRAM SERIES Dr No:65
1st Prize Rs.50000/- 558147
2nd Prize Rs.7000/- 35710
3rd Prize Rs.3500/-
04712 15520 22374 38810 41118
65348 65737 72410 92632 92758
4th Prize Rs.200/-
0834 1538 3016 4151 4218 4782 4937
6429 6935 7895
5th Prize Rs.100/-
0943 1851 3142 3809 4821 7218 7300
8702 9779 9921
6th Prize Rs.50/-
0023 1062 2135 3779 5766 7424 8962
0119 1123 2163 3867 5803 7448 8990
0179 1282 2285 3913 5838 7597 9011
0302 1305 2336 4201 5945 7619 9093
0318 1345 2405 4261 6242 7921 9125
0328 1372 2901 4641 6248 7997 9346
0353 1458 3223 4653 6253 8077 9566
0675 1581 3260 4824 6313 8122 9646
0689 1620 3394 4833 6373 8340 9728
0796 1640 3403 4845 6379 8392 9791
0797 1683 3441 4994 6547 8459
0864 1686 3537 5407 6558 8552
0931 1761 3618 5471 6559 8789
0995 1911 3675 5474 7070 8792
1044 2111 3704 5482 7123 8809

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:30/09/23

DAY - NALLANERAM SERIES Dr No:206
1st Prize Rs.50000/- 419500
2nd Prize Rs.7000/- 17050
3rd Prize Rs.3500/-
01906 04290 17988 33004 33555
42288 56544 68480 88672 94675
4th Prize Rs.200/-
0774 0942 1046 2577 3007 5621 6618
7236 7356 7713
5th Prize Rs.100/-
0636 1588 3176 3268 4180 4345 5007
6351 9081 9423
6th Prize Rs.50/-
0139 1367 3649 4853 7091 8079 9373
0211 1564 3689 5211 7181 8157 9406
0274 1858 3746 5245 7212 8178 9502
0395 1863 3760 5327 7293 8188 9526
0495 1929 3903 5449 7389 8291 9546
0514 2213 3996 5511 7474 8576 9674
0633 2308 4063 5632 7591 8601 9859
0689 2372 4147 5671 7595 8751 9880
0797 2463 4184 5867 7691 8902 9947
1010 2551 4239 5922 7786 8944 9951
1019 2750 4414 6151 7796 9052
1094 2802 4467 6178 7975 9080
1201 2971 4586 6181 8030 9093
1211 3049 4611 6466 8059 9244
1280 3310 4682 6945 8061 9300

DAY - MANI SERIES Dr No:65
1st Prize Rs.50000/- 893579
2nd Prize Rs.7000/- 70853
3rd Prize Rs.3500/-
16381 31646 37454 49949 63769
68752 73061 77806 87158 92799
4th Prize Rs.200/-
1502 2647 2652 3595 3819 3969 5493
6847 7800 9314
5th Prize Rs.100/-
0435 0698 2079 3681 3928 4070 4763
6916 9216 9575
6th Prize Rs.50/-
0127 1671 3152 4756 6300 8134 9166
0225 1709 3263 4768 6396 8139 9174
0340 1924 3265 4879 6458 8156 9200
0433 1976 3277 4988 6599 8213 9497
0444 2024 3370 5153 6612 8249 9508
0467 2289 3420 5162 6795 8286 9522
0638 2319 3440 5168 6827 8331 9640
0652 2398 3483 5177 6888 8384 9835
0737 2420 3533 5284 6919 8472 9838
0877 2439 3797 5340 7003 8474 9880
1188 2450 3833 5366 7218 8489
1408 2583 3949 5514 7417 8530
1500 2721 4185 5678 7626 8593
1569 2843 4577 6024 7640 8687
1667 3142 4735 6183 7845 8845

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:30/09/23

DAY - KUMARAN SERIES Dr No:206
1st Prize Rs.50000/- 846315
2nd Prize Rs.7000/- 39254
3rd Prize Rs.3500/-
03496 04663 17456 31278 31566
40373 57635 57957 86912 92843
4th Prize Rs.200/-
0556 0609 0740 2788 5429 5663 6729
8521 9507 9639
5th Prize Rs.100/-
2088 3220 4753 4779 5065 6704 7152
7641 8510 8545
6th Prize Rs.50/-
0027 1803 3061 5234 6728 7436 8721
0147 1863 3101 5410 6757 7485 8781
0248 1953 3119 5635 6785 7504 8826
0363 2259 3160 5873 6795 7505 9023
0431 2313 3171 5999 6891 7506 9141
0583 2402 3179 6228 6900 7623 9168
0670 2420 3215 6287 6971 7702 9477
1157 2542 3706 6352 7069 7767 9508
1290 2666 3808 6385 7071 7899 9793
1344 2783 3925 6405 7074 8077 9959
1450 2786 4265 6512 7160 8217
1483 2812 4392 6549 7236 8307
1532 2922 4772 6590 7403 8631
1678 2925 4823 6616 7423 8664
1680 3033 4981 6686 7426 8698

DAY - VISHNU SERIES Dr No:206
1st Prize Rs.50000/- 178432
2nd Prize Rs.7000/- 62842
3rd Prize Rs.3500/-
01989 04819 29960 34802 50913
55311 95089 95907 96575 97998
4th Prize Rs.200/-
0778 2083 2190 3444 4903 4921 6478
7107 7238 7589
5th Prize Rs.100/-
0121 0698 0755 1767 3533 5156 5706
6347 6554 9454
6th Prize Rs.50/-
0012 0818 2636 4051 5873 6939 8674
0054 0938 2865 4171 5941 7074 8686
0066 0958 3027 4245 6009 7167 8801
0098 0980 3075 4324 6030 7443 8900
0108 1023 3128 4339 6129 7532 9015
0134 1104 3286 4545 6196 7918 9379
0216 1219 3319 4694 6238 7995 9462
0285 1224 3381 4697 6369 8005 9573
0313 1400 3520 5216 6445 8250 9639
0557 1430 3731 5242 6498 8326 9679
0618 1432 3849 5322 6544 8486
0683 1489 3852 5337 6546 8492
0717 1616 3930 5365 6683 8527
0724 1933 4033 5704 6694 8550
0753 1992 4047 5859 6861 8656

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:30/09/23

SWARNALAXMI SERIES Dr No:206
1st Prize Rs.50000/- 494515
2nd Prize Rs.7000/- 83924
3rd Prize Rs.3500/-
15541 24918 26191 37454 48202
48829 59335 61587 72309 83519
4th Prize Rs.200/-
2423 2627 3046 4593 5948 6328 6941
7243 7417 8512
5th Prize Rs.100/-
0993 1237 3684 5975 6702 7400 7734
7739 8169 9865
6th Prize Rs.50/-
0084 1725 3065 4383 5543 7345 9199
0099 1802 3301 4418 5562 7392 9396
0228 1908 3389 4431 5705 7524 9510
0537 1912 3423 4480 5783 7692 9514
0608 1960 3499 4603 5924 7736 9545
0851 2086 3511 4609 6359 7851 9602
0920 2103 3529 4626 6461 7956 9687
1077 2354 3648 4629 6546 8344 9724
1158 2556 3672 4855 6647 8404 9737
1171 2663 3687 4944 6715 8560 9938
1204 2772 3818 5108 6799 8566
1478 2773 3829 5246 6918 8743
1637 2996 3849 5293 7058 8771
1653 3057 3909 5309 7262 9026
1661 3061 4221 5361 7321 9098

DAY - LION SERIES Dr No:65
1st Prize Rs.50000/- 725183
2nd Prize Rs.7000/- 58850
3rd Prize Rs.3500/-
14403 25464 36293 36435 47346
47913 69941 71175 82802 93478
4th Prize Rs.200/-
1652 2344 2644 3036 4807 6476 6555
7994 8273 9642
5th Prize Rs.100/-
0307 0375 0389 5765 6704 8790 8823
9161 9304 9617
6th Prize Rs.50/-
0142 1936 3658 5108 6307 7989 9429
0459 2102 3759 5314 6498 8083 9531
0508 2167 3782 5467 6757 8197 9537
0628 2203 3838 5590 6977 8309 9539
0688 2252 3915 5608 6988 8512 9582
0773 2276 3955 5656 7357 8722 9738
0777 2322 3970 5694 7377 8759 9839
0819 2426 4099 5711 7382 9017 9894
0928 2580 4147 5787 7573 9041 9935
1183 2845 4355 5793 7660 9131 9940
1277 3156 4821 5858 7668 9189
1365 3273 4886 5952 7902 9209
1397 3334 4972 5999 7934 9211
1829 3533 5003 6198 7937 9288
1840 3582 5094 6278 7942 9319

# గతితప్పిన జగన్ పాలన

≫ వ్యక్తిపరంగా, పార్టీ పరంగా సానుభూతి తెలిపి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. కేసులకు ఏవరు భయపడే ప్రసక్తిలేదన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడడానికి ప్రతిఒక్కరు ముందుకు రావాలని పేర్కొన్నారు. దసరా పండుగకు టిడిపి భవిష్యత్తు ప్రణాళిక ప్రకటిస్తామన్నారు. టిడిపి జనసేన యాక్షన్ కమిటీ వేసి రెండు పార్టీల నుంచి ప్రభుత్వంపై పోరాటాలు చేసేందుకు సిద్ధం అవుతామన్నారు. పాత్రికేయులపై దాడులు, పోలీసులకు టిఏ, డిఏ కట్‌చేశారని వీక్లి అఫ్‌లు లేవని, అలవెన్స్‌లు కూడ ఇవ్వకపోవడం దారుణమన్నారు. ఉద్యోగుల సమస్యలు ఎన్నిచెప్పినా తక్కువేఅన్నారు. ఉద్యోగులు, ప్రజలు రోడ్లపైకి రావడం సమయం ఆసన్నమయిందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి,మాజీ మంత్రి ఎన్‌ఎండి ఫరూక్, మాజీ ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి, ఎవి సుబ్బారెడ్డి, ప్రముఖ న్యాయవాదులు తాతిరెడ్డి తులసిరెడ్డి, వెదుర్ల రామచంద్రారావు, ఎన్‌ఎండి ఫిరోజ్, టిడిపి జిల్లాఅధ్యక్షుడు మల్లెల రాజశేఖర్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రమంతా ప్రారంభం

≫ లన్నారు. ముఖ్యంగా శిశువులు, బాలలు, యుక్త వయస్సుల్లోని బాలికలు, మహిళలు, గర్భిణీలు,బాలింతలు ఎటువంటి రక్తహీనతకు గురికాకుండా తగు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందజేయాలని ఆయన సూచించారు.అన్ని ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు ఈ వైద్య పరీక్షలు నిర్వహించి వ్యాధులతో బాధపడే విద్యార్థులను గుర్తించి,వారికి కుడా తగు వైద్య సేవలు అందజేసేలా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.రాష్ట్ర వ్యాప్తంగా నున్న మహిళా పొదుపు సంఘాల సభ్యులు అందరిని ఈ కార్యక్రమంలో విస్తృత స్థాయిలో భాగస్వామ్యులను చేసి,ఈ వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకునేలా వారిని మోటివేట్ చేయాలని ఆదేశించారు.ఈ రోజు నుండి ప్రతి మండలంలో రోజుకీ కనీసంగా ఒక వైద్య శిబిరం చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 680కి పైగా వున్న ప్రణాళికా బద్దంగా ఈ శిబిరాలు నిర్వహించేందుకు పటిష్టమైన కార్యచరణ ప్రణాళికను రూపొందించాలనిసూచించారు.ఈ శిబిరాల్లో సాధారణ వైద్యులతో పాటు ఆర్థో, గైనకాలజీ, పీడియాట్రిక్స్ తదితర విభాగాల వైద్యనిపుణులు పాల్గొనేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి మండలంలోను నిర్వహించే ఈ వైద్యశిబిరాల్లో సంబంధిత మండల ఎంపిడిఒ, ఎమ్మార్వో, స్థానిక ప్రాథమిక ఆరోగ్య వైద్యులు తప్పని సరిగా పాల్గొవాలన్నారు,.ఈ శిబిరాలకు వచ్చే రోగులకు అవసరమైన మందులు వెంటనే అందజేయాలన్నారు.అందుకు అనుగుణంగా ముందుగానే మందుల నిల్వ చేసుకోవాలన్నారు.అందుకు తగ్గట్లుగా ముందుగానే తగిన పరిమాణంతో మందులను కొనుగోలు చేసుకుని సిద్దంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమ నిర్వహణకు అవసరమైన అనుమతులు,నిధులను సమకూర్చేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు.ఈ కార్యక్రమ నిర్వహణలో ఎటువంటి విమర్శలకు తావు లేకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరిస్తూ విజయవంతం చేయాలన్నారు. సిఎం జగన్ ఆదేశాలను అనుసరించి శనివారం రాష్ట్రమంతటా ప్రతి జిల్లాలోను ఆరోగ్యశిబిరాలను నిర్వహణ ఆరంభమైంది. రాష్ట్రమంత్రులు, ఎంఎల్‌ఏలు, ఎంఎల్‌సీలు ఆయా ప్రాంతాల్లో శిబిరాలను ప్రారంభించారు.సిఎం జగన్ ఆదేశాలను అనుసరించి 30 రోజులు ఈ శిబిరాలు జరుగుతాయి.ఈ శిబిరాల్లో వివిధ ఆరోగ్యంశాల్లో తీవ్రత ఉన్నవారిని ఆరోగ్యశ్రీ,ఆరోగ్య ఆసరా పరిధిలో చేరుస్తారు.సంబంధింత ఆరోగ్య,వైద్య సేవల కోసం ఆస్పత్రులకు తీసుకుని వెళ్తారు. అందరికి సంపూర్ణ ఆరోగ్యం లక్ష్యంగా ఈ కార్యక్రమం జరుగుతుంది.

# అంతిమ విజయం న్యాయానిదే

≫ చంద్రబాబు సతీమణి భువనేశ్వరి డప్పు మోగించారు. పెద్దాపురం ఎమ్మెల్యే చినరాజప్ప మాట్లాడుతూ చంద్రబాబును ఎలాగైనా జైల్లో పెట్టాలన్న ఉద్దేశ్యంతోనే ఈ ప్రభుత్వం కేసులు పెట్టిందన్నారు. లోకేష్ పైనా అక్రమ కేసులు బనాయించారని దీన్ని వ్యతిరేకిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు నిరసన తెలుపుతున్నారన్నారు. చంద్రబాబును జైల్లో పెట్టారన్నబాధ ప్రతీ ఒక్కరిలో ఉందని, జగన్‌ను ఓడించాలని ప్రజలు నిర్ణయించుకున్నారని తెలిపారు. ప్రపంచ, దేశవ్యాప్తంగా ఉన్న తెలుగురాష్ట్రాలకు చెందిన ఐటీ ఉద్యోగులు చంద్రబాబుకు మద్దతుగా కదంతొక్కుతున్నారని అన్నారు. రాష్ట్రంలో 30 యాక్ట్ ద్వారా ప్రజలు రోడ్లపైకి రాకూడదని,వస్తే కేసులుపెడతామని ఈ ప్రభుత్వం బెదిరిస్తోందన్నారు. చంద్రబాబుకోసం అవసరమైతే త్వరలో జైల్ భరో కార్యక్రమం కూడా చేపడతామన్నారు. లోకేష్‌పై పెట్టినకేసుల పైనా న్యాయపరంగా పోరాడతామన్నారు. జగన్‌ను ఓడించటమే లక్ష్యంగాపనిచేస్తామని, వచ్చే ఎన్నికల్లో ఓట్లద్వారా జగన్‌కు మోతమోగిస్తామని చిన రాజప్ప అన్నారు.



రాజమహేంద్రవరంలో 'మోతమోగిద్దాం' కార్యక్రమంలో డప్పుమోగిస్తున్న నారా బ్రాహ్మణి

## వారం - వర్జ్యం

తేది : 01-10-2023, ఆదివారం
శ్రీశోభకృత్‌నామ సంవత్సరం,
భాద్రపద మాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, శుక్లపక్షం
భాద్రపద బ॥ విదియ ఉ.9.42,
అశ్వని రా.7.27. వ.మ.3.44-5.13,
2)తె.4.38-6.10, దు.సా.4.20-5.08
శుభసమయం - లేదు,
రాహుకాలం - సా.4.30-6.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** గృహనిర్మాణ ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. సంఘంలో గౌరవం పొందుతారు.

**వృషభం :** మిత్రులతో ఏర్పడిన విరోధాలు పరిష్కరించుకొంటారు. ఆర్థిక సమస్యల నుండి విముక్తి చెందుతారు.

**మిథునం :** ఆకస్మిక ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయాలు. వివాదాలకు దూరంగా వుండండి.

**కర్కాటకం :** నూతన వ్యాపారాలు ప్రోత్సాహకంగా వుంటాయి.పనులు సకాలంలో పూర్తి చేస్తారు.

**సింహం :** విద్యా, ఉద్యోగ యత్నాలు ఫలిస్తాయి. కీలక నిర్ణయాలలో జీవిత భాగస్వామి సలహాలు తీసుకుంటారు.

**కన్య :** బంధువులతో ఏర్పడిన విరోధాలు పరిష్కారించుకొంటారు. ఆరోగ్య సమస్యలు ఎదురైన అధిగమిస్తారు.

**తుల :** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వున్న అవసరాలకు డబ్బు అందుతుంది.

**వృశ్చికం :** ప్రముఖుల కలయిక. రాజకీయ కళారంగాల వారికి సన్మానాలు, సత్కారాలు ఉంటాయి.

**ధనుస్సు :** వృత్తి, వ్యాపారాలలో స్వల్ప లాభాలు పొందుతారు. కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**మకరం :** కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది. నూతన వస్తు, వస్త్రాలు కొనుగోలు చేస్తారు.

**కుంభం :** వివాదాలకు దూరంగా వుండండి. ముఖ్యమైన పనులు నిదానంగా సాగుతాయి.

**మీనం :** కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. వాహనాలు కొనుగోలు చేస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## మాజీ సిఎం చంద్రబాబు పిఎస్ పెండ్యాల సస్పెన్షన్



**విజయవాడ, సెప్టెంబరు30, ప్రభాతవార్త ప్రతినిధి:** స్కిల్ డెవలప్‌మెంట్ స్కాంలో ఆరోపణలు ఎదుర్కొం టున్న మాజీ సిఎం చంద్రబాబుకు పిఎస్‌గా వ్యవహరించిన పెండ్యాల శ్రీనివాస్‌ను రాష్ట్ర ప్రభుత్వం సస్పెండ్ చేసింది. ప్రభుత్వం శ్రీనివాస్‌పై క్రమ శిక్షణకు సంబంధించి ఉత్తర్వులను జారీ చేసింది. పెండ్యాల శ్రీనివాస్ ప్రభుత్వ నిబంధనలు, విధి విధానాలను అతిక్రమించి నందుకు ఈచర్యలు తీసుకున్నట్లు ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులో వివరించింది. శ్రీనివాస్ ప్రస్తుతం ప్లానింగ్ డిపార్ట్‌మెంట్‌లో అసిస్టెంట్ సెక్రటరీగా ఉన్నాడు. ఈ క్రమంలో ఆయన స్కిల్ స్కామ్‌లో సీఐడీ పెండ్యాల శ్రీనివాస్‌ను కీలక నిందితునిగా ఉన్నట్లు గుర్తించింది. ఐటీ నోటీసుల్లో శ్రీనివాస్‌పేరు ప్రధానంగా ఉంది. శ్రీనివాస్ ద్వారానే చంద్రబాబుకు నిధులు చేరాయనే అభియోగాలను సీఐడీ చేసింది. శ్రీనివాస్ దుబాయ్‌లో ఉన్నట్లు కథనాలు ప్రచారంలో ఉన్నాయి. ఆయన వ్యక్తిగత పనులపై ముందస్తు నిర్ణయాన్ని అనుసరించి దుబాయ్‌కి వెళ్ళినట్లు కుటుంబసభ్యులు, టిడిపి నాయకులు చెబుతున్న నేపథ్యంలో ఆయన స్కిల్ కేసు నుంచి తప్పించుకునేందుకు దుబాయ్ పరారైనట్లు అధికార పార్టీ వర్గాలు వ్యాఖ్యానిస్తున్నాయి.

## భూమి నుంచి 9.2 లక్షల కిలోమీటర్ల దూరంలో ఆదిత్య ఎల్1

**శ్రీహరికోట (తడ), సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:** శ్రీహరికోట నుంచి సెప్టెంబర్ 2న ప్రయోగించిన ఆదిత్య ఎల్1 కక్ష్యను పెంచుకుంటూ పోతోంది. సూర్య పరిశోధనల కోసం ప్రయోగించిన ఈ ఉపగ్రహం ప్రస్తుతం 9.2 లక్షల కిలోమీటర్ల దూరానికి చేరుకున్నట్లు శనివారం ఇస్రో ఎక్స్‌లో ప్రకటించింది. ఎల్1పాయింట్‌కోసం సుదీర్ఘ కాలం ఆదిత్య ఎల్1 ప్రయాణించాల్సి ఉంది. పలు రైజింగ్ ఆపరేషన్లను ఇప్పటికే విజయవంతంగా పూర్తి చేసుకుంది. భూమి నుంచి 9 లక్షల కిలోమీటర్లపైగా చేరుకోవడంపట్ల ఇస్రో శాస్త్రవేత్తలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మొత్తం దీని గమనాన్ని 125 రోజులుగా గతంలోనే ఇస్రో శాస్త్రవేత్తలు ప్రకటించి ఉన్నారు.

## చంద్రబాబుకు మద్దతుగా బహ్రెయిన్‌లో దీక్షలు



**అమరావతి, సెప్టెంబరు 30, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపిమాజీ సిఎం, టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ బహ్రెయిన్‌లో తెలుగు దేశం పార్టీ అభిమానులు, తెలుగు ప్రజలు నిరసన ప్రదర్శన చేశారు.. అనంతరం రిలేనిరాహారదీక్ష చేపట్టారు.. చంద్రబాబును వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ దీక్ష ద్వారా భువనేశ్వరికి ఓదార్పు సందేశమిస్తూ నారా కుటుంబానికి సంఘీభావం తెలియజేస్తున్నట్టు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో పెద్దఎత్తున మహిళలు పాల్గొన్నారు.

## వైద్యవ్యవస్థలపై సిఎం మాటలన్నీ గురువింద నీతులే

### టిడిపి ఎమ్మెల్యే డోలా బాల వీరాంజనేయస్వామి

**అమరావతి, సెప్టెంబరు 30, ప్రభాతవార్త ప్రతినిధి:** నాలుగేళ్ల పాలనలో వైద్యరంగాన్ని భ్రష్టుపట్టించిన జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష పథకం పేరుతో ప్రచారార్భాటం చేయటం సిగ్గుచేటని, పిహెచ్‌సిల్లో జ్వరం మాత్రలకు దిక్కులేదు కానీ,సిఎం ప్రజలందరికీ ఆరోగ్య సురక్ష కల్పిస్తారా? అంటూ టిడిపి ఎమ్మెల్యే డోలా బాలవీరాంజనేయస్వామి ఆరోపించారు.. జర్వాలు, డెంగ్యూ, మలేరియాతో ప్రజల ప్రాణాలు పోతుంటే పట్టించుకోకుండా కక్షలు, కార్పణ్యాలతో ప్రత్యర్థులను అన్యాయంగా జైలు పాలు చేస్తున్నారని దుయ్యబట్టారు. ఇంటింటికీ డాక్టర్‌నుపంపి ఆరోగ్యభాగ్యం కల్పిస్తామనటం మోసం కాక మరేమిటని ప్రశ్నించారు.. నాడు-నేడు కింద ఆరోగ్య విప్లవం తీసుకొస్తానని, నాలుగేళ్లుగా పాడిన పాటే పాడుతున్న సిఎం ఆచరణలో చేసిందేమిటి? అని నిలదీశారు. నానాటికీ రాష్ట్రంలోవైద్య సేవలు దిగజారిపోతున్నాయని, పేదలకు వైద్యం భారమైపోతోందని అన్నారు. రూ.వెయ్యి దాటితే ఆరోగ్యశ్రీ ఎక్కడా అమలు కావటం లేదని అన్నారు. ప్రభుత్వాసుపత్రుల్లో మౌలిక సదుపాయలు లేవని, ప్రాథమిక, సామాజిక ఆరోగ్యకేంద్రాలు సక్రమంగా పనిచేయక గ్రామీణులకు కనీస వైద్యం అందటం లేదన్నారు. అంబులెన్సుల అధ్వాన నిర్వాణలతో పేదలు బలైపోతున్నారని అన్నారు.

వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మర్చలేందుకు జగన్‌రెడ్డి రోజుకో డ్రామాలాడుతున్నారని విమర్శించారు. ఫ్యామిలీ డాక్టర్ పేరుతో కొన్నాళ్లు హడావుడి చేశారని, ఇపుడేమో జగనన్న సురక్ష అంటున్నారని అన్నారు. ఏంచేశారని ప్రజల వద్దకు వెళ్తారని అన్నారు. అవినీతితోకుళ్లిపోయి, రాజకీయ కక్షతో రగిలిపోతున్న సిఎం, వైఎస్సార్సీ నేతలకే జగనన్న సురక్ష పథకం చాలా అవసరం అన్నారు. ఈ పథకం కింద వారికే ముందుగా వైద్యపరీక్షలు చేసి, మందులు పంపిణీ చేయాలన్నారు.

# ఉత్తమ మహిళా ఇంజినీరింగ్ కళాశాలగా 'ఐఎస్‌టిఎస్'



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో,సెప్టెంబరు 30, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌లో ఉత్తమ మహిళా ఇంజనీరింగ్ కళాశాలగా తూర్పు గోదావరి జిల్లా రాజానగరంలోని ఐఎస్.టిఎస్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల ఎంపికై ప్రతిష్టాత్మకమైన ఏసియా టుడే ప్రైడ్ ఆఫ్ నేషన్ అవార్డు -2023 ను అందుకున్నట్లు కళాశాల చైర్మన్ కె.ఉపేందర్ రెడ్డి తెలిపారు.

శనివారం హైదరాబాద్‌లో జరిగిన సదరన్ ఇండియా అవార్డ్స్ ప్రధానోత్సవంలో భాగంగా ఐఎస్.టిఎస్ ఉమెన్స్ ఇంజనీరింగ్ కాలేజికి 'బెస్ ఉమెన్స్ ఇంజనీరింగ్ కాలేజ్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్' అనే బిరుదుతో తెలంగాణా గవర్నర్, పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ డాక్టర్ తమిళ సై సౌందర రాజన్ చేతులమీదుగా చైర్మన్ కె.ఉపేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ వి.అనూషలకు అవార్డు అందించి ఘనంగా సత్కరించారు. ఈ అవార్డు మహిళా ఇంజనీరింగ్ విద్యా రంగంలో అకడమిక్ ఎక్సలెన్స్, ఇన్నోవేషన్‌కు నిదర్శనమన్నారు.

ఈ విజయం ఐఎస్.టిఎస్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల అధ్యాపకులు, సిబ్బంది విద్యార్థులు అంకిత భావంతో చేసిన కృషిని ప్రతిబింబిస్తుందన్నారు. తెలుగు రాష్ట్రాలలోని విద్యార్థినుల తల్లిదండ్రులు తమ కళాశాలపై నమ్మకం ఉంచి ప్రోత్సాహం ఇస్తున్నందుకు కళాశాల చైర్మన్ కె.ఉపేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ వి.అనూషలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇంజనీరింగ్ విద్యలో ఉన్నత ప్రమాణాలు నెలకొల్పి సాంకేతికత, ఇంజనీరింగ్ రంగంలో మహిళలకు సాధికారత కల్పించడంలో ముఖ్యమైన పాత్ర పోషించడంలో యాజమాన్యం, అధ్యాపక బృందం చేస్తున్న కృషికి ఈ అవార్డు నిదర్శనమని పలువురు విద్యార్థినిల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ గవర్నర్, పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ డాక్టర్ తమిళ సై సౌందర రాజన్ మాట్లాడుతూ ఇంజనీరింగ్ కళాశాల విద్యకు విశిష్టమైన సహకారాన్ని అందించినందుకు మహిళలు ఇంజనీరింగ్ రంగంలో రాణించేలా వాతావరణాన్ని పెంపొందించడంలో నిబద్ధతతో ఆంధ్రప్రదేశ్‌లో మహిళా ఇంజనీర్ల భవిష్యత్తును రూపొందించడంలో సంస్థ పాత్రను ప్రశంసిస్తూ చైర్మన్ కె.ఉపేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ వి.అనూషలను అభినందించారు.

# పేద ప్రజల సంక్షేమమే జగనన్న లక్ష్యం

## ప్రజలకు అందుబాటులో వైద్యం

### అంజూరు తారక శ్రీనివాసులు



ఎంపిడిఒ కార్యాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమాల్లో మాట్లాడుతున్న అంజూరు శ్రీనివాసులు

మైదానంలో ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిధిగా ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి తనయ బియ్యపు పవిత్రారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో ప్రజల్ని ఉద్దేశించి శ్రీనివాసులు మాట్లాడుతూ జగనన్న బాధ్యతలు చేపట్టిన తరువాత నిరుపేదల ఇళ్లకు పథకాలను ఆర్థిక సంక్షేమాన్ని అందిస్తున్నారని వివరించారు. ప్రజలకు సంక్షేమ పథకాలు అందించటంలో ప్రపంచ దేశాల్లోనే ముందంజలో రాష్ట్రాన్ని నిలిపారు. అంతేకాక ప్రతి సచివాలయంలో నిరుపేదలకు వైద్యసదుపాయాలు అందుబాటులోకి తెచ్చిన ఏకైక నాయకుడు జగన్మోహన్‌రెడ్డి అన్నారు.

**కార్పొరేట్ ఆసుపత్రులకు మహార్దశ:**

జగనన్న పాలనలో రాష్ట్రంలోని ప్రతి కార్పొరేట్ ఆసుపత్రికి మహర్దశ వచ్చిందని శ్రీనివాసులు వివరించారు. ఇందులో భాగంగా శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రిలో రూ.10కోట్లతో అదనపు భవనాలు నిర్మిస్తున్నారన్నారు. వైద్య సదుపాయాలు అందించటానికి నిధుల లేమి అనే సమస్య తలెత్తకుండా విడుదల చేస్తున్నారని వివరించారు. ప్రస్తుతం చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష 45రోజుల పాటు జరుగుతుందన్నారు. రాష్ట్రంలోనిసుమారు పదివేల విలేజ్ క్లినిక్స్ సుమారు 600 అర్బన్ హెల్త్ సెంటర్లలో ఈ కార్యక్రమాలు జరుగుతాయని శ్రీనివాసులు తెలిపారు.

**శ్రీకాళహస్తి మండలంలో...**

శ్రీకాళహస్తి మండలంలోని అక్కూర్తి గ్రామంలో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమాలను శాసన సభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి తనయ బియ్యపు పవిత్రారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరోగ్యాంధ్రాగా తీర్చి దిద్దుటకు జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని రూపొందించి ఎవ్వరికి ఏ ఆరోగ్య సమస్య ఉన్నా గుర్తించి వైద్యసేవలు అందించుటకు ప్రణాళిక రూపొందించి అమలు చేయటం పేదల పట్ల జగనన్నకు నిదర్శనం అన్నారు. నిరుపేదల ఆరోగ్యంపై శ్రద్ధ వహించిన ముఖ్యమంత్రి ఫ్యామిలి డాక్టర్ ద్వారా తెలుసుకొని వారికి వైద్యసదుపాయాలు అందించుటకు చర్యలు తీసుకుంటున్నారన్నారు.

# పిల్లల పాలప్యాకెట్లను వదలని సైకో సిఎం

## పాలు సైతం కల్తీ, 2 రోజులకే గాలిబుడగల్లా ఉబ్బి పేలుతున్నాయ్

### అంగన్‌వాడీల పాలప్యాకెట్ల తీరుపై లోకేష్ ట్వీట్



**అమరావతి, సెప్టెంబరు 30, ప్రభాతవార్త ప్రతినిధి:** పసిపిల్లలకిచ్చే పాలను కూడ సైకో సిఎం జగన్ వదటం లేదని టిడిపి జాతీయ అధికార ప్రతినిధి నారా లోకేష్ వ్యాఖ్యానించారు. ఈమేరకు శని వారం ఆయన ట్వీట్ చేశారు.. రాష్ట్రంలో జెబ్రాండ్ల మద్యంతో లక్షలాది మంది మహిళల మెడలో తాళిబొట్లు తెంచుతున్న జగన్ అవినీతిదాహం ఇపుడు పరాకాష్టకు చేరిందని దుయ్యబట్టారు. పాపపు సొమ్ముకోసం కక్కుర్తిపడి పసిపిల్లలు, బాలింతలకు ఇచ్చేపాలనుసైతం కల్తీచేస్తూ కాల కూట విషయంగా మార్చారని లోకేష్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలకు ఇప్పటిదాకా టెట్రా ప్యాకుల్లో సరఫరాచేస్తున్న పాలను తాజాగా ఈ సిఎం ముఖారవిందంతో లీటరు పాలిథీన్ పౌచ్‌ల్లో సరఫరా చేస్తున్నారని తెలిపారు.

ఇదిలా ఉండగా, సెప్టెంబర్ 3వ తేదీన ప్యాక్ చేసినట్టుగా చెప్పబడుతున్న పాలప్యాకెట్లకు డిసెంబర్ 2వ తేదీ వరకు ఎక్స్‌పైరీ డేట్ ఉన్నా.. సదరు సరఫరాచేసిన ప్యాకెట్లు రెండు రోజులకే గ్యాస్ బుడగల్లా ఉబ్బి పోయి పేలిపోతున్నాయని లోకేష్ వెల్లడించారు. వీటిని చూశాక రక్తం రుచిమరిగిన మృగానికి, అడ్డగోలు సంపాదనకు అలవాటుపడ్డ జగన్‌రెడ్డికి పెద్దతేడా ఏమీ లేదని అన్పిస్తోందని లోకేష్ చేసిన ట్వీట్ ఇపుడు వైరల్ అవుతోంది.

# ఎపి ఫైబర్‌నెట్ ప్రాజెక్టుపై మంత్రుల మతిలేని ఆరోపణలు

## రాష్ట్ర టిడిపి వాణిజ్యవిభాగం అధ్యక్షుడు డూండీ రాకేష్ ధ్వజం



**అమరావతి, సెప్టెంబరు 30, ప్రభాత వార్త ప్రతినిధి:** రాష్ట్రంలో జరుగుతున్న పరిణా మాలను ప్రపంచం మొత్తం గమనిస్తోందని, టిడిపి అధినేత చంద్రబాబును అక్రమంగా అరెస్టుచేసి జైలుకు పంపిన జగన్‌రెడ్డి అండ్ కోకు ఇపుడు లోకేష్ ఫోబియో పట్టుకుందని రాష్ట్ర టిడిపి వాణిజ్య విభాగం అధ్యక్షుడ దూండీ రాకేశ్ వ్యాఖ్యానించారు. శనివారం ఆయన ఇక్కడిపార్టీ జాతీయ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైబర్ నెట్‌లిమిటెడ్ ప్రాజెక్టును తెరపైకి తెచ్చి వైఎస్సార్సీ నేతలు, మంత్రులు ఇంగితజ్ఞానం లేకుండా టిడిపి యువతనేతకు ఏవేవో ఆపాదిస్తూ.. ఏదేదో మాట్లాడుతున్నారని ఆయన అన్నారు.. టిడిపి ప్రభుత్వం అప్పట్లోఫైబర్ గ్రిడ్ ప్రాజెక్టును ఎపిలో అమలు చేయటానికి మూలం కేంద్ర ప్రభుత్వం తీసుకొచిచ భారత్ బ్రాడ్ బ్యాండ్ నెట్ లిమిటెడ్ ప్రాజెక్టే అన్నారు.. ఇందులో భాగంగా నాడు చంద్రబాబు పేదలు, మధ్యతరగతి ,చిన్నాచితక వ్యాపారులకు తక్కువ ఖర్చుతోన కేబుల్‌కనెక్షన్, ఇంటర్నెట్, టెలిఫోన్ సదుపాయం కల్పించాలని నిర్ణయించారని అనాననరు. నేటి సమాజంలోచదువుతో పనిలేకుండా ప్రతిఒక్కరూ టివి, ఇంటర్నెట్ వినియోగంలో ఉన్నారనే సంగతి తెలిసిందే అన్నారు. కానీ అందుకోసం నెలకు రూ.600 నుంచి రూ.వెయ్యి వరకు ఖర్చుపెట్టాల్సిన పరిస్థితి అని, అలాంటి పరిస్థితుల్లో దూరదృష్టితో ఆలోచించిన చంద్రబాబు బిబిఎన్ఎల్ ప్రాజెక్టులో భాగంగా ఎపిలో ఫైబర్‌నెట్ ప్రాజెక్టు అమలుకు శ్రీకారం చుట్టారన్నారు. అందుకోసం కారుచౌకగా నెలకు కేవలం రూ.149కే కేబుల్ కనెక్షన్, ఇంటర్నెట్, టెలిఫోన్ సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకొచ్చారన్నారు. టిడిపి ప్రభుత్వం తక్కువ ధరలో అమల్లోకి తీసుకొచ్చిన ఈ సదుపాయం ముఖ్యంగా చిరువ్యాపారులకు బాగా ఉపయోగపడిందన్నారు. ఈ ప్రాజెక్టు అమలుకు నాటి ప్రభుత్వం నిపుణులు, అధికారులతోఒక కమిటీ వేసి సాధ్యాసాధ్యాల అమలుపై నివేదిక ఇవ్వాలని సూచిందని గుర్తుచేశారు.. ఆ కమిటీ నివేదిక అనంతరం రాష్ట్ర వ్యాప్తంగా ప్రాజెక్టు అమలు కోసం మార్గదర్శకాలను సూచిస్తూ రూ.330కోట్లతో టెండర్లు పిలిస్తే.. రూ.321 కోట్లకే టెండర్ ఫైనల్ అయ్యిందన్నారు..తర్వాత ప్రాజెక్టు పనులను ఎంఎస్‌సిస్థాయి కంపెనీలకే నాటి ప్రభుత్వం అప్పగించిందన్నారు.. కొరియన్ కంపెనీ డాట్సన్ ఆధునిక పరిజ్ఞానంతో 10 లక్షల సెట్‌టాప్ బాక్సులు అందించిందన్నారు. మొత్తంగా ప్రాజెక్టు దిగ్విజయంగా అమలైందన్నారు. రూ.321 కోట్లకు టెండర్‌ఫైనల్ అయితే, నాటి ప్రభుత్వం ఇంకా తక్కువకే పనులుచేయించి ఫైనల్‌గా చెల్లించింది కేవలం రూ.284 కోట్లు మాత్రమే అని అన్నారు. ఇపుడు వైఎస్సార్సీ ప్రభుత్వం ఆ పార్టీ నేతలు వెళ్లలేని మారుమూల ప్రాంతాలకు కూడ ఫైబర్‌నెట్ కేబుల్‌ను నాటి ప్రభుత్వం తీసుకెళ్లగలిగిందన్నారు. ప్రభుత్వ పాఠశాల్లో డిజిటల్ బోధన అందించటానికికూడ ఈప్రాజెక్టును సమర్థంగా అమలు చేశారని అన్నారు. రూ.284 కోట్ల ఖర్చుతో పూర్తయిన ప్రాజెక్టులో రూ.2వేల కోట్ల అవినీతి జరిగిందా? వైఎస్సార్సీ నేతలు, మంత్రుల ఆరోపణలు మతిలేని ఆరోపణలు అనటానికి ఇంతకంటే రుజువేం కావాలని అన్నారు.

ఫైబర్‌నెట్ ప్రాజెక్టుపై ప్రభుత్వం చేస్తున్నవి తప్పుడు ఆరోపణలుకాబట్టే,. ప్రజలు, ప్రతిపక్షాలప్రశ్నలకు సమాధానం చెప్పటంలేదన్నారు. చంద్రబాబు పేరు రాష్ట్రంలో వినపడకూడదన్న దుష్ట ఆలోచన తప్ప మరేం లేదన్నారు. స్కిల్‌డెవలప్‌మెంట్, ఫైబర్‌నెట్ ప్రాజెక్టులు ఇలా ఏ అంశంపై అయినా వైఎస్సార్సీ పాలకులు చేస్తున్న ఆరోపణల్లో ఒక్కటీ నిజం కాదన్నారు. అమరావతిలో నిర్మాణం పనులు కొనసాగిస్తే..అక్కడా చంద్రబాబు పేరే వినపడుతుందని దాన్ని నామరూపాలు లేకుండాచేశారన్నారు. పోలవరాన్ని గోదాట్లో ముంచేశారని దుయ్యబట్టారు.

# విశాఖ తీరానికి కొట్టుకొచ్చిన భారీ పురాతన పెట్టె

## 50 కర్ర దూలాలు బయటపడిన వైనం, లంగర్ కోసం ఉపయోగించే దూలాలుగా గుర్తింపు

**విశాఖ క్రైం-ప్రభాతవార్త:** విశాఖలో ఒ ఆసక్తికరమైన సంఘటన వెలుగుచూసింది.. 100 టన్నుల భారీ పురాతన పెట్టి విశాఖబీచ్‌కు కొట్టుకువచ్చింది. వివరాల్లోకి వెళ్తే.. శుక్రవారం విశాఖ తీరానికి ఒ పెద్దపురాతన పెట్టె కొట్టుకు వచ్చింది. ఆ పెట్టెలో విలువైన సంపద ఏదో ఉండే అవకాశం ఉందనే చర్చ జోరందుకుంది. మరోవైపు లంగర్ వేసే సమయంలో జెట్టీలను ఢీకొట్టకుండా వాడే చెక్కదిమ్మె అయి ఉంటుందని కొందరంటున్నారు. వైఎంసిఎ బీచ్‌లోకి పెట్ట కొట్టుకు వచ్చిందన్న సమాచారంతో పోలీసులు అక్కడికి చేరుకుని దానికి కాపలాగా ఉన్నారు. ఎవరూ ముట్టుకోకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. పురావస్తుశాఖ అధికారులు, డాగ్‌స్క్వాడ్, బాంబ్‌స్క్వాడ్ అక్కడకు చేరుకున్నారు. దాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ భారీ ఆకృతిలోనే



చెక్కపెట్టె బ్రిటీష్‌కాలం నాటిదిగా తొలుత అంచనా వేశారు. ఆపెట్టెలో ఏముందనే ఉత్కంఠ నెలకొంది. అయితే, ఈ చెక్కపెట్టెను పగలకొట్టడంతో ఉత్కంఠకు తెరపడింది. జబాంబుస్క్వాడ్ పర్యవేక్షణలో రెండు ప్రొక్లెయిన్లతో అధికారులు పగులకొట్టారు. ఇందులో సుమారు 50 వరకు కర్ర స్లీపర్లు (దూలాలు)ఉన్నాయి.

## బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు 'కేసన' హౌస్‌అరెస్టు

**అమరావతి, సెప్టెంబరు 30, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపి బిసి సంక్షేమ సంఘంఅధ్యక్షుడు కేసన శంకరరావు చేపట్టిన చలో ఉప్పాలవారిపాలెంను పోలీసులు భగ్నం చేశారు. శని వారం తెనాలిలో ఆయనఇంటి నుంచి బయటకు రాకుండా పోలీసులు గృహనిర్బంధం చేశారు. ఇందుకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి...తన కుమారుడు ఉప్పాల అమ ర్నాధ్‌ను పెట్రోల్ పోసి తగులబెట్టిన నిందితులు బెయిల్‌పై బయటకు వచ్చిన హతమారుసానతమని బెదిరిస్తున్నారని, కేసును వెనక్కితీసుకోవాలని లేకుంటే చంపేస్తామని వేధి స్తున్నారంటూ మృతుడు అమర్నాధ్ తల్లి ఉప్పాల మాధవి బుధవారం స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదుచేసింది. అమర్నాధ్‌ను హతమార్చిన నిందితులనుంచి తమకు రక్షణ కల్పించాలని ఆమె కోరారు. కాగా, సంబంధిత వ్యవహా రంలో వాస్తవాలు తెలుసుకోవ టానికి ఎపి బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేసనశంకరావు ఉప్పాలవారిపలెం బయలుదేరారు. దీంతో ఆయన్ని బాపట్ల, గుంటూరుజిల్లాల పోలీ సులు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు హౌస్ అరెస్టుచేశారు.


**శ్రీ వీరభద్రస్వామి దేవాలయము**
రెంతవారిపల్లి, H/o రచ్చరేవారి పల్లె(గ్రా), నిమ్మనపల్లె(మం), అన్నమయ్య జిల్లా
**e-Procurement Tender**
NIT No. P1/COE/247/2023-18, Dt.03.06-2023
దేవాలయ పునఃనిర్మాణము కొరకు e-Procurement ద్వారా టెండర్లు కోరడమైనది. వివరములకు https://tender.apeprocurement.gov.in వెబ్‌సైట్‌ను చూడగలరు. ఇట్లు: ధర్మకర్త

**శ్రీ నేల మల్లేశ్వరస్వామి దేవాలయము**
తవలం(గ్రా), నిమ్మనపల్లె(మం), అన్నమయ్య జిల్లా
**e-Procurement Tender**
NIT No. P1/COE/247/2023-19, Dt.03.06-2023
దేవాలయ పునఃనిర్మాణము కొరకు e-Procurement ద్వారా టెండర్లు కోరడమైనది. వివరములకు https://tender.apeprocurement.gov.in వెబ్‌సైట్‌ను చూడగలరు. ఇట్లు: కార్యనిర్వహణాధికారి

BAJAJ FINSERV

**బంగారు ఆభరణాల వేలం కోసం దిన పత్రిక ప్రకటన**
**బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్**
**రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్డి, పూణె - 411035**

గోల్డ్ లోన్ పొందే సమయంలో, ఆయా రుణ ఖాతాలలో మరియు రుణ మొత్తాన్ని చెల్లించలేకపోయిన డీఫాల్టర్స్ లేదా కావలసిన లాభాన్ని కేటాయించడంలో విఫలమైనవారు. నోటీసులను పునరావృతంచేసినా కూడా రుణగ్రహీతలుచే సెక్యూరిటీగా ఉంచబడిన గోల్డ్ జ్యువెలరీ "యథాతథంగా మరియు ఎక్కడైతే మరియు ఎలా ఉందో దాని ఆధారంగా" వేలం వేయబడుతుందని ఇందుమూలముగా బీఎఫ్ఎల్ సంబంధిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియచేస్తోంది. బిడ్డర్స్ ఈ క్రింది నియమాలను అనుసరించాలని అభ్యర్థిస్తున్నాము:

(a) ప్రకటన గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి (లోన్, జ్యూవెలరీ, స్థూల బరువు, ప్రదేశం మరియు వేలం వేసే తేదీ) ప్రక్కన ఉన్న QR కోడ్ స్కాన్ చేయాలి;
(b) ఈ ప్రకటనకు సంబంధించిన బిడ్డర్ నియమాలు, షరతులు గురించి పూర్తిగా చదవడానికి ("నియమాలు & షరతులు") వెబ్‌లింక్ https://cms-assets.bajajfinserv.in/is/content/bajajfinance/bidder-tcpdf?scl=1&fmt=pdf పై క్లిక్ చేయాలి;
(c) నియమాలు & షరతులు అర్థం చేసుకోవడానికి, తదుపరి ధరావతు సొమ్ము రూ.25,000/- ను వేలం వేసే తేదీ నాడు లేదా అంతకు ముందు ఫండ్ ట్రాన్స్‌ఫర్ (ఎన్ఈఎఫ్‌టీ/ఆర్‌టీజీఎస్) ద్వారా డిపాజిట్ చేయడానికి;
(d) ఉదయం 10 గంటలకు వేలం వేసే వేదిక వద్దకు వ్యక్తిగతంగా హాజరవ్వాలి; మరియు
(e) వేలం వేసే వేదిక వద్దకు తమ చెల్లుబాటయ్యే ఐడీ కార్డ్/పాన్ (PAN) కార్డ్‌ను తీసుకురావాలి.

నన్ను స్కాన్ చేయండి

వేదికలో మరియు వేలం వేసే తేదీలో ఏవైనా మార్పులు ఉంటే, వేలం వేసే వేదిక వద్ద ప్రదర్శించబడతాయి. మీరు బిడ్ సమర్పించడం పైన చెప్పిన నియమాలను మీరు ఆమోదించినట్లుగా భావించబడుతుంది. ప్రజా వేలం సేల్‌ను రద్దు చేయడం/ఆపు చేయడం చేసినట్లయితే బీఎఫ్ఎల్ రుణగ్రహీత (లు) యొక్క విషయంలో కూడా ప్రైవేట్ సేల్ ద్వారా జ్యువెలరీని విక్రయించే హక్కు బీఎఫ్ఎల్ కు ఉంది. మీకు ఏవైనా సందేహాలు ఉంటే మీరు మమ్మల్ని ఈ మెయిల్ ఐడీ పై సంప్రదించవచ్చు - gold.auction@bajajfinserv.in

(13-10-23) అక్కయ్యపాలెం జీఎల్; PI90GOL5122544, 5237647, 5245796. అమలాపురం మైన్ రోడ్ జీఎల్; P5T2GOL5169010, 5181704, 5219196, 5227429, 5232018, 5242727, 5308623. అనకపల్లి భార్గవి ప్లాజా జీఎల్; P570GOL5178661, 5286141, 5284589, 5307988. అనంతపూర్; P567GOL5169770, 5236394, 5284519, 5298068. భీమవరం భీమవరం జీఎల్; P519GOL5159621, 5242559, 5255728. చీరాల సంత బజార్ I; P6R9GOL5158784, 5182698. దాబాగార్డెన్స్ జీఎల్; PI55GOL5160818, 5189156, 5308006. ఏలూరు వసంత్ మహల్ స్ట్రీట్ జీఎల్; P566GOL5129165, 5150843, 5203303, 5210899, 5211018, 5207886, 5243483, 5256451. (14-10-23) గుడివాడ; P563GOL5133049, 5144905, 5143985, 5193502, 5232288, 5232176, 5305807, 5305650. గూడూర్; P5N7GOL5289238, 5289528. గుంటూర్ అరుండేల్ పేట్ జీఎల్; P443GOL5203039, 5200328, 5231834, 5295790. హెచ్‌బీ కాలోనీ జీఎల్; PI58GOL5171578. హిందూపూర్ లక్ష్మి ఎన్‌క్లేవ్ జీఎల్; P4J6GOL5234546, 5298797. జంగారెడ్డిగూడెం ఏలూరు మైన్ రోడ్ జీఎల్; PU29GOL5121338, 5121400, 5121708, 5120355, 5168659, 5208794, 5256767, 5274530, 5288592, 5304620. (16-10-23) కాకినాడ జగన్నాయిక్‌పూర్ జీఎల్; P469GOL5135371, 5135195, 5134656, 5158728. కంచర పాలెం జీఎల్; PI54GOL5213202. కాసీబుగ్గ కేటీ రోడ్ జీఎల్; P6X9GOL5172369, 5202990, 5284395, 5294838. కొత్తపేట గుంటూర్; P73FGOL5143025, 5189672, 5200862, 5243872. కూర్మన్నపాలెం జీఎల్; PI57GOL5136775, 5143286, 5143360, 5158822, 5162600, 5158296, 5158335, 5158618, 5203931, 5202936, 5208023, 5235335, 5244356, 5256795, 5287799, 5308233. కర్నూల్ గాంధీ నగర్ జీఎల్; P482GOL5158246, 5179917. మదనపల్లె; P6Q8GOL5146282, 5203425. మధురవాడ జీఎల్; PI93GOL5122753, 5191851, 5219044, 5274613. (17-10-23): మార్కాపూర్; PW03GOL5161898. నంద్యాల్ శ్రీనివాస్ నగర్ జీఎల్; P4J5GOL5125286, 5125372, 5170027, 5180757, 5192298, 5286182. నరసారావుపేట అరుండేల్ పేట్ జీఎల్; P6W7GOL5179444. నెల్లూర్; P468GOL5174438, 5189278, 5189248, 5265025, 5273436, 5288557, 5298985, 5304781. నెల్లూరు జిఐ; P19IGOL5142893, 5145717, 5190790, 5232195, 5231871. కొత్త గాజువాక జీఎల్; PI53GOL5120528, 5129490, 5129247, 5129347, 5129579, 5124886, 5124955, 5161846, 5162026, 5263483, 5271889. పాత గాజువాక జీఎల్; PB47GOL5126292, 5168248, 5192120, 5192148, 5201838, 5232849, 5244897, 5245331, 5245502, 5253960, 5262573, 5264291, 5263219, 5271598, 5285798, 5306309. (18-10-23) ఒంగోలె కర్నూల్ రోడ్ జీఎల్; P564GOL5183484, 5272776, 5275538, 5275869. పెద్దవాల్తైర్ జీఎల్; PI56GOL5141407, 5141517, 5144293, 5144583, 5173500, 5221112, 5243074, 5270878. పెందుర్తి జీఎల్; PI92GOL5121437, 5126515, 5136168, 5162422, 5183008, 5183102, 5188856, 5191324, 5203181, 5218886, 5217463, 5220389, 5236653, 5235735, 5234334, 5234717, 5247805, 5246838, 5244704, 5244387, 5257591, 5266168, 5271348, 5284742, 5284341, 5286155, 5308991. రైల్వే కోడూరు నేతాజీ రోడ్ జీఎల్; PW04GOL5179145, 5288960. రాజమండ్రి దేవీ చౌక్ జీఎల్; P467GOL5173379, 5169213, 5189076, 5263050, 5271209, 5295331, 5296698. రవీంద్ర నగర్ జీఎల్; PI95GOL5151643, 5204115, 5232574, 5308212, 5308356. రాయచోటి బంగ్లో రోడ్ జీఎల్; P6Y3GOL5132134, 5152746, 5168645. (19-10-23): శ్రీకాకుళం రామ లక్ష్మణ జీఎల్; P525GOL5146207. శ్రీకాళహస్తి మైన్ రోడ్ I; PX96GOL5182432, 5284798. తాడిపత్రి కృష్ణ పురం జీఎల్; P6F5GOL5141634, 5254215, 5305477. తణుకు; P6I4GOL5182215, 5212725, 5226049, 5226013, 5243703, 5265906, 5273241, 5273323. తెనాలి; P5L0GOL5255837, 5297778, 5306757. తిరుపతి; P442GOL5150024, 5284912. తిరుపతి బైరాగి పట్టెడ జీఎల్; PMB8GOL5137916, 5162865, 5201433, 5201387, 5252897, 5252743, 5252590, 5254308, 5254392, 5298708, 5298468, 5299004, 5298781, 5299463, 5299116. తిరుపతి లీలమహల్ జీఎల్; PNB1GOL5195329, 5195137, 5195705. తిరుపతి ఆర్‌సీ రోడ్ జీఎల్; PNB2GOL5208565, 5251609. తుని సినిమా రోడ్ జీఎల్; P6I3GOL5237798, 5242717, 5242820, 5242861, 5255807. విజయవాడ అడిషనల్ గురు నానక్ కాలోనీ జీఎల్; PA76GOL5211593, 5211687, 5211737, 5211835. విజయవాడ అజిత్ సింహ్ నగర్ జీఎల్; PLB9GOL5149834, 5149886, 5189564, 5271970, 5295844. విజయవాడ భవానీపురం జీఎల్; PMB1GOL5235358, 5257813, 5266034. విజయవాడ గవర్నర్‌పేట్ జీఎల్; PMB7GOL5267051. విజయవాడ ఇబ్రాహింపట్నం జీఎల్; PMB6GOL5233342, 5241810, 5254472, 5284327, 5287829, 5297163. (20-10-23) విజయవాడ లబ్బీపేట్ జీఎల్; P409GOL5245434, 5245520. విజయవాడ వన్ టౌన్ జీఎల్; PMB3GOL5122194, 5243078, 5294615. విజయవాడ రామవరపాడు జీఎల్; PMB5GOL5308439. వైజాగ్; P408GOL5120870, 5120062, 5135949, 5142953, 5141805, 5146010, 5145883, 5169135, 5170484, 5182439, 5189152, 5190426, 5200588, 5200324, 5212762, 5220786, 5236132, 5237558, 5244339, 5244403, 5242554, 5272723, 5295087, 5295590, 5305054, 5305417, 5305344, 5305242. వైజాగ్ గోపాలపట్నం జీఎల్; PB91GOL5120996, 5128072, 5128010, 5201661, 5201453, 5202912, 5220634, 5217621, 5217570, 5232514, 5231506, 5231547, 5231595, 5231778, 5231710, 5243525, 5252522, 5252580, 5255509, 5262051, 5308158. విజయనగరం ఏ జీ రోడ్ జీఎల్; P470GOL5122958, 5122861, 5122934, 5134309, 5136068, 5134258, 5180673, 5201691, 5204382, 5199965, 5252331, 5252483, 5251762, 5274834, 5284707, 5304936.

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

# గ్రూప్-1 అంటేనే భయపడుతున్న నిరుద్యోగులు

నాగమణీంద్ర పల్లాపు

తెలంగాణ రాష్ట్రంలో గ్రూప్-1 పరీక్ష అంటేనే నిరుద్యోగులు భయపడుతున్నారు. లక్షలాది మంది నిరుద్యోగులు తెలంగాణ రాష్ట్రంలో గ్రూప్స్ పరీక్షల కోసం ఎదురు చూస్తుండగా.. ప్రశ్నాపత్రాల లీకేజీతో ఇబ్బంది పడుతున్నారు. రాష్ట్రంలోని లక్షలాది మంది నిరుద్యోగులు ఎంతో కష్టపడి పోటీ పరీక్షలకు సిద్ధమై పరీక్షను రాయడం.. తరువాత అది రద్దు కావడంతో తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. కొందరైతే ఏకంగా ప్రభుత్వ ఉద్యోగాలకు సెలవు పెట్టుకొని పరీక్షలకు సిద్ధమయ్యారు. ఇప్పటికే ఒకసారి గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష రద్దు కావడంతో.. మరోసారి రాయడానికి ఇబ్బందిపడుతూనే పరీక్షను రాశారు. అది కూడా మళ్లీ రద్దయింది. ఇపుడు రాష్ట్రంలో ఉన్న లక్షలాది మంది నిరుద్యోగులు గ్రూప్-1 పరీక్షను రాయాలంటనే భయపడుతున్నారు. తిరిగి ఆ పరీక్ష ఉంటుందా? లేకపోతే తిరిగి రద్దవుతుందా? అనే అనుమానాలు కలుగుతున్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత మొదటిసారిగా 2022 ఏప్రిల్‌లో గ్రూప్-1 నోటిఫికేషన్‌ను జారీ చేశారు. 503 పోస్టుల భర్తీ కోసం గ్రూప్-1 నోటిఫికేషన్‌ను జారీ చేసింది. అనంతరం దరఖాస్తులను స్వీకరించారు. రాష్ట్ర వ్యాప్తంగా 3.30 లక్షల మంది గ్రూప్-1 పరీక్షకు దరఖాస్తు చేసుకున్నారు. వారికి గత ఏడాది అక్టోబర్ 16న గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షను నిర్వహించారు. పరీక్షకు 2.86 లక్షల మంది అభ్యర్థులు హాజరయ్యారు. అనంతరం వారి ఫలితాలను సైతం ప్రకటించారు. పరీక్షకు హాజరైన వారిలో గ్రూప్-1 మెయిన్స్‌కు 25,050 మందిని ఎంపిక చేశారు. అనంతరం ఈ ఏడాది ఫిబ్రవరిలో తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన పోటీ పరీక్షల ప్రశ్నాపత్రాలు లీకైనట్టు కమిషన్ కేసు నమోదు చేసింది. అనంతరం దీనిపై లోతుగా విచారణ చేపట్టారు. టీఎస్‌పీఎస్సీ ఛైర్మన్‌గా ఐఏఎస్ అధికారి డాక్టర్ బి జనార్ధన్‌రెడ్డి ఛైర్మన్‌గా ఎన్నిక అయిన తరువాత గ్రూప్-1 నోటిఫికేషన్‌ను జారీ చేశారు. గ్రూప్-1తోపాటు.. గ్రూప్-2, 3, 4 నోటిఫికేషన్లను కూడా జారీ చేశారు. గత ఏడాదిలో రాష్ట్రంలో సుమారు 80,039 ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్ రావు అసెంబ్లీ సాక్షిగా ప్రకటించారు. అనంతరం ఆయా ఉద్యోగాల అనుమతికి రాష్ట్ర ఆర్థిక శాఖ ఇప్పటి వరకు సుమారు 60వేలకుపైగా ఉద్యోగాల భర్తీకి అనుమతి ఇచ్చింది. అందులో భాగంగానే టీఎస్‌పీఎస్సీ గ్రూప్-1, 2, 3, 4 నోటఫికేషన్లను జారీ చేసింది. వాటితోపాటు వివిధ



ప్రభుత్వ శాఖల్లోని ఖాళీ పోస్టుల భర్తీకి కూడా పలు నోటిఫికేషన్లను జారీ చేసింది. గత ఏడాది 26 నోటిఫికేషన్లను జారీ చేసినట్టు కమిషన్ ఛైర్మన్ డాక్టర్ బి జనార్ధన్‌రెడ్డి ప్రకటించారు. వాటిలో ఇప్పటికే 7 నోటిఫికేషన్లకు సంబంధించిన పరీక్షలను నిర్వహించారు. వాటిలో గ్రూప్-1, ఫుడ్‌సేఫ్టీ ఆఫీసర్, సీడీపీఓ, సూపర్‌వైజర్ గ్రేడ్-2, ఏఈఈ, డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్, ఏఈ మొత్తం 7 పరీక్షలు పూర్తయ్యాయి. అయితే టౌన్‌ప్లానింగ్ పరీక్ష నిర్వహణకు రెండు రోజుల ముందు ఆ ప్రశ్నాపత్రం లీకైనట్టు టీఎస్‌పీఎస్సీ పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో ప్రాథమికంగా దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు కమిషన్ కార్యాలయంలో పనిచేసే ఇద్దరు ఉద్యోగులు ప్రశ్నాపత్రాల లీకేజీలో భాగస్వాములు అయినట్టు పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది. కమిషన్ కార్యదర్శి దగ్గర పనిచేసే అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ ప్రవీణ్‌తోపాటు టెక్నికల్ ఎక్స్‌ఫర్ట్‌గా పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి రాజశేఖర్‌రెడ్డి ఇద్దరు ప్రశ్నాపత్రాల లీకేజ్‌లో భాగస్వామ్యం అయినట్టు తేలింది. దీంతో పర్మినెంట్ ఉద్యోగి అయిన ప్రవీణ్‌ను టీఎస్‌పీఎస్సీ సస్పెండ్ చేయగా.. ఔట్ సోర్సింగ్ ఉద్యోగి అయిన రాజశేఖర్‌రెడ్డిని ఉద్యోగంలో నుంచి టెర్మినేట్ చేస్తున్నట్టు ప్రకటించింది. ఆ తరువాత పోలీసులు విచారణను కొనసాగించారు. ప్రవీణ్, రాజశేఖర్‌ల విచారణ క్రమంలో వారు కేవలం టౌన్‌ప్లానింగ్ పరీక్షకు సంబంధించిన ప్రశ్నాపత్రాలనే కాకుండా ఇంకా మరికొన్ని పరీక్షలకు సంబంధించిన ప్రశ్నాపత్రాలను కూడా టీఎస్‌పీఎస్సీ కాన్ఫిడెన్షియల్ సిస్టమ్‌లోనుంచి దొంగిలించినట్టు తెలిసింది.

దీంతో లీకేజీపై స్పందించిన ప్రభుత్వం మొత్తం వ్యవహారంపై సమగ్రంగా విచారణ జరిపించడం కోసం స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్(సిట్)ను ఏర్పాటు చేసింది. దీంతో సిట్ అధికారులు పూర్తి స్థాయిలో విచారణ చేపట్టారు. సిట్ అధికారుల విచారనలో దిమ్మతిరిగే విషయాలను నిందితుల నుంచి రాబట్టారు. ప్రస్తుతం కేసు కొనసాగుతోంది. గ్రూప్-1 ప్రిలిమ్స్ నప్రశ్నాపత్రం లీకేజీ కావడంతో ఈ ఏడాది మార్చి 15న గత ఏడాది అక్టోబర్ 16న నిర్వహించిన గ్రూప్-1 ప్రిలిమ్స్‌ను రద్దు చేస్తున్నట్టు టీఎస్‌పీఎస్సీ ప్రకటించింది. తరువాత జూన్ 11న తిరిగి రెండోసారి గ్రూప్-1 పరీను నిర్వహించారు. రెండోసారి గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షకు 2.33 లక్షల మంది పరీక్షకు హాజరయ్యారు. పరీక్ష నిర్వహణ సమయంలో నిబంధనలను పాటించలేదని అవకతవకలు జరిగాయని పరీక్షను రద్దు చేయాలని కోరుతూ కొందరు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించారు. దీంతో విచారణ చేపట్టిన హైకోర్టు సింగిల్ జడ్జి గ్రూప్-1 పరీక్షను రద్దు చేయాలని తిరిగి నిర్వహించాలని ఆదేశించారు. దీంతో టీఎస్‌పీఎస్సీ సింగిల్ జడ్జి తీర్పును సవాల్ చేస్తూ హైకోర్టు డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించింది. హైకోర్టు డివిజన్ బెంచ్ కూడా సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును సమర్థించింది. పరీక్ష నిర్వహణలో కమిషన్ ప్రకటించిన నిబంధనలను కూడా అమలు చేయకపోవడం ఏమిటని ప్రశ్నించింది. హాల్ టికెట్ల నంబర్లు కూడా లేకుండానే ఓఎంఆర్ షీట్లను ఇచ్చారని అటువంటి వారు సుమారు 250 మందికిపైగా ఉన్నారని పిటిషనర్లు పేర్కొన్నారు. అంతేకాకుండా పరీక్షకు హాజరైన వారి బయోమెట్రిక్ కూడా తీసుకోలేదని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. దీంతో కమిషన్ తాను జారీ చేసిన నోటిఫికేషన్‌ను పేర్కొన్న నిబంధనలను పాటించకుండా పరీక్షలను ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించింది. పరీక్షల నిర్వహణలో బయోమెట్రిక్‌ను సేకరించామని.. కొన్ని ప్రాంతాల్లో సాంకేతిక కారణాలతోనే తీసుకోలేదని పేర్కొన్నారు. పరీక్షకు ఎంత మంది హాజరయ్యారో అంత మందికి మాత్రమే ఓఎంఆర్ షీట్స్ ఇస్తామని అంతకంటే ఒక్కటీ కూడా అదనంగా వచ్చే అవకాశం ఉండదని టీఎస్‌పీఎస్సీ తరపు న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. కమిషన్ నోటిఫికేషన్‌ను పేర్కొన్న నిబంధనలను కూడా పాటించకుండా గ్రూప్-1 పరీక్షను నిర్వహించిందని కాబట్టి పరీక్షను రద్దు చేసి తిరిగి నిర్వహించాలని హైకోర్టు డివిజన్ బెంచ్ తీర్పునిచ్చింది. ●

ప్రస్తుతం కేసు కొనసాగుతోంది. గ్రూప్-1 ప్రిలిమ్స్ నప్రశ్నాపత్రం లీకేజీ కావడంతో ఈ ఏడాది మార్చి 15న గత ఏడాది అక్టోబర్ 16న నిర్వహించిన గ్రూప్-1 ప్రిలిమ్స్‌ను రద్దు చేస్తున్నట్టు టీఎస్‌పీఎస్సీ ప్రకటించింది. తరువాత జూన్ 11న తిరిగి రెండోసారి గ్రూప్-1 పరీను నిర్వహించారు. రెండోసారి గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షకు 2.33 లక్షల మంది పరీక్షకు హాజరయ్యారు. పరీక్ష నిర్వహణసమయంలో నిబంధనలను పాటించలేదని పరీక్షను రద్దు చేయాలని కోరుతూ కొందరు అభ్యర్థులు హైకోర్టును ఆశ్ర యించారు. దీంతో విచారణ చేపట్టిన హైకోర్టు సింగిల్ జడ్డి గ్రూప్-1పరీక్షను రద్దు చేయాలనితిరిగి నిర్వహించాలని ఆదేశించారు. దీంతో టీఎస్‌పీఎస్సీ సింగిల్ జడ్జి తీర్పును సవాల్‌చేస్తూ హైకోర్టు డివిజన్‌బెంచ్‌ను ఆశ్రయించింది. హైకోర్టు డివిజన్ బెంచ్ కూడా సింగిల్‌జడ్జిఇచ్చిన తీర్పును సమర్థించింది. పరీక్ష నిర్వహణ లో కమిషన్‌ప్రకటించిన నిబంధనలను కూడా అమలు చేయకపోవడం ఏమిటని ప్రశ్నించింది. హాల్‌టికెట్ల నంబర్లు కూడా లేకుండానే ఓఎంఆర్‌షీట్లను ఇచ్చారని అటువంటి వారు సుమా రు 250 మందికిపైగా ఉన్నారని పిటిషనర్లు పేర్కొన్నారు. అంతేకాకుండా పరీక్షకు హాజరైన వారి బయోమెట్రిక్ కూడా తీసుకోలేదని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. దీంతో కమిషన్ తాను జారీచేసిన నోటిఫికేషన్‌ను పేర్కొన్న నిబంధన లను పాటించకుండా పరీక్షలను ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించింది. పరీక్షల నిర్వహణ లో బయోమెట్రిక్‌ను సేకరించామని, కొన్ని ప్రాంతాల్లో సాంకేతికకారణాలతోనే తీసుకోలేదని పేర్కొన్నారు. పరీక్షకు ఎంతమంది హాజరయ్యారో అంతమందికిమాత్రమే ఓఎంఆర్‌షీట్స్ ఇస్తామని అంతకంటే ఒక్కటీకూడా అదనంగా వచ్చే అవ కాశం ఉండదని టీఎస్‌పీఎస్సీ తరపు న్యాయ వాదులు కోర్టుకుతెలిపారు. కమిషన్ నోటిఫికే షన్‌ను పేర్కొన్ననిబంధనలను కూడా పాటించ కుండా గ్రూప్-1 పరీక్షను నిర్వహించిందనికాబట్టి పరీక్షనురద్దుచేసి తిరిగి నిర్వహించాలని హైకోర్టు డివిజన్ బెంచ్ తీర్పునిచ్చింది.

# విడి 'ఆకులు'!

ఎ.వి.వి ప్రసాద్

తమిళనాడు

కమలదళం నుంచి 'రెండాకులు' ఎందుకు విడిపోయాయి? తమిళనాటనే కాక, జాతీయస్థాయిలో కూడా చాలా ఆసక్తికలిగిస్తున్న ప్రశ్నఇది. రాష్ట్రంలో రెండాకులు (అన్నాడిఎంకె) ఎండిపోతున్నాయనేది వాస్తవం. ఎమ్జిఆర్, జయలలితల రాజకీయ వారసత్వాన్ని కొనసాగించే సమర్థ నాయకత్వం ఆ పార్టీలో కొరవడిందనడంలో సందేహం లేదు. ఏవిధంగా చూసినా డిఎంకె పార్టీ పరిస్థితి మళ్లీ ఉచ్ఛస్థితికి చేరింది. కరుణానిధి మరణానంతరం ఆ పార్టీ పని కూడా అయిపోతుందని చాలామంది భావించారు కానీ, స్టాలిన్ నాయకత్వంలో మళ్లీ పార్టీ పటిష్టంగా సాగుతూనే ఉంది. డిఎంకెలోనూ అంతఃకలహాలు తారస్థాయిలోనే ఉన్నాయి. కరుణానిధికి స్టాలిన్ ఓ కుమారుడే కాని ఒక్క కుమారుడు కాదు. ఎన్ని కుటుంబ కలహాలున్నా, పార్టీపై వాటి ప్రభావం పడకుండా 'ద్రవిడ కార్డు' బాగా ఉపయోగించుకొంటూ ప్రభుత్వాన్ని నడుపుతున్నారు స్టాలిన్.కానీ అన్నాడిఎంకెలో పరిస్థితి వేరు. జయలలిత మరణానంతరం గత ఏడేళ్లలో ఆపార్టీ మరింత దిగజారే పరిస్థితి ఏర్పడింది గాని, మెరుగుపడే సూచనలు కనిపించలేదు. ఎన్నో ఒడిదుడుకులకు గురవుతున్న సమయంలో జాతీయ ఫ్రంట్ అయిన ఎన్డీయె నుంచి బయటకు వస్తున్నట్లుగా గత సోమవారం (25 సెప్టెంబర్) అన్నాడిఎంకె ప్రకటించడం రాజకీయ వర్గాల్లో ఆశ్చర్యాన్ని కలిగించింది. ఆపార్టీలోఇద్దరు ముఖ్య నాయకులైన మాజీ సిఎంలు పళనిసామి, పన్నీర్ సెల్వంల మధ్య సయోధ్య లేనందువల్లే ఈ 'కుదుపు' వచ్చిందని కొందరు భావిస్తుంటే, బిజెపి నాయకత్వంలోని ఎన్డీయె కావాలనే అన్నాడిఎంకెను వదిలించుకొందని మరికొందరు భావిస్తున్నారు. ఆ కారణంగానే బిజెపి తమిళనాడుశాఖ అధ్యక్షుడుగా ఉన్న అణ్ణామలై తరచుగా పళనిసామితో కయ్యానికి కాలు దువ్వుతున్నాడనీ, బిజెపి అధిష్టానమే అతడిచేత ఆ పనిచేయిస్తున్నదనీ భావిస్తున్నారు. అన్నాడిఎంకెతో ఉంటే ఆ పార్టీ తిరోగమనమే తమకూ వర్తిస్తుందని భావించడం వల్లే బిజెపి ఇటువంటి వ్యూహం పన్ని ఉండవచ్చనీ, ఒకబలమైన రాజకీయ శక్తిగా ఎదిగే వ్యూహంలో భాగంగానే బిజెపి ఆపార్టీకి దూరం కావాలనుకున్నదనీ అనుకొంటున్నారు. రెండు నెలలక్రితం జులైలోఎన్డీయే మిత్రపక్షాలతో సమావేశమైనప్పుడు ఆ భేటీలో అన్నాడిఎంకె కూడా పాల్గొనడమేగాక, ప్రధాని మోడీపక్కనే పళనిసామి కూడా కూర్చున్నారు. ఆ దృశ్యం చూసిన వారికి, ఎన్డీయెలో అన్నాడిఎంకెకు ఉన్న ప్రాధాన్యమేమిటో తేలికగానే అర్థమైంది.బిజెపి అధిష్టానం అన్నాడిఎంకె పార్టీకి అగ్ర ప్రాధాన్యమివ్వడం వల్లనే పళనిసామి అలా ప్రధాని పక్కన కూర్చోగలిగారనే మెసేజ్ దానిని బట్టివచ్చింది.కానీ అంతలోనే ఏమయిందో ఏమో! ఎన్డీయే నుంచి బయటకు వస్తున్నట్లుగా అన్నాడిఎంకె ప్రకటించింది. భావసారూప్య పక్షాలతో తాము కొత్త కూటమిని ఏర్పాటు చేసి లోక్‌సభ ఎన్నికలకు వెళ్తామనీ,ఇక ఎన్డీయెతో తమకు పొత్తులేదనీ అన్నాడిఎంకె జనరల్ సెక్రటరీ కెపి మునుసామి ప్రకటించగానే పార్టీ కార్యకర్తలు టపాసులు పేల్చిసంబరాలు చేసుకొన్నారట. అంటే బిజెపితో అన్నాడిఎంకె సంబంధాలు అంతటి నిష్టస్థాయికి పడిపోయాయని అర్థమవుతుంది. అన్నాడిఎంకెలో శశికళ రగిల్చినచిచ్చు కూడా సామాన్యమైనదికాదు.ఆమెపై వచ్చిన అవినీతిఆరోపణలు, కొంతకాలం జైలుపాలవడం అన్నాడిఎంకెలో చాలా పరిణామాలకు దారితీసింది. తరువాత ఆమె బిజెపికి దగ్గరకావడంతో అప్పట్లోనే చాలామంది అనుమానించారు.ఏదో జర గబోతోందని,అప్పటినుంచే అంటే తొమ్మిది, పదినెలలుగాబిజెపి రాష్ట్ర అధ్యక్షుడు అణ్ణామలై ద్రవిడోద్యమ పితామహుడు అణ్ణాదురై, జయలలితను తీవ్రంగా విమర్శించడం మొదలుపెట్టాడనీ,అప్పటి నుంచి అణ్ణామలై, పళనిసామి మధ్యదూరం మొదలైందనీ, చివరికి అదే అన్నాడిఎంకె-ఎన్డీయే మధ్య విడాకులకు దారితీసిందనీ చెప్పవచ్చు. అన్నామలైని బిజెపి రాష్ట్ర అధ్యక్ష పదవి నుంచి తొలగించి మరొకరిని నియమించాలని పళనిసామి బాహాటంగానే డిమాండ్ చేశారు. దానిని బిజెపి నేతలువెంటనే తిరస్కరించారు.దానివల్ల కూడా విభేదాలు ముదిరాయి. బిజెపి-అన్నాడిఎంకె కటీఫ్ వల్ల ఉభయపార్టీల నేతలుకూడా సంతోషంగానే ఉన్నట్లు చెబుతున్నారు. నాలుగేళ్లుగా ఎన్డీయె కూటమిలో ఉన్నప్పటికీ,ఎన్నికల్లో అన్నాడిఎంకెకు ఎప్పుడూప్రయోజనం చేకూరలేదనీ, ఆ పొత్తు వల్ల బిజెపికి కూడా ఎలాంటి లాభం చేకూరలేదనీ గత ఎన్నికల ఫలితాలు చూస్తే అర్థమవుతుంది.జయలలిత కాలంలో 45శాతం ఉన్న ఓటువాటా తర్వాత గణనీయంగా పడిపోయింది. 2019 లోక్‌సభ,2021 అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి-అన్నాడిఎంకె కూటమి డిఎంకె చేతిలో చిత్తుగా ఓడిపోయింది. గత లోక్‌సభ ఎన్నికల్లో అన్నాడిఎంకె 37 సీట్లనుంచి ఒకస్థానానికి,అసెంబ్లీ ఎన్నికల్లో 136నుంచి 75 సీట్లకు దిగజారింది. బిజెపి కనీసం ఉనికినికూడా చాటుకోలేకపోయింది. ఇటువంటి ఎన్నికల రికార్డు ఉన్నప్పటికి, ఇటీవల అమిత్‌షా పళనిసామిని ఢిల్లీ పిలిపించుకొని తమకు కనీసం 50శాతం సీట్లు కావాలని అడిగారనీ, దానికి పళనిసామి అంగీకరించకపోవడం వల్లనే రెండు పార్టీలమధ్య పొత్తుకు విఘాతం కలిగిందని కూడా తెలుస్తోంది.ఎన్డీయె నుంచి అన్నాడిఎంకె బయటకు రావడంతో దక్షిణాది ఐదు రాష్ట్రాలలో బిజెపికి ఒక్క మిత్రపక్షం కూడా లేని పరిస్థితి ఏర్పడింది. కొద్దిరోజుల క్రితం కర్ణాటకకు చెందిన జెడిఎస్ ఎన్డీయె కూటమిలోకి వెళ్తున్నట్లు ప్రకటించింది కానీ,ఆ విషయంలో కూడా విభిన్నమైన ప్రకటనలు వినబడుతున్నాయి. ఎన్నికలు వచ్చేలోగా ఎవరు ఎటు మొగ్గినా, బిజెపికి మాత్రం ఆశాజనకమైన పరిస్థితులు లేవనే విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. కర్ణాటకలో అధికారం కోల్పోయిన తర్వాత బిజెపి పరిస్థితి దక్షిణాదిలో అగమ్యగోచరంగానే మారింది. పునర్వైభవానికి ఆ పార్టీ ఎలాంటి వ్యూహరచిస్తుందో చూడాలి. ●



రెండాకులు

# ఇమ్రాన్‌ను వెంటాడుతున్న 'ఉగ్ర'కేసుల చిట్టా!

గన్ని మోహన్


పాకిస్థాన్

దాయాది దేశంలో ప్రతీకార రాజకీయ కుట్రలు పెరుగుతున్నాయి. మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌పై జీవితకాలం వేటువేసేందుకు సంకీర్ణ కూటమి రాజకీయాలు ఉధృతం అవుతున్నాయి. ఇప్పటికే ప్రభుత్వహోదాలో వచ్చిన బహుమతుల కేసు ఆయన్ను వెంటాడుతోంది. అదేవిధంగా గత మేనెల 9వ తేదీ జరిగిన అల్లర్లకు సంబంధించిన కేసు ఇపుడు మళ్లీ తెరపైకి వచ్చింది. సుమారుగా దేశద్రోహం, ప్రభుత్వ రహస్యాలు లీక్‌చేయడం వంటి తీవ్రస్థాయి ఆరోపణలున్న కేసులతోసహా మొత్తం 180కిపైగా కేసులు మాజీ ప్రధాని ఇమ్రాన్‌ను వెంటాడుతున్నాయి. ప్రభుత్వ వ్యతిరేక నిరసన ప్రదర్శనలో ప్రస్తుతం పాకిస్థాన్‌లో ఉన్న మాజీ ప్రధాని ఇమ్రాన్ ఆయన పార్టీ పిటిఐకి చెందిన పలువురు నాయకులు ప్రత్యక్షంగా పాల్గొన్నారని ఒక కేసు ఇపుడు తెరపైకి తెచ్చారు. అవినీతికి కేసులో ఇప్పటికే ఖాన్ అరెస్టు అయిన తర్వాత పంజాబ్‌ప్రాదేశికంలో జరిగిన హింసాకాండపై దర్యాప్తుచేసేందుకు సంయుక్త విచారణ టీమ్ ఏర్పాటుచేసారు. ఆపరేషన్స్ డిఐజి ఇమ్రాన్ కిశ్వర్ ఆధ్వర్యంలో ఈ విచారణలో వందలాదిమంది కార్మికులపై ఛార్జిషీట్లు కూడా దాఖలుపరిచారు. ఉగ్రవాదనిరోధక చట్టంపరిధిలో వీరందరిపైనా కేసులు నమోదుచేయడంతో ఇపుడు ఒక కేసునుంచి బయటకు వస్తే మరో కేసు ఇమ్రాన్‌ను వెంటాడుతోందని స్పష్టం అవుతోంది. ఇమ్రాన్‌తోపాటు 900 మందికిపైగా ఆయన పిటిఐ పార్టీ నాయకులు ఈ నిరసనర్యాలీలో హింసాత్మక చర్యలకు పాల్పడ్డారని అభియోగాలు నమోదయ్యాయి. 400కిపైగా విడియోలును సాక్ష్యంగా చూపిస్తున్నారు. అలాగే ఉద్రేకపూరితంగా పిటిఐ ఛైర్మన్ చేసిన ప్రసంగాలను కూడా ఈ నివేదికలో పొందుపరిచారు. పార్టీ కార్యకర్తలు మిలిటరీ స్థావరాలు, కంటోన్మెంట్ ప్రాంతంలోని రక్షణరంగ స్థావరాలపైనా దాడులకు దిగడం వెనుక వ్యూహాత్మక కుట్ర ఉందని, అందుకు పార్టీ అధినేత ఇమ్రాన్ ప్రధాన సూత్రధారి అని తేల్చారు. లాహోర్ కార్ప్స్ కమాండర్ నివాసం జిన్నాహౌస్, అస్కరీ టవర్, షాద్‌మాన్ పోలీస్‌స్టేషన్ మరికొన్ని మిలిటరీ స్థావరాలపై దాడులుచేసారు. ఉగ్రవాద నిరోధక చట్టంపరిదిలో మొత్తం 14 కేసులునమోదయ్యాయి. వాటిలో 12 కేసుల్లోనే ఇమ్రాన్ ఆయన పార్టీకీలక నాయకులు ప్రత్యక్షంగా పాల్గొన్నారని తేలింది.ఇమ్రాన్ సన్నిహితులపైనే ఎక్కువ కేసులున్నాయి.వీటన్నింటినీ పరిశీలిస్తే రాజకీయంగా ఇక ఇమ్రాన్ భవిష్యత్తు పూర్తి అంధకారంలోని నెట్టివేయబడుతోందని తెలుస్తోంది. డిజిటల్ సాక్ష్యాలతోపాటు మౌఖిక సందేశాలున్న రికార్డులను ఈ సిట్‌బృందం ఉగ్రవాద కేసుల విచారణ కోర్టుకుఅందచేసింది. కేంద్ర, ప్రాదేశిక,స్థానికనాయకత్వాల అండతో ఇమ్రాన్‌ఖాన్ ఈ హింసనుప్రేరేపించారని, పౌరయుద్ధంవైపు పాకిస్థాన్‌ను తీసుకువెళ్లేవిధంగా ఇమ్రాన్ కుట్రలుచేసారని జెఐటి(జిట్) నివేదికలో వివరించింది. బోగస్, స్వీయసృష్టి చేసిన కథనాలను విస్తృత వ్యాప్తిచేయడంద్వారా ప్రజలను రెచ్చగొట్టిమిలిటరీ స్థావరాలపైదాడులు చేయించారని ఆరోపించారు.పారామిలిటరీ రేంజర్స్ గత మేనెల 9వతేదీ ఇమ్రాన్‌ను అరెస్టుచేయడంతోనే ఈ భారీ ఎత్తున హింస ప్రజ్వరిల్లింది. డజన్లకొద్దీ మిలిటరీ భవనాలు, ప్రభుత్వ భవనాలు విధ్వంసానికి గురయ్యాయి. రావల్పిండిలోని ఆర్మీకేంద్ర కార్యాలయం కూడా ఈదాడులకు గురైంది. ఫైసలాబాద్‌లోని నిఘా విభాగం కేంద్రక ఆర్యాలయం ఐఎస్ఐభవన్‌కూడా ఉంది. ఈదాడులు, నిరసనలకు సంబంధించి పోలీసులు పదివేలమందికిపైగా కార్యకర్తలను అరెస్టులు చేసారు.వీరిలో వందమందిపై ఆర్మీచట్టంప్రయోగించారు.దాడులకు సూత్రధారి తానే అని జిట్‌అభియోగాలు నమోదుచేయడంపై ఇమ్రాన్ తీవ్రంగా వ్యతిరేకించారు. గతఏడాది ఏప్రిల్‌వరకూ ప్రధాన మంత్రిగా కొనసాగిన ఇమ్రాన్‌ఖాన్‌పై ప్రస్తుత సంకీర్ణప్రభుత్వం 180కేసుల వరకూ నమోదుచేసింది. వాటిలో ఎక్కువభాగం మే 9వ తేదీ సంఘటనలకు సంబంధించినవే ఉన్నాయి. తోషాఖానా కేసులో ఇస్లా మాబాద్ హైకోర్టు దోషిగా తేలినతర్వాత ఆగస్టునుంచి నిర్బంధంలో ఉన్న ఇమ్రాన్‌ఖాన్‌కు విధించిన జైలుశిక్షను తాత్కాలికంగా నిలిపివేసింది. దీనితో ఆయనకు ఉపశమనం లభించినా సైఫర్‌కేసుకు సంబంధించి ఖాన్ ప్రస్తుతం ఆదియాలా జైలులో శిక్ష అనుభవిస్తున్నాడు.మొత్తంకేసులన్నీ విచారణకువస్తే ఇమ్రాన్ జీవితకాలంమొత్తం కోర్టుకేసులతోనే నడిచిపోతుంది. పైగా ఎక్కువశాతం అవినీతికి సంబంధించిన కేసులే ఉన్నాయి.దీనితో ఇమ్రాన్‌రాజకీయ భవిష్యత్తు మొత్తం పూర్తిగా విచ్ఛిన్నంచేసినట్లవుతుంది. ప్రస్తుత సంకీర్ణంలోని ప్రధాన పార్టీలు ఇమ్రాన్ రాజకీయ ప్రతిబంధకాలుగా ఉన్నవికూడా రెండేరెండు అని చెప్పాలి. ఒక మాజీప్రధాని నవాజ్‌షరీఫ్ పార్టీ అయితే మాజీ ప్రధాని బేనజీర్‌భుట్టో స్థాపించిన పీపుల్స్ పార్టీ కూడా మరోటి. ఈ రెండింటినుంచే ఎప్పుడూ ఇమ్రాన్ రాజకీయప్రతికూలతలు, సవాళ్లను ఎదుర్కొన్నారు. ఎందుకంటే ఆరెండు పార్టీలనేతలను కూడా ప్రస్తుతం ఇమ్రాన్‌పై నమోదుచేసిన తరహాలోనే కేసులు నమోదై ఎన్నికల్లో పోటీకిఅనర్హత వేటుతోపాటు జీవితకాల శిక్షలు వంటివి వేసేంతవరకూ రాజకీయవ్యూహాలునడిపించారన్నది నిర్వివాదాంశం. గతప్రభుత్వాధినేతలపై మిలిటరీ వత్తాసుతో నడిపించిన వేధిం పులే ఇపుడు ఇమ్రాన్‌కు ప్రతిబంధకంగా మారాయి. నవాజ్‌షరీఫ్ సోదరుడు ప్రస్తుతప్రధాని షెహబాజ్‌షరీఫ్ తన సోదరుడినిఇప్పటికే లండన్‌నుంచి పాక్‌కురప్పించేవ్యూహాలు అమలుచేస్తున్నారు. అంతకంటే ముఖ్యంగా రాజకీయంగా తనకు ఎదురేలేదని నిరూ పించుకునేదిశగా ఈరెండు పార్టీలుఉమ్మడి కార్యాచరణను అమలుచేస్తున్నాయనడానికి ప్రస్తుతం ఇమ్రాన్‌ను వెంటాడుతున్న కేసులే నిదర్శనం అనిచెప్పాల్సిందే. ఈ కేసులవిచారణ పూర్తయితేనేకానీ ఇమ్రాన్ భవిష్యత్తుపై కమ్ముకున్న నీలినీడలు తొలగిపోవన్నది జగమెరిగిన సత్యం. ●



ఇమ్రాన్‌ఖాన్

# జీవితానుభవాలసారం వృద్ధతరం



సుంకవల్లి సత్తిరాజు

నడుస్తున్న చరిత్రలో వృద్ధాప్యానిది ఒక విషాద గేయం. ఒకప్పుడు వృద్ధాప్యానికి ఒక గౌరవం ఉండేది. ప్రస్తుత పరిస్థితులు ఇందుకు విరుద్ధంగా ఉన్నాయి. వృద్ధాప్యం అంటే నెరిసిన జుట్టు, ముడతలుపడిన శరీరంకాదు. వృద్ధాప్యమంటే ఒక సుదీర్ఘ అనుభవాల సౌధం. అలాంటి అనుభవాల సౌధాన్ని కడదాకా పదిలంగా కాపాడుకోవడం కనీస మానవత్వం. ఎన్నో ఆశలతో, ఆకాంక్షలతో కని పెంచి, పెద్ద చేసిన పెద్దరికం నేటి ఆధునికంలో అగచాట్లు పడుతున్నది. నడక నేర్పిన నాటితరం నడత చెడిన నేటితరం చేతిలో వంచనకు గురై అలమటిస్తున్నది. తపించిన మనసు, శ్రమించిన కాయం కొరగానిదై కాలగర్భంలో కలిసే జీవన సంధ్యా సమయంలో ప్రశాంతతకు నోచుకోక, మనశ్శాంతికరవై ఆవేదనతో కృంగి, అరణ్యరోదనతో అస్తమించడం అత్యంత ఘోరం. బాధల బరువులను మోసి, కష్టాల సంద్రాన్ని కన్నీళ్లతో ఎదురీది, బాధ్యతలతో నిండిన జీవన వేదంలో తుది దశ దుర్భరంగా సాగడం, నిరాశా నిస్పృహలతో అంతిమశ్వాస వదిలే ఆఖరి ఘడియల్లో సైతం అక్కరకు రాని వారికోసం ఎదురు చూపులు చూసి, హృదయం చెమర్చి, అనాథల్లా అస్తమించడం నేటి మన సమాజంలో చోటు చేసుకుంటున్న వికృత పరిణామాలకు అద్దంపడుతున్నది. స్వేదంతో తనువంతా తడిసి, రక్తమాంసాలనే మూలధనంగా వెచ్చించి, ఎముకల గూడైనా చలించక తపించి, కూటికోసం, గూటి కోసం, బిడ్డల అవసరాల కోసం అహరహం శ్రమించిన త్యాగమూర్తులను ఆదుకునే దిక్కులేక వృద్ధాప్యంలో అస్థిపంజరాల్లా, జీవచ్ఛవల్లా కొట్టుమిట్టాడుతున్నారు. గుక్కెడు గంజికోసం పోరాడుతున్నారు. కొంత మంది గత్యంతరం లేని పరిస్థితుల్లో వృద్ధాశ్రమాలను ఆశ్రయిస్తున్నారు. పిడికిలంత గుండెకు చిటికెడంత ఆత్మీయస్పర్శ కోసం అలమటిస్తున్నారు. అయినా అది నిరాశగానే మిగిలిపోతున్నది.కలలో సైతం దొరకని అప్యాయత కోసం ఇలలోపడే తాపత్రయం వర్ణనాతీతంగా ఉంటున్నది. బతుకుబండిని లాగి, అలసి సొలసి తనకంటూ ఏమీ మిగుల్చుకోక, ఉన్నదంతా ఊడ్చిపెట్టి, అయోమయంగా దిక్కులు చూస్తే జాలిపడే వారెవ్వరు? ఆదుకునే వారెవ్వరు?నిరాదరణతో పగిలిన అద్దం లాంటి హృదయంలో గతకాలపు జ్ఞాపకాల ప్రతిబింబాలు గుండెను పిండేస్తుంటే ఇది మానవత్వానికే మాయనిమచ్చ. దయాదాక్షిణ్యాలు కరవైన వర్త మానంలో వృద్ధుల కన్నీటి గాథలు చరిత్రకు బరవైన అధ్యాయాలుగా మిగిలిపోతున్నాయి. శిథిలమైన శరీరంతో జవసత్వాలుడిగి, కర్రబోటుతో వృద్ధాప్యపు బోటు నీడ్చే జన్మప్రదాతలకు జానెడు నెలవే కరవైపోతున్నది. వృద్ధాప్యమే బరువైపోతున్నది. తుదిదశ లో గుండె నిబ్బరమే కోల్పోయి. గుండె ఆగిపోయే పరిస్థితులు దాపురిస్తున్నాయి. గుండెల్లో పెట్టుకుని పెంచిన బిడ్డలు పెరిగి పెద్దవారై, గుండెలపై తన్నుతుంటే వృద్ధాప్యం ఈసురోమని ఏడుస్తున్న నేపథ్యంలో మనసులేని మనుషులలోకం మారాలని ఆశించడం కూడా అత్యాశే కాగలదు. మారుతున్న కాలంలో కరుణ కరవై,కష్టాలే శరణ్యమని శాసిస్తే ఆ శాసనమే వృద్ధులపాలిట శిలాశాసనంలా మారింది. కలలన్నీ కన్నీరై, కనుల వెంట ధారలా ప్రవహిస్తుంటే కనికరం లేని వర్తమానం కళ్లప్పగించి చూస్తుంటే, వయోభారం వెంటాడి, వేధిస్తే గతకాలపు కష్టమంతా గతించిన చరిత్రలా పునరావలోకానికి కాని పట్టెడు మెతుకులకు కొరగాకుండాపోతున్నది. ప్రత్యక్ష నరకంచూపిస్తున్న ఆధునిక నాగరికత్వంలో వృద్ధుల ఆవేదనలు అరణ్యరోదనలా మారుతున్నాయి. జీవితపు చివరి మజిలీ వృద్ధాప్యం. ఎన్నో కష్టాల కడగండ్లను అధిగమించి ఎన్నో బాధ్యతలు నెరవేర్చి, తమ సంతానాన్ని ఉన్నత స్థితికి తెచ్చి, అలసిసొలసి ఆఖరి మజిలీ చేరుకున్న తరుణంలో తమ సంతానానికి బరువై ఆలనా,పాలనా కరవై ఆదరణ పూజ్యమై జీవశ్చవల్లా అంతిమశ్వాస కోసంఎదురుచూస్తున్న వృద్ధతరం అంతులేని వెతలు చెప్పనలవి కాదు. ఇది పూర్వజన్మ ఫలమో, ఈ జన్మ కర్మమో అనుకోవడం పొరపాటు. కరెన్సీకట్టలకు దాసోహమై, నైతిక విలువలు విసర్జించి నయవంచన చేసి, వృద్ధులను, అనాథలుగా వదిలేస్తున్న నేటి సమాజంలోని ఘోరకృత్యాలకు



మరో కోణం వంచింపబడుతున్న వృద్ధాప్యం. అకారణ మృత్యువు దాపురించి, అర్థాంతరంగా తనువు చాలించకపోతే తప్ప జన్మించిన ప్రతి ఒక్కరూ వృద్ధాప్యమనే జీవిత చివరి దశను స్పృశించక తప్పదు. ఉడుకు రక్తంతో మిడిసిపడుతూ, యవ్వనంలో గర్వంతో ఎగసిపడే వారంతా ఏదో ఒకనాటికి వృద్ధాప్యపు అంచుకు చేరక తప్పదు. గర్వభంగం పొందక తప్పదు. అయితే భావిగతులను ఊహించక ఇదే శాశ్వతమని భ్రమించి, కనిపెంచిన తల్లిదండ్రులను ఈసడించుకుని, వృద్ధాప్యంలో వారిని నడిరోడ్లపై గెంటడం, వృద్ధాశ్రమాలకు అంకితమవ్వడం నడుస్తున్న చరిత్రలోమరో అమానవీయ అధ్యాయానికి శ్రీకారం పలకడమే కాగలదు. పెంపుడు కుక్కలకిచ్చే ప్రాధాన్యత కని పెంచిన తల్లిదండ్రులకు లేకపోవడం అత్యంత దారుణమైన మానసిక దారిద్ర్యం నుంచి పుట్టిన రుగ్మతగా భావించకతప్పదు. ఆకలితో అలమటిస్తున్న వృద్ధులకు ఈసడింపులతో ఎంగిలి మెతుకులు వేస్తూ తిట్ల దండకంతో నిత్య నరకాన్ని చవిచూపిస్తున్న నేటితరం ధోరణి అత్యంత జుగుప్సాకరం. అయితే ఈ విశ్లేషణ కేవలం తల్లిదండ్రులను పట్టించుకోని వారికి మాత్రమే వర్తిస్తుంది. వృద్ధతరాన్ని నిర్లక్ష్యంచేస్తూ, మానవత్వాన్ని సిగ్గుపడేలా చేస్తున్న అమానుషత్వం పోవాలి. మానవత్వం వెల్లివిరియాలి.వృద్ధులను గౌరవభావంతో చూడాలి. వృద్ధ అనుభవ సారాంశాన్ని అనుభవ రాహిత్యంతో తృణీకరిస్తున్న వర్తమాన అనాగరిక, అనైతిక పోకడలను అరికట్టాలి. వృద్ధుల సంక్షేమంకోసం వారుపడుతున్న బాధలను గుర్తించిన ఐక్యరాజ్యసమితి వృద్ధులను గౌరవించే లక్ష్యంతో ప్రతియేటా అక్టోబర్ 1వ తేదీన అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవంగా పాటిస్తున్నది. సంవత్సరంలో ఒక రోజు లాంఛనంగా వృద్ధులను కృత్రిమంగా గౌరవించే సంస్కృతి మారాలి. వృద్ధులను గౌరవించాలనే నిజమైన ఆలోచన హృదయం నుండి పెల్లుబికాలి. వృద్ధులు అనుభవాలకు గుర్తులు.వృద్ధులు రేపటి చరిత్రకు నేటి సజీవ సాక్ష్యాలు.జీవిత సారాంశాన్ని ఒడిసి పట్టుకుని, భావి తరాలకు వారసత్వ సంపదగా మిగిలే వృద్ధుల సుదీర్ఘ జీవిత అనుభవ సారాంశం వెలకట్టలేనిది.ఎలా జీవించాలో, ఎలా జీవిస్తే ఈ సమాజం హర్షిస్తుందో తెలియచెప్పే వృద్ధతరం పెద్దరికానికి ప్రతిరూపం.అలాంటి పెద్దలను అవసాన దశలో వదిలించుకోవడానికి ప్రయత్నించడం అత్యంత అమానుషం. భారతదేశంలో 2021లో జరగవలసిన జనగణన జరగలేదు. కాబట్టి వృద్ధుల గురించిన గణాంకాల్లో స్పష్టత లేదు. అయితే యునైటెడ్ నేషన్స్ పాపులేషన్ ఫండ్, ఇంటర్నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పాపులేషన్ సైన్సెస్ నివేదిక ప్రకారం భారతదేశంలో 60 సంవత్సరాలు దాటిన వృద్ధుల సంఖ్య సుమారు 14కోట్లు.వృద్ధులసంఖ్యమొత్తం జనాభాలో 10.5 శాతం. 2050 నాటికి వృద్ధుల జనాభా 34 కోట్లకు చేరుతుందని అంచనా. వృద్ధులనుభారంగా భావించి వదిలేస్తున్న వర్తమాన పరిస్థితుల నేపథ్యంలో ఇంతమంది వృద్ధుల అవసరాలను వృద్ధాశ్రమాలు ఎలాతీర్చగలవు. ప్రస్తుతం భారత దేశంలో ఆరువేలకుపైగా వృద్ధాశ్రమాలున్నాయి. భారతదేశంలోనే కాకుండా ఇతర దేశాల్లో కూడా వృద్ధులు పడుతున్న కష్టాలు బాధాకరంగా ఉంటున్నాయి. మనదేశంలో గతంలో పెద్దలను గౌరవించి, అవసానదశలో వారిని కంటికి రెప్పలా కాపాడుకునే సంస్కృతి ఉండేది.అయితే ప్రపంచవ్యాప్తంగా చోటు చేసుకుంటున్న పరిణామాలు భారతదేశాన్ని కూడా ప్రభావితం చేస్తున్నాయి. తల్లిదండ్రులు చిన్న వయసులోనే తమ పిల్లలను ఇంటి వాతావరణానికి దూరంగా పెంచుతున్నారు.అప్యాయతలకు దూరంగా పెరిగిన పిల్లలకు తల్లిదండ్రులు పరాయివారుగా అగుపిస్తున్నారు. చదువులు పూర్తయ్యాక ఉద్యోగాలపేరుతో ఎక్కడో స్థిరపడిపోయి, తల్లిదండ్రులను పట్టించుకోవడం లేదు. పెళ్లిళ్లయ్యాక ప్రైవసీ పేరుతో వేరుకాపురాలు పెట్టి, అవసాన దశలో అగచాట్లుపడుతున్న పెద్దల ఆలనాపాలనా గాలికి వదిలేస్తున్నారు.ఇలాంటి పరిస్థితులు ఎందుకు ఏర్పడుతున్నాయి? తప్పెవరిది? శిక్ష ఎవరికి? దీనిపై క్లుప్తమైన విశ్లేషణ జరగాలి. గతంలో భారతీయ సమాజంలో ఉమ్మడి కుటుంబ వ్యవస్థ మనుగడలో ఉండేది. కుటుంబంలో ఎలాంటి సమస్యఎదురైనా ఆ కుటుంబంలోని పెద్దలు ఆ సమస్యను సామరస్యంగా పరిష్కరించేవారు.నాటి పెద్దలమాటనుగౌరవించడంవలన ఎలాంటి సమస్యలు లేని ప్రశాంతమైన వాతావరణం నెలకొని ఉండేది.రానురాను నేటిసమాజంలో వేగవంతమైన మార్పులు సంతరించుకుంటున్నాయి.వృద్ధులను బరువుగా కాకుండా బాధ్యతగా భావించాలి.కనిపెంచిన వారిని కడదశలో కష్టాలపాలు చేసే కఠినత్వం విడనాడాలి.చదువులు సంస్కారాన్నినేర్పాలి.వృద్ధాప్యంలో వదిలేసే విలువలు లేని వ్యక్తులను సంస్కరించాలి. ●

# ఏఎన్‌యుని సందర్శించిన క్సైబియా సాఫ్ట్‌వేర్ కంపెనీ బృందం

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,సెప్టెంబరు30, ప్రభాతవార్త: వర్సిటీలోని సైన్స్ కళాశాలలోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగాన్ని హైద్రాబాద్‌లోని ప్రముఖ సాఫ్ట్‌వేర్ కంపెనీగా పేరొందిన క్సైబియా వర్సిటీ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ కోర్సుతో ఉన్న ఎంఓయులో భాగంగా శనివారం కంపెనీ ప్రతినిధుల బృందం సందర్శించింది. క్సైబియా సాఫ్ట్‌వేర్ కంపెనీకి నెదర్లాండ్స్‌లోని జిపిసి బిజినెస్ సొల్యూషన్స్ సంస్థ సహకారంతో పలు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా వర్సిటీ విద్యార్థులకు మైక్రోసాఫ్ట్ డైనమిక్స్ పై కొద్ది రోజులుగా శిక్షణ ఇస్తుంది. శనివారం శిక్షణా కార్యక్రమం ముగింపు సందర్భంగా కంపెనీ ప్రతినిధుల బృందం



విద్యార్థులతో ముచ్చటించారు. ఈ బృందంలో నెదర్లాండ్స్‌కి చెందిన ఆర్జన్ డేనియల్స్, జిపిసి బిజినెస్ సొల్యూషన్స్ ప్రాజెక్ట్ మేనేజర్ కిరణ్, క్సైబియా కంపెనీ వైస్ ప్రెసిడెంట్ సంజయ్‌లో శిక్షణ తీసుకున్న విద్యార్థులతో మాట్లాడుతూ కంప్యూటర్ రంగంలో వస్తున్న నూతన మార్పులకు అనుగుణంగా విద్యార్థులు నైపుణ్యాలు పెంచుకోవాలని సూచించారు. శిక్షణను విజయవంతంగా పూర్తిచేసుకున్న వారికి తమకు చెందిన రెండు కంపెనీలలో ఉద్యోగాలు వస్తాయని వెల్లడించారు. అనంతరం ఈ బృందం వీసి ప్రొఫెసర్ పి.రాజశేఖర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. క్సైబియా కంపెనీ అభివృద్ధికి వీసికి వివరించారు. వీసి రాజశేఖర్ క్సైబియా ప్రతినిధుల బృందాన్ని సన్మానించారు. ఈ సందర్భంలో రెక్టార్ ఆచార్య పి.వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ, సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడ వార్త

# ఆడిటోరియంకు మరో ద్వారం

**మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్**

విజయవాడ కార్పొరేషన్,సెప్టెంబరు 30,ప్రభాతవార్త: ఆడిటోరియంకు మరో ద్వారాన్ని ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పేర్కొన్నారు. అభివృద్ధి చెందుతున్న సింగ్‌నగర్ ఎక్సెల్ ప్లాంట్ లోని ఇన్ఫర్మేషన్ పార్కును ఆయన శనివారం పరిశీలించి ప్లాంటు నందు ఆధునీకరణ పనులను పరిశీలించి, అక్కడ జరుగుతున్న పనులను త్వరగా పూర్తి చేయాలని



అధికారులను ఆదేశించారు. పార్కులోఓ ఏర్పాటు చేసిన ఆడిటోరియంను పరిశీలించి,ఆడిటోరియం లోపలకు వెళ్ళడానికి,రావడానికి ఒకే ద్వారం ఉండటం గమనించి, దాని వలన ఇబ్బంది కల్గుతుందని ఇంకో ద్వారాన్ని ఏర్పాటు చేయాలని,పార్కులో ఏర్పాటు చేసిన గ్రీనరీని ఎప్పుడు వాడే గ్రీనరీ కాకుండా హెర్బల్,జోడైక్ గార్డెన్‌కు సంబంధించిన గ్రీనరీని పెట్టాలని,గాజిబో ద్వారా ఏర్పాటు చేస్తున్న హట్‌ను మామూలు బ్రిక్స్‌తో కాకుండా ప్లాస్టిక్ పెట్ బాటిల్స్‌తో బ్రిక్స్ ఏర్పాటు చేసి వాటితో నిర్మించాలని అధికారులను ఆదేశించారు. ఈ పార్కులో హోం కంపోస్టింగ్ విధానాన్ని ప్రత్యేకంగా చూడటానికి చూసి నేర్చుకునే విధంగా ఉండేటట్లు ఏర్పాటు చేయాలన్నారు. నగర వాసులకు అభివృద్ధితో పాటు ఆహ్లాదకర వాతావరణాన్ని అందించేందుకు విఎంసి ప్రణాళికాబద్ధంగా పార్కులను అభివృద్ధి చేస్తోందని,శివారు ప్రాంత వాసులకు అందుబాటులో అజిత్‌సింగ్ నగర్ ఎక్సెల్ ప్లాంట్ లోని ఇన్ఫర్మేషన్ పార్కు,ఐకానిక్ పార్కు,విఎంసి అభివృద్ధి చేస్తోందని వీటిలో ఐకానిక్ ప్లాజా పార్కుల్లో ఓపెన్ జిమ్,బ్యాట్మింటన్,ఫాస్ట్ ట్రాక్‌లను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ ఇన్ఫర్మేషన్ పార్కు పారిశుద్ధ్య కార్మికులకు అంకితం చేసే విధంగా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఇన్ఫర్మేషన్ పార్కు ముఖ్య ఉద్దేశ్యం ఎక్సెల్ ప్లాంట్‌లో ఫ్లవర్ వేస్ట్ మేనేజ్‌మెంట్,విండో కంపోస్టింగ్,వర్మి కంపోస్ట్ ప్లాంట్,బయో మిథనేషన్ ప్లాంట్,ట్రీ వేస్ట్ ప్రాసెసింగ్ యూనిట్,టౌన్ ప్లానింగ్ సెక్షన్ స్క్రాప్,స్క్రాప్ ప్లేసింగ్ యూనిట్‌ల గురించి త్రీడి పద్దతిలో ప్రత్యేకంగా విద్యార్థులకు పిల్లలకు,ప్రజలందరికీ సమాచారాన్ని చూపించడానికి ఏర్పాటు చేయబడుతుందన్నారు. పార్కు ఆవరణలో జరుగుతున్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంలో ప్లాంట్ ఆవరణలో ఆహ్లాదకరంగా ఇండస్ట్రియల్ వాతావరణం కల్గి ఉండే విధంగా పూర్తి స్థాయిలో పచ్చదనం పెంపొందించే విధంగా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని ఉద్యానవన శాఖాధికారులకు ఆయన సూచించారు. ఈ పర్యటనలో అదనపు కమీషనర్ (ప్రాజెక్ట్స్)కెవి సత్యవతి,ఎఇ ఏఎస్ఎన్ ప్రసాద్,ఏడిహెచ్ శ్రీనివాస్,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సత్యన్నారాయణ,శానిటరీ ఇనస్పెక్టర్లు,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# జీవనశైలి మార్పులతో గుండె సంబంధిత వ్యాధులను నివారించవచ్చు

గుంటూరు కల్చరల్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త : జీవనశైలి మార్పులతో గుండె సంబంధిత వ్యాదులను నివారించవచ్చని,సరైన ఆహారం,సరైననిద్ర ఒత్తిడికి దూరంగా ఉండటం గుండెను ఆరోగ్యకరమైన స్థితిలో ఉంచడానికి ఉత్తమ మార్గమని అవగాహన సంస్థ ఆధ్వర్యంలో వరల్డ్ హార్ట్ డే సందర్భంగా జరిగిన సభలో ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ కారుమూరి శ్రీనివాసరెడ్డి అన్నారు.కొత్తపేట లోని కారుమూరి హస్పటల్ ఆవరణలో అవగాహన సంస్థ సభ్యుల కోసం ఉచిత గుండె జబ్బుల పరీక్షల శిబిరాన్ని డాక్టర్ శ్రీనివాసరెడ్డి ప్రారంభించి గుండె ఆరోగ్యంపై మాట్లాడారు.టుబాకో ఆల్కాహాల్,గంజాయి లాంటి చెడుఅలవాట్లకు దూరంగి ఉండి శారీరక శ్రమ,వ్యాయామాలతో పాటు మానసిక ప్రశాంతతతో ఉంటే గుండెజబ్బులకు దూరంగా ఉండవచ్చన్నారు.కార్డియాలజిస్టు వాసుబాబు మాట్లాడుతూ నేటి యువత చిన్నవయసు లోనే గురికావడం ఆవేదనకు గురిచేస్తుందని ఆహార,వ్యవహారాల్లో చోటుచేసుకుంటున్న మార్పులే గుండెజబ్బులు పెరగడానికి కారణమన్నారు.

# ఆది శంకరాచార్య విగ్రహావిష్కరణ ఆధ్యాత్మిక దివ్యానుభూతి

## --లలితా పీఠాధిపతి సుబ్రహ్మణ్య శర్మాజీ

గుంటూరు కల్చరల్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త : జగద్గురువు "ఆదిశంకరాచార్య"విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొనడం మధురమైన ఆధ్యాత్మిక దివ్యానుభూతిని కలిగించిందని లలితా పీఠాధిపతి శ్రీవిద్యోపాసకులు సుబ్రహ్మణ్య శర్మాజీ తెలిపారు.మధ్యప్రదేశ్‌లోని జ్యోతిర్లింగ క్షేత్రం ఓంకారేశ్వర్‌లో ఆదిశంకరాచార్యుల విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఆహ్వానం మేరకు గుంటూరు చౌడవరం లోని లలితాపీఠ వ్యవస్థాపకులు శ్రీ మేళ్ళచెరువు సుబ్రహ్మణ్య శర్మ (శర్మాజీ) పాల్గొన్నారు.ఈ నేపథ్యంలో శనివారం లలితా పీఠంలో జరిగిన పాత్రికేయ సమావేశంలో సుబ్రహ్మణ్య శర్మాజీ మాట్లాడుతూ మాంధాత పర్వతంపై ఏర్పాటుచేసిన



ఆదిశంకరాచార్యుల 108అడుగుల విగ్రహావిష్కరణ కు భారతదేశంలో 108మంది శ్రీవిద్యోపాసకులని ఆహ్వానించారని తెలిపారు.ధర్మస్థాపన,అద్వైత వేదాంత వ్యాప్తికి 1200ఏళ్ళ క్రితమే శంకర భగవత్పాదులు దేశం నలుమూలలా పర్యటించి అద్వైత ప్రాముఖ్యత చాటి చెప్పిన మహనీయుడన్నారు.కేరళలోని కాలడిలో జన్మించిన ఆది శంకరాచార్యుల వారు నర్మదా,కావేరి నదుల సంగమ స్థానంలోని ఓంకారేశ్వరంలో ఉన్న "మందాత పర్వతం"పై ఆదిశంకరుల వారు బాల్యంలో తపస్సు ఆచరించరించి జ్ఞానసిద్ది పొందారని వెల్లడించారు.దేశవ్యాప్తంగా పర్యటించి వైధిక ధర్మ వ్యాప్తికి అవిరళ కృషి చేశారన్నారు.అక్కడ నుంచే బాలశంకులు సనాతన హిందూ ధర్మవ్యాప్తికి భారత యాత్ర ప్రారంభించారని తెలిపారు.అక్కడే ఆయన విగ్రహాన్ని ప్రతిష్టించడం ఎంతో ప్రశంసించదగ్గ విషయమన్నారు.విగ్రహావిష్కణ అనంతరం ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ దంపతులను మంగళ శాసనములతో వేదాశీర్వచనలు అందించినట్లు లలితా పీఠాధిపతి శర్మాజి వెల్లడించారు.ఈ సమావేశంలో లలితా పీఠ శిష్యబృంద సభ్యులు పాల్గొన్నారు.

# ఇంటింటికీ స్పెషలిస్ట్ వైద్యులను పంపించిన ఘనత జగన్‌దే

ఎ కొండూరు, సెప్టెంబరు 30, ప్రభాతవార్త : ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు మండలం రేపూడి గ్రామంలో సర్పంచ్ వజ్రాల సత్యవేణి బ్రహ్మానందరెడ్డిల ఆధ్వర్యంలో సచివాలయం వద్ద శనివారం ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్యసురక్ష వైద్య శిబిరాన్ని తిరువూరు ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి చీఫ్‌గెస్ట్‌గా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రక్షణనిధి మాట్లాడుతూ నాడు దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టి పేద ప్రజలకు దేవుడయ్యారని, నేడు సిఎం జగనన్న భారతదేశంలో ఏ రాష్ట్రంలోని జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని మన రాష్ట్రంలో ప్రవేశపెట్టి వైద్యరంగంలో కోట్లాది రూపాయలు ఖర్చుచేస్తూ ఇంటింటికి స్పెషలిస్ట్ డాక్టర్లను పంపి వైద్య చికిత్సలు అందిస్తున్న ఘనత సిఎం జగనన్నకే దక్కిందని ఎమ్మెల్యే రక్షణనిధి తెలిపారు. మండల తహశీల్దార్ చాట్ల వెంకటేశ్వర్లు ఎంపిడివో కెఎస్ రవికాంత్ ఈవోపిఆర్‌డి



శ్రీకృష్ణ పరమాత్మ, మండల హెచ్‌సి డాక్టర్ వి స్వాతి, డాక్టర్ పవన్‌తేజ సూపర్‌వైజర్ ఎం బాలమురళీకృష్ణ గైనకాలజిస్ట్ డాక్టర్ సంజన, జనరల్ మెడిసిన్ డాక్టర్ రుక్సానా, పిల్లల వ్యాధి నిపుణులు డాక్టర్ జావేద్, కంటి వైద్య నిపుణుడు డాక్టర్ సాదిఖ్, మెడికల్ ఆఫీసర్ (తిరువూరు) డాక్టర్ భానుమనోజ్ పాల్గొని సుమారు 500 మంది వివిధ రకాల రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి నెలకు సరిపడ మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఎంపిపి కాలసాని నాగలక్ష్మి, చెన్నారావు (రాడ్), జడ్పీటిసి బి.గనియా, ఎంపిటిసి బత్తుల ఆదిలక్ష్మి వెంకయ్య, వెంకట్, కంభంపాడు ఎంపిటిసి మెంబర్ కోట పుల్లారావు, పోలిశెట్టిపాడు పిఎసిఎస్ చైర్‌పర్సన్ టి.వెంకటేశ్వరరెడ్డి కంభంపాడు మాజీ సర్పంచ్ దాసరి సతీష్ జాలా ముత్తు గ్రామ పంచాయతీ సెక్రటరీ వెంకటేశ్వరరావు, సచివాలయ కార్యదర్శులు, ఎఎన్‌ఎంలు, ఆశా వర్కర్లు, గృహ సారధులు, కో ఆర్డినేటర్లు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు. గ్రామ సర్పంచ్ వజ్రాల సత్యవేణి, బ్రహ్మానందరెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరానికి వచ్చిన రోగులకు వివిధ శాఖల అధికారులకు అనధికారులకు వివిధ హోదాల్లో ఉన్న ప్రజా ప్రతినిధులు, జర్నలిస్టులకు భోజన వసతి సౌకర్యం కల్పించారు.

# జెండా నిషాదిల ఊరేగింపులో గంధంతో పీఠాధిపతులు

ఎ కొండూరు, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:ఇస్లాం చిట్టచివరి ప్రవక్త మానవ మహోపకారి గొప్ప సంఘ సంస్కర్త హజరత్ ముహమమద్ ముస్తఫాసల్లాలాహు అలైహివసల్లం వారి జన్మదిన, మిలాద్ ఉన్ నబీ వేడుకలు ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం చీమలపాడు ఎఎంటికె దర్బార బాబె ఎ బాగ్దాద్ షరీఫ్‌లో బుధవారం నుండి అత్యంత భక్తిశ్రద్దలతో ఆనందోత్సాహాలతో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇస్లాం హిజరీ క్యాలెండర్ ప్రకారం రబీవుల్‌అవల్ షరీఫ్ (జష్నె ఈద్ మీలాద్ ఉన్ నబీ) పవిత్ర ఆధ్యాత్మిక, ధార్మిక కార్యక్రమాలను చీమలపాడు పీఠాధిపతి పీర్‌జాదా మొహమ్మద్ ఖాజా మొహియుద్దీన్ విజయనగరం దర్గా అండ్ దర్బార్ పీఠాధిపతి డాక్టర్ ఖలీలుల్లా షరీఫ్ (ఖలీల్‌బాబు) వాస్తుశాస్త్ర నిపుణులు, దైవజ్ఞ జాఫర్ సాదిఖ్, బొగ్దాద్, ఖాదర్‌బాబు, ఖాదర్‌షా పాల్గొని ఈ వేడుకలను నిర్వహించారు. పీఠాధిపతులు ఖాజామొహియుద్దీన్, డాక్టర్ ఖలీల్‌బాబు (విజయనగరం) మాట్లాడుతూ ఇస్లాం



ఖురాన్‌లో ప్రపంచశాంతి, పరమత సహనం, ప్రేమతత్వం, లౌకికవాదం కోరుకుంటుందని, అలాగే జగత్‌ప్రవక్త హదీసుల్లో బోధించిన బోధనలు ప్రపంచ సర్వ మానవాళికి, సూఫీ తత్వవేత్తల మహనీయుల ద్వారా అందించిన సందేశాలు ప్రతి ఒక్కరికి ఆదర్శం కావాలన్నారు. హిందూ ముస్లీం క్రైస్తవ మతాల ఐక్యతకు నిదర్శనంగా ఈ దర్గా అండ్ దర్బార్ విశ్వమానవ కళ్యాణానికి వేదికగా నిలిచింది. విజయనగరం గుర్రపు బగ్గీలపై పీఠాధిపతులను ఊరేగించారు.

# సిటీ పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన కోసమే మొబైల్ టెలివిజన్

విజయవాడ కార్పొరేషన్,సెప్టెంబరు 30,ప్రభాతవార్త: నగరాభివృద్ధి,ప్లాస్టిక్ నిషేధం తదితరాల గురించి అవగాహన కోసమే మొబైల్ టెలివిజన్ ఏర్పాటు చేసామని మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పేర్కొన్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్ మీద సాలిడ్ వేస్ట్ మానేజ్‌మెంట్ అభివృద్ధిలో భాగంగా



అమలు చేస్తున్న సంస్కరణలు,నగరాభివృద్ధిని,ప్లాస్టిక్ నిషేధం గురించి మొబైల్ టెలివిజన్ వాఇహనం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించేందుకు నగరం లోని సర్కిల్స్‌లలోని అన్ని ప్రాంతాల్లో ఈ మొబైల్ టెలివిజన్ వాహనంను శనివారం నగరపాలక సంస్థ కార్యాలయంలో ఆయన పరిశీలించారు.

# స్ఫూర్తిదాయకుడు లక్ష్మారెడ్డి

## --పౌరహక్కుల సంఘం ఏపి ప్రధాన కార్యదర్శి చిలుక చంద్రశేఖర్

గుంటూరు కల్చరల్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త : నాలుగు దశాబ్దాల ఉపాధ్యాయుల సమస్యలతో పాటు సమాజంలోని రుగ్మతలపై అలుపెరగని పోరాటం చేసిన స్ఫూర్తిదాయకులు శీలం లక్ష్మారెడ్డి అని పౌరహక్కుల సంఘం ఏపి ప్రధాన కార్యదర్శి చిలక చంద్రశేఖర్ పేర్కొన్నారు.పౌరహక్కుల సంఘం ఏపి గుంటూరు జిల్లా ఆధ్వర్యంలో శీలం లక్ష్మారెడ్డి సంస్మరణ సభ స్థానిక బ్రాడీపేటలోని సీపిఎం కార్యాలయ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు.ముఖ్యవక్తగా పాల్గొన్న హక్కుల సంఘం ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ మాట్లాడుతూ కుటుంబం కంటే ఉపాధ్యాయ వృత్తి బాధ్యతలు నిర్వహిస్తూ




డెమొక్రాటిక్ టీచర్స్ ఫెడరేషన్ వ్యవస్థాపకుడిగా,హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులుగా అక్రమ అరెస్టులను తట్టుకొని పౌరహక్కుల కోసం ప్రభుత్వ దమనకాండపై జీవితకాలం పోరాటం చేసిన యోధుడని కొనియాడారు.ప్రజా కళామండలి విప్లవ గీతాలు ఆలాపించగా కార్యక్రమానికి జిల్లా ఉపాధ్యక్షులు ఎన్.వి.నరసింహారావు అధ్యక్షత వహించారు.కార్యక్రమంలో మానవ వికాస కేంద్ర,రాష్ట్ర అధ్యక్షులు బి.సాంబశివరావు,సీఎల్సి ఏపి రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజారావు,జిల్లా కార్యదర్శి చింతపల్లి కోటేశ్వరరావు,ఉప కార్యదర్శులు శికినం చిన్న,వి.పేరయ్య,పలువురు పౌరహక్కుల ప్రజాసంఘాల నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గర్భాశయ క్యాన్సర్ శస్త్రచికిత్స విజయవంతం

విజయవాడ, సెప్టెంబరు 30, ప్రభాతవార్త: విజయవాడలోని అమెరికన్ ఆంకాలజీ ఇనిస్టిట్యూట్ (ఏఓఐ) కానూరు, హైడ్రో / ప్యోమెట్రాతో గర్భాశయ క్యాన్సర్ నిర్ధారణ అయిన 68ఏళ్ళ మహిళా రోగికి క్యాన్సర్ సంరక్షణ రంగంలో మరో మైలురాయిని అధిగమించి కీమో రేడియో థెరపీ, ట్రాన్స్ సర్వికల్ హైడ్రోమెట్రో డ్రైనేజ్, బ్రాచ్‌థెరపీతో సహా సమగ్ర చికిత్సా నియమావళితో ప్రత్యేక సంరక్షణ మరియు చికిత్స పద్ధతులతో సవాలుతో కూడిన స్థితిలో రోగి ప్రత్యేక అవసరాలను పరిష్కరించగలిగిన అద్భుతమైన విజయానికి సంతోషిస్తున్నామని రీజనల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ మహేందర్ రెడ్డి తెలిపారు.

# నేడు అవగాహన..లో ఆరోగ్యసభ

గుంటూరు కల్చరల్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త : అవగాహన సంస్థ క్రమం తప్పకుండా ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న ఆరోగ్యసభల్లో భాగంగా ఈ ఆదివారం మలేరియా,డెంగ్యూ,ఫ్లూ తదితర విషజ్వరాలపై సభ ఏర్పాటు చేసింది.అక్టోబర్ 1వ తేది ఆదివారం ఉదయం 11గంటలకు సంస్థ కార్యాలయంలో నిర్వహించే 258వ ఆరోగ్యసభలో ప్రముఖ జనరల్ ఫిజీషియన్ డాక్టర్ ఎ.సృజన్‌కుమార్,డాక్టర్ నాగప్రదీప్ ముఖ్య వక్తలు పాల్గొంటారు.ఆరోగ్యాభిలాషులందరూ ఈ కార్యక్రమానికి హాజరు కావాలని అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తుంది.

# స్వరరాగ రంజితం అమృత మురళి గానం

విజయవాడ, సెప్టెంబరు 30, ప్రభాతవార్త: శ్రీ సుబ్రహ్మణ్య మహతి సమితి నెలవారి కార్యక్రమాల్లో భాగంగా శనివారం శ్రీ శివరామకృష్ణ (రామకోటి) కళావేదికపై జరిగిన అమృత మురళి (చెన్నయ్) గాత్ర సంగీత కచేరిలో ఆర్‌కె రామ్‌కుమార్ వయోలిన్, కె.సద్గురు చరణ్ మృదంగం,




ఎం.హరిబాబు ఘటంతో తమ విద్వత్తులో శ్రోతలకు స్వరరాగ సుధారసాన్ని అందించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న గుండె వైద్య నిపుణులు డాక్టర్ పల్లెం పెద్దేశ్వరరావు విచ్చేసి సంగీతం మానసిక వికాసాన్ని కలిగిస్తూ ఒత్తిడిని దూరం చేసే గొప్ప ఔషధమంటూ విద్వాంసులను అభినందించారు. అలాగే మరొక ముఖ్య అతిధిగా పాల్గొన్న సుప్రసిద్ధ గాత్ర సంగీత విద్వాంసులు మోదుమూడి సుధాకర్ శాస్త్రీయ సంగీత పరిరక్షణకు చేస్తున్న సేవలు నిరుపమానవైనవన్నారు.

# '7లక్షల మొక్కల సామర్థ్యం'

విజయవాడ, సెప్టెంబరు 30, ప్రభాతవార్త :తెలంగాణ రాష్ట్రంలో పామ్ ఆయిల్ కాంప్లెక్స్‌ను అత్యాధునిక క్రూడ్ పామాయిల్ మిల్లుతో పాటు సమీప భవిష్యత్తులో రిఫైనరిని ఏర్పాటు చేయనున్నట్లు గోద్రేజ్ అగ్రోవెట్ లిమిటెడ్ వెల్లడించింది. విత్తనోత్పత్తి, పరిశోధన యూనిట్‌తో సంవత్సరానికి 7లక్షల మొక్కల సామర్థ్యంతో నర్సరీని ఏర్పాటు చేయనున్నది. తెలంగాణాలో జరిగిన శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి కెటి రామారావు, జిఏవిఎల్ ఈడి, సివోవో క్రాప్ ప్రొటెక్షన్ బిజినెస్ బుర్జిస్ గోద్రేజ్, సిఈవో ఆయిల్‌పామ్ సౌగత నియోగి, గోద్రేజ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ గ్రూప్ ప్రెసిడెంట్ కార్పోరేట్ వ్యవహారాలు రాకేష్‌స్వామి పాల్గొన్నారు.

# ప్రతిపక్షాలపై సిఎం కక్షపూరిత వైఖరి

## జనసేన పిఎసి ఛైర్మన్ మనోహర్

తెనాలి, సెప్టెంబర్ 30, ప్రభాత వార్త : రాష్ట్రంలో ఎన్నికలు దగ్గర పడుతున్న తరుణంలో ప్రతిపక్షాలపై కక్షతో వారి గొంతు నొక్కే ప్రయత్నంలో భాగమే అటు తెలుగుదేశం పార్టీ అద్యక్షులు నారా చంద్రబాబునాయుడు అరెస్టు, మరో వైపు జనసేన చేపడుతున్న వారాహి యాత్రలో అడ్డంకులు కల్పించడం గాని గమనిస్తూ పాలకులు ప్రతిపక్షాలను తీవ్రంగా ఇబ్బంది పెట్టే విధంగా వ్యవహరిస్తున్నారని జనసేన పిఎసి ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ అన్నారు. శనివారం తమ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో మనోహర్ మాట్లాడుతూ అక్టోబరు 1నుంచి ఉమ్మడి కృష్ణాజిల్లా అవనిగడ్డ నుండి వారాహి యాత్ర నాలుగు రోజుల పాటు కొనసాగుతుందని




యాత్రను విజయ వంతం చేసేందుకు ప్రజలు ఉత్సాహంగా ఉన్నారని అన్నారు. రాష్ట్ర పాలకుల తీరును అనుసరిస్తున్న విధానాలను మనోహరన తీవ్రంగా నిరశించారు. బటన్ నొక్కడానికి ప్రజల సొమ్ముతో హెలికాప్టర్‌లో వెళ్ళి కోట్లు ఖర్చుపెట్టి ఆయన చేసే ఉపన్యాసాల్లో ప్రతిపక్షాలను తిట్టడం తప్ప మరోకటి లేదన్నారు. గతంలో ఇంటింటికి వచ్చి స్టిక్కర్లు అంటించారు. ఇప్పుడు టోపీలు పెట్టుకు వస్తున్నారు ఇవన్ని రాజకీయ లబ్ధికోసమే అని ప్రజలు గమనించాలన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఏపి నీడ్స్ జగన్ ఎందుకు ఎపికి ఏ విధంగా ఉపయోగపడ్డారు అని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలు తుంగలో తొక్కి రాష్ట్రాన్ని అన్ని విధాలుగా దివాళా తీయించారన్నారు

# సిటీలో మరో నూతన ఎగ్జిబిషన్

విజయవాడ, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:భారతదేశం నలుమూలల నుండి అద్భుతమైన గొప్ప డిజైనర్స్‌ను పండుగ సీజన్ కొరకు ప్రధానంగా దసరా కొరకు సూత్రా విజయవాడ నగరానికి తెస్తున్నది. ఇప్పటివరకు వివిధ నగరాల్లో వెయ్యికి పైగా ఎగ్జిబిషన్స్‌ను నిర్వహించిన సూత్రా అక్టోబర్ 3, 4 తేదీల్లో రెండు రోజుల పాటు శ్రీ శేషసాయి కళ్యాణ వేదికలో ఉదయం 10 నుండి రాత్రి 9 వరకు ఎగ్జిబిషన్ నిర్వహించనున్నది. 'దేశంలోని మెట్రో నగరాల్లో నిర్వహించే ప్రదర్శనల్లో వివిధ రంగాల్లో పేరొందిన నటీనటులు, సెలబ్రటీలు ప్రారంభిస్తున్నందున తమ అభిమాన నటులను కలిసే అవకాశం ఖాతాదారులకు కలుగుతుందని నిర్వాహకులు తెలిపారు.

# 'నాలుగు దశాబ్దాల విశిష్ట వారసత్వం'

విజయవాడ, సెప్టెంబరు 30, ప్రభాతవార్త :నాలుగు దశాబ్దాలుగా విస్తరిస్తున్న విశిష్ట వారసత్వంతో ఆవిష్కరణ మరియు అగ్రశ్రేణి నాణ్యతతో బిల్డింగ్ మరియు కన్‌స్ట్రక్షన్ మెటీరియల్స్ పరిశ్రమలో ఒక బలీయమైన ప్లేయర్ అయిన ఎన్‌సిఎల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ నాగార్జున సిమెంట్ విశిష్ట మరియు స్టీల్ క్రీట్ అనే రెండు గేమ్ చేంజ్ సిమెంటు బ్రాండ్‌లను లాంచ్ చేశామని, మా వాగ్దానాన్ని కొనసాగిస్తామని సగర్వంగా ప్రకటించారు.

# ప్రజలకు సేవ చేస్తేనే గుర్తింపు

## -తహశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్‌నాథ్

పొన్నూరు, సెప్టెంబర్ 30,ప్రభాతవార్త: ప్రజలకు జవాబుదారీగా ఉండి సేవ చేసినప్పుడే ఏ అధికారి అయినా గుర్తింపు పొందుతారనడంలో ఎలాంటి సందేహం లేదని తహశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్‌నాథ్ అన్నారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా పనిచేస్తూ తహశీల్దార్‌గా పదోన్నతిపై వెళుతున్న నేలబొట్ల వాసు వీడ్కోలు సభలో శ్రీకాంత్ మాట్లాడారు. ఉద్యోగస్తులకు ప్రమోషన్లు, బదిలీలు సహజమని, మనం ఎక్కడ పనిచేసినా ఉద్యోగ ధర్మాన్ని సక్రమంగా నిర్వర్తిస్తే ఉన్నతాధికారుల మెప్పు పొందడంతోపాటు, ప్రజల మన్ననలు, తోటి ఉద్యోగస్తుల మమకారాన్ని పొందవచ్చన్నారు. నేలబొట్ల వాసు ఇక్కడ తక్కువ కాలం పనిచేసినప్పటికీ అందరికీ చేదోడువాదోడుగా ఉండి ప్రతి ఒక్కరిని మర్యాదగా పలకరించేవారన్నారు. తన కంటె కింది ఉద్యోగిని



కూడా ఎప్పుడూ తక్కువగా చూసిన దాఖలాలు లేవన్నారు. కింది స్థాయి ఉద్యోగి కూడా మన లాంటి మనిషే అనే భావనను చూపించారన్నారు. కార్యాలయానికి వచ్చే ప్రజలతో కూడా సామరస్యంగా మాట్లాడడం వల్లే ఇక్కడి ప్రజల మన్ననలు అందుకొన్నారన్నారు. రానున్న రోజుల్లో నేలబొట్ల వాసు మరిన్ని ఉన్నత పదవులను అలంకరించాలని ఆకాంక్షించారు. అనంతరం నేలబొట్ల వాసును తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది, విఆర్వోల సంఘం నాయకులు, గ్రామ సర్వేయర్ల సంఘ నాయకులు, తదితరులు శాలువాలతో, మెమొంటోలతో ఘనంగా సత్కరించారు. సన్మాన గ్రహీత నేలబొట్ల వాసు మాట్లాడుతూ విఆర్వోలు సైనికుల్లాంటి వారని, వారు సక్రమంగా పనిచేస్తేనే వారిపై అధికారులకు కూడా మంచి పేరు వస్తుందన్నారు. సమిష్టి కృషితోనే ఏ పనైనా సాధించవచ్చన్నారు. ఏ ఒక్కరి వల్లనో వ్యవస్థ ఆగిపోదన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. తాను ఇక్కడ పనిచేసిన కాలంలో కార్యాలయ సిబ్బంది, విఆర్వోలు, గ్రామ సర్వేయర్లు, ప్రజలు సహకరించారని, వారి అభిమానంతోనే ఇక్కడ పనిచేయడం జరిగిందన్నారు. ఇక్కడి సిబ్బంది చూపిన ఆదరాభిమానాలను ఎన్నటికీ మరిచిపోలేనన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ అడపాల సత్యనారాయణ, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ గుండెబోయిన రామకృష్ణ, ఎన్నికల సీనియర్ అసిస్టెంట్ ఆనందరావు, పలువురు జూనియర్ అసిస్టెంట్లు, విఆర్వోలు, గ్రామ సర్వేయర్లు పాల్గొని ఘనంగా సత్కరించారు

# అసైన్డ్ భూములు అన్యాక్రాంతం కాలేదు

## -వాస్తవాలు తెలుసుకొనే దమ్ము, ధైర్యం వైకాపా నాయకులకు ఉందా?

## -మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్

పొన్నూరు, సెప్టెంబర్ 30,ప్రభాతవార్త: కళ్ళ ఎదుట వాస్తవాలు కలనిపిస్తున్నా పట్టించుకోకుండా రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లను పరిశీలన చేయకుండా అక్రమాలు జరిగాయని తప్పుడు కేసులు పెట్టి మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడిని అక్రమంగా అరెస్టు చేశారని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. బాబు షూరిటి భవిష్యత్తుకు గ్యారెంటి కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని మాచవరం, ములుకుదురు, నందూరు, చిన ఇటికంపాడు గ్రామాల్లో ఆయన సైకిల్ యాత్ర చేశారు. ఈ సైకిల్ యాత్రలో ఆయా గ్రామాల్లో ప్రజలతో మాట్లాడారు. ప్రభుత్వ వైఫల్యాలను, ప్రభుత్వం కుట్ర పూరితంగా ఏవిధంగా



వ్యవహరిస్తుందో వివరించారు. విభజనకు గురైన ఏపిలో నైపుణ్యం గల యువతను తయారు చేసేందుకు వీలుగా స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లను ఏర్పాటు చేసి వేలాది మందికి శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. దీని ద్వారా వేలాది మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించాయన్నారు. రాజకీయ కుట్రలో భాగంగా చంద్రబాబును అరెస్టు చేశారన్నారు. అసైన్డ్ భూముల కేసులో సంబంధం లేని వ్యక్తులను బయట ప్రాంతం నుంచి తీసుకువచ్చి కేసులు పెట్టించారన్నారు. ప్రజలకు సుపరిపాలన అందించాల్సిన ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి విభేదించిన విపక్షాలపై అక్రమ కేసులు పెట్టడానికి ప్రధాన్యం ఇస్తున్నారని విమర్శించారు. సిఐడి చీఫ్ సంజయ్ అడ్వకేట్ జనరల్ సుధాకరరెడ్డి సాక్షి విలేకరి కన్నా ఎక్కువగా పనిచేస్తున్నారన్నారు. ఊరూరు తిరిగి ప్రెస్ మీట్లు పెడుతున్నారన్నారు. న్యాయస్థానాల్లో విచారణలో ఉన్న కేసులపై అసెంబ్లీలో చర్చించడం న్యాయ విరుద్ధమని, ఎన్నడూ లేని విధంగా వైకాపా ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. రాష్ట్ర మంత్రులు, వైకాపా ఎమ్మెల్యేలకు దమ్ము, ధైర్యం ఉంటే తమతో రావాలని స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లను తెరిపిస్తే అందులో వాస్తవాలను చూపిస్తామన్నారు. అసైన్డ్ భూములకు సంబంధించి ఒక్క ఎకరం కూడా అన్యాక్రాంతం కాలేదని నిరూపించడానికి తాము సిద్దంగా ఉన్నామని నరేంద్రకుమార్ ఛాలెంజ్ చేశారు. కార్యక్రమంలో బండ్లమూడి బాబూరావు, పఠాన్ అహ్మద్‌ఖాన్, మాదాల వెంకటేశ్వరరావు, బొర్రు రామారావు, బొర్రు శివయ్య, షాపూర్, బ్రహ్మయ్య, శ్రీనివాసు, ఉమా, వేణు, బీరయ్య, బుడ్డా శివమ్మ, పాలేటి శ్రీనివాసరావు, సాయిబాబు, వడాలశెట్టి శ్రీనివాసరావు, సుబ్బారెడ్డి, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ వైకాపా అధ్యక్షునిగా షేక్ మొహమ్మద్

పొన్నూరు, సెప్టెంబర్ 30,ప్రభాతవార్త: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడిగా పట్టణానికి చెందిన షేక్ మొహమ్మద్‌ను నియమిస్తూ పార్టీ అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసింది. పట్టణానికి చెందిన దివంగత షేక్ కార్పొరేషన్ ఛైర్మన్ షేక్ యాసిన్‌కు స్వయాన బంధువు కావడం, ముస్లీం కమ్యూనిటీలో మంచి పట్టు ఉండడంతో మొహమ్మద్‌ను పట్టణాధ్యక్షుడిగా నియమించుకోవడంలో



ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య కృతకృత్యుడయ్యాడు. పట్టణాధ్యక్షుడిగా నియమించబడిన షేక్ మొహ్మద్‌కు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికాయి. పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మొహ్మద్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య తనకు పదవిని కట్టబెట్టారని, పార్టీ పటిష్టతకు, మళ్ళీ ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య గెలుపుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా మొహ్మద్‌ను పలువురు నాయకులు అభినందించారు. అంభినందించినవారిలో అంబటి వెంకటేశ్వరరావు, ఆకుల వెంకటేశ్వరరావు, దాసరి నారాయణరావు, ఆకుల రామమోహన్, అమిరినేని సాంబశివరావు, కొల్లేరు శ్రీనివాసరావు, దేవరకొండ గోపి, ఎస్ఎం బాషా, షేక్ మొహ్మద్(మాము), షేక్ సైఫుల్లా, తదితరులున్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

## -జడ్జి ఎం. సత్యకుమారి



పొన్నూరు, సెప్టెంబర్ 30,ప్రభాతవార్త: ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా వ్యాధులకు దూరంగా ఉండవచ్చని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎం.సత్యకుమారి సూచించారు. ఏపి హైకోర్టు ఆదేశాల మేరకు స్థానిక కోర్టు ఆవరణలో శనివారం స్వచ్ఛత హై సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి సత్యకుమారి మాట్లాడుతూ కోర్టు ఆవరణలో పిచ్చిమొక్కలు, ముళ్ళపొదలు, వర్షపునీరు వంటివి నిలిచి ఉండడంతో ఈ స్వచ్ఛతా హై సేవ ద్వారా వాటిని శుభ్రపరచడం జరిగిందన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎన్.వర్ధన్, షేక్ బాజిసాహెబ్, న్యాయవాదులు,న్యాయవాద గుమాస్తాలు రామారావు, హేమంత్, శ్రీను, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా వార్త



• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

# 'బిసిలకు ద్రోహం చేసిన సిఎం జగన్'

బాపట్ల,సెప్టెంబర్ 30,ప్రభాతవార్త : కల్లుగీత కార్మికుల కార్పొరేషన్ ద్వారా నాలుగేళ్ళ పాలనలో బడ్జెట్ కేటాయించకుండా బీసిల ద్రోహం చేసిన జగన్ చరిత్రలో నిలిచిపోతారని రా ష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి తాతా జయప్రకాష్ నారాయణ అన్నారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం పార్టీ కేంద్ర కార్యాలయం పిలుపు మేరకు చేపడుతున్న రిలే నిరాహార



దీక్షలో కల్లుగీత కార్మికులు పాల్గొన్నారు. ఈసందర్భంగా తాతా జయప్రకాష్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో గీత కార్మికుల కార్పోరేషన్ ద్వారా ప్రత్యేక బడ్జెగ్ కేటాయించేవారన్నారు. టిడిపి ప్రభుత్వంలోగీత కార్మికులకు చెట్టుపన్నుకూడా రద్దు చేశారన్నారు. చంద్రబాబు నాయుడు వంటి నాయకుడు రా ష్ట్రాన్ని 20 ఏళ్ల ముందుకు తీసుకు వెలితే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ 20 ఏళ్ళ వెనక్కుతీసుకెల్లారన్నారు. వైసిపి పాలనలో ఏ ఒక్కరూ సంతోషంగా లేరన్నారు. జగన్‌వంటి వ్యక్తి రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావడం దైరా ్భగ ్యం అన్నారు. ప్రభుత్వ అవినితిని ,అక్రమాలను ప్రశ్నిస్తే జైలుకు పంపిస్తున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతో వైసిపి ప్రభుత్వం చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసి పైశాచిక ఆనందం పొందుతున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో జగన్ ప్రభుత్వాన్ని ఇంటికి పంపడానికి ప్రజలు సిద్దంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సామాజిక వర్గ నాయకులు ,కల్లుగీత కార్మికులు,తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

# సోమవారం నాటి 'స్పందన' రద్దు



బాపట్లరూరల్,సెప్టెంబర్ 30,ప్రభాతవార్త : బాపట్ల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమాన్ని అక్టోబర్ 2 న సోమవారం గాంధీ జయంతి సందర్భంగా తాత్కాలికంగా రద్దు చేయడం జరిగిందని ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. అందువలన దూరప్రాంతాల నుంచి జిల్లా పోలీస్‌ప్రధాన కార్యాలయానికి వచ్చేటువంటి ప్రజలు గమనించాలని ఆయన కోరారు.

# 'ధ్యానంతో జ్ఞానం పెంపొందుతుంది'

బాపట్ల,సెప్టెంబర్ 30,ప్రభాతవార్త : యోగా ధ్యానం చేయడం వలన విద్యార్థుల్లో జ్ఞానం పెంపోందుతుందని యోగా ఇన్స్‌పెక్టర్ బి.శైలజ తెలిపారు. స్థానిక బాపట్ల మహిళా ఇంజనీరింగ్ కళాశాల్లో ఎడ్యుకేషన్ సొసైటీ సహాకారంతో మొదటి సంవత్సం విద్యార్థీనులకు నాల్గురోజులు



ఓరియంటేషన్ కార్యక్రమాన్ని శనివారం ప్రారంబించారు. ఈసందర్భంగా అమె మాట్లాడుతూ మహిళా ఇంజనీరింగ్ కళాశాల్లో ఈ నెల 26వ తేది నుంచి 30వ తేది వరకు ఓరియంటేషన్ ప్రోగ్రామ్ కార్యాక్రమాన్ని నిర్వహించారన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పలు రంగాల్లో విశిష్ట ప్రతిభను కనపర్చిన వారిచే విద్యార్థీనులకు సూచనలుఅందించారు. విద్యార్థీనులు యోగా చేయడం వలన అనేక లాభాలు ఉన్నాయన్నారు. ప్రముఖ సైకాలజీస్టు డాక్టర్ సందీప్ మాట్లాడుతూ విద్యార్థీనుల అలోచనా విధానం ప్లానింగ్ కష్టపడే స్వభావం వారిని ముందుకు నడిపిస్తాయన్నారు. ఇంజనీరింగ్ విద్యఅంటే పాఠాలు నేర్చుకోవడంతోనే సరిపోదని మన సోంతంగా రీచెర్చ్ చేసి ద్వితీయ సంవత్సరంలోనే ఇంటెన్స్‌షిప్ చేయాలన్నారు. మెడిటేషన్ ఇన్స్‌పెక్టర్ మల్లేశ్వరీ మాట్లాడుతూ ధాన్యం ఏవిధంగా ఉపయోగపడుతుందో ధ్యానం వలన జ్ఞానం కూడా వృద్ధి చెందుతుందన్నారు. ప్రతి ఒక్క విద్యార్థీని విద్యలో గల మెలుకవలు తెలుసుకుని ఎంచుకున్నరంగాల్లో మందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ జి.శ్రీనివాసరావు,.వైస్ ప్రిన్సిపల్ హారిత ,శ్రీదేవి,అధ్యాపకులు,అధ్యాపకేతర సిబ్బ ంది ,విద్యార్థీనీ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న సురక్షతో పేదల ఆరోగ్యానికి రక్ష

కర్లపాలెం,సెప్టెంబర్ 30,ప్రభాతవార్త : గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజలకు జగనన్న ఆరోగ్య సురక్ష ఒక వరం వంటిదని డిఎల్‌పిఓ రాంబాబు అన్నారు. మండలంలోని చింతాయపాలెంలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న డిఎల్‌పిఓ రాంబాబు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో సిజనల్ ,ధీర్ఘకాలికవ్యాదులతో బాధపడుతున్న వారికి ఈ కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఆరోగ్య శాఖ,ఇతర శాఖల సిబ్బంది ఇంటి వద్దకు వచ్చి సర్వే నిర్వహించి వైద్యుల నే రోగి ఇంటి వద్దకు తీసుకువచ్చే మహోత్తర కార్యక్రమం అన్నాడు. ఎవరికైనా దీర్ఘకాలిక వ్యాధులు ఉన్న దానికి సంభందించి ఉన్నత వైద్యానికి సంభందించి వైద్యశలకు పంపటం జరుగుతుందన్నారు. అదే విధంగా సీజనల్ వ్యాదుల పట్ల ఏలా అప్రమత్తంగా



ఉండాలి అనేది కూడా వివరించటం జరుగుతందన్నారు. ఈకార్యక్రమంలో బాగంగా కంటివైద్య నిపుణులు కూడా కంటి పరీక్షలు నిర్వహించి తగు సూచనలు చేస్తారన్నారు. జడ్పీటీసి వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. తద్వార వ్యాదులకు9 దూరంగా ఉండవచ్చునన్నారు. గ్రామాల్లో పిచ్చి మొక్కలకు మందు పిచికారి చేయిస్తున్నామన్నారు. దోమల నివారణకు ఫాగింగ్ చేయడానికి ప్రణాళిక సిద్ధం చేసామన్నారు. తహశీల్దార్ కేశవనారాయణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యం విషయంలో శ్రద్ద వహించాలన్నారు. మనం ఆరోగ్యంగా ఉంటే మన కుటుంబ సభ్యులు కూడా ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఆరోగ్యంగా ఉండాలంటే పౌష్టికాహారం ఎంతో ముఖ్యమన్నారు. మనకు దొరికే అకులతో ఎన్నో పౌష్టికాహార పదార్థాలు చేసుకోవచ్చునన్నారు. వీటిటి సంబందించి అంగన్వాడీ కార్యకర్తలని సంప్రదిస్తే ఏలా తయారు చేసుకోవాలో తెలియజేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్‌డి డి.ఎలిషాబాబు,పిహెచ్‌సి వైద్యులు సుహానా బేగం,సర్పంచ్ శ్రీనివాసరావు,ఎంపిపి వనజ,ఎంపిటిసి లక్ష్మణ్,తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రజారోగ్యానికి భరోసా

## -ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య

పొన్నూరు, సెప్టెంబర్ 30,ప్రభాతవార్త: ప్రజారోగ్యానికి భరోసా-జగనన్న ఆరోగ్య సురక్ష అని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అన్నారు. పట్టణ పరిధిలోని పాత పొన్నూరు అర్బన్ హెల్త్ సెంటర్‌లో, మండల పరిధిలోని వెల్లలూరు గ్రామంలో శనివారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్షా కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రతి గ్రామాన్ని, ప్రతి ఇంటిని జల్లెడ పట్టి, ప్రతి ఒక్కరికి ఉచితంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహస్తున్నామన్నారు.ప్రతి ఇంటికి వెళ్ళి ప్రాథమిక వైద్య పరీక్షల ద్వారా అనారోగ్య సమస్యల్ని గుర్తించి వారికి ఉచితంగా వైద్యం, మందులు అందించడంతోపాటు సలహాలు, సూచనలు కూడా ఇవ్వడం కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. అధికారులతో పాటు సచివాలయ కన్వీనర్లు, గృహ



సారథులు, వాలంటీర్లు ప్రతి ఒక్కరూ జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొనాలని సూచించారు. మనం ప్రభుత్వం నుంచి ఎన్నో సంక్షేమ పథకాల ద్వారా ఆర్థిక సాయం చేసినా కూడా ఆరోగ్యం విషయంలో చిన్న కుటుంబాలు మెరుగైన వైద్యం చేయించుకోలేక తున్నాయన్నారు. అలాంటి వారికి జగనన్న ఆరోగ్య సురక్షా చాలా మంచి కార్యక్రమమన్నారు. గత ప్రభుత్వ హయాంలో వైద్యశాలలు ఎలాంటి అభివృద్ధికి నోచులేకపోయాయన్నారు. జగన్మోహనరెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక విద్యాలయం, వైద్యాలయాల అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నారన్నారు. పేద ప్రజలకు విద్య, వైద్యం భారం కాకూడదనే ఉద్దేశంతోనే అనేక కార్యక్రమాలు తీసుకొచ్చి అమలు చేస్తున్నారన్నారు. ప్రతి సచివాలయ పరిధిలో విలేజ్ క్లినిలు తీసుకొచ్చేందుకు కూడా వెనుకడుగు వేయకుండా ముందుకు సాగుతున్నారన్నారు. అర్హులైనవారందరూ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి వెంకటేశ్వరరావు, తహశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్‌నాథ్, ఎంపిడిఓ శ్రీనివాసరావు, మునిసిపల్ కమిషనర్ సీఎంఏ నయీం అహ్మద్, సర్పంచి ఇక్కుర్తి మల్లికార్జునరావు, ఎంపిపి భవనం పద్మలీల, వ్యవసాయ మార్కెట్‌యార్డు ఛైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు, రాష్ట్ర పశుగణాభివృద్ధి సంస్థ డైరెక్టర్ కొఠారు వెంకటరమణ, ఇరిగేషన్ కార్పొరేషన్ డైరెక్టర దాసరి నారాయణరావు, మైనార్టీ కమీషన్ సభ్యుడు షేక్ సైఫుల్లా, అంజుమన్ కమిటి సభ్యుడు షేక్ మహ్మద్(మాము), రుద్రపాటి ఆదిశేషు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా రవాణాలో ఆర్టీసీదే అగ్రస్థానం

పొన్నూరు, సెప్టెంబర్ 30,ప్రభాతవార్త: ప్రజలను సురక్షితంగా తమ గమస్థానాలకు చేర్చడంలో ఆర్టిసిదే అగ్రస్థానమని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అన్నారు. స్థానిక ఆర్టీసి డిపో ప్రాంగణంలో రూ.35లక్షల నిధులతో నిర్మాణం చేసిన సిమెంట్ ప్లాట్ ఫారాలను శనివారం ఆయన ప్రారంభించారు. మోకాలు లోతు పల్లంగా ఆర్టీసి డిపో ప్రాంగణం ఉండడంతో కొద్దిపాటి వర్షానికే ఆర్టీసి డిపో ప్రాంగణ మంతా తటాకాన్ని తలపించే విధంగా ఉండేది. వర్షం వస్తే ప్రయాణీకులు నరకయాతన పడాల్సి వచ్చేది. ఈ విషయాన్ని పలువురు ప్రయాణీకులు, ఆర్టీసి సిబ్బంది



ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య దృష్టికి తెచ్చారు. అందుకు స్పందించిన ఎమ్మెల్యే కిలారి డిపో ప్రాంగణంలో మెరకవేసి సిమెంట్ ప్లాట్ ఫారాలు ఏర్పాటుకు రూ.35లక్షలు నిధులు మంజూరు చేయించారు. ఈ నిధులతో నిర్మించిన అభివృద్ధి పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు.ప్రజలంతా ఆర్టీసిని ఆదరించాలన్నారు. సురక్షితంగా ప్రయాణించాలంటే ఒక్క ఆర్టీసిలోనే సాధ్యపడుతుందన్నారు. స్థానిక డిపో అభివృద్ధికి ఈ ప్రాంత ప్రజలంతా ఈ డిపోకు చెందిన బస్సుల్లో ప్రయాణం చేయడం ద్వారా డిపో ఆదాయాన్ని పెంచుకోవచ్చన్నారు. తద్వారా ప్రయాణీకులకు మరిన్ని సౌకర్యాలు కల్పించవచ్చని సూచించారు. డిపో అభివృద్ధికి కృషి చేసిన ఎమ్మెల్యే కిలారిని ఆర్టీసి వివిధ యూనియన్ల నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్‌యార్డు ఛైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు, ఇరిగేషన్ కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి నారాయణరావు, మైనార్టీ కమీషన్ సభ్యుడు షేక్ సైఫుల్లా, రీజినల్ మేనేజర్ రవికాంత్, డిపో మేనేజర్ అజితకుమారి, యూనియన్ నాయకులు ఎఐబేగ్, జి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న శిక్షణా తరగతులు

పొన్నూరు, సెప్టెంబర్ 30,ప్రభాతవార్త: మండల పరిధిలోని గోళ్ళమూడిపాడు నాట్కో స్కూల్ లెర్నింగ్‌లో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ పెట్రో లీడర్, జంబోరేట్ కార్యక్రమం ఘనంగా సాగుతుంది. ఈ కార్యక్రమానికి వివిధ రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున స్కౌట్ విద్యార్థులు వచ్చి వివిధ రకాల శిక్షణలు



పొందుతున్నారు. వివిధ రకాల వేషధారణలతో కనువిందు చేస్తున్నారు. వారు నిర్వహించే కార్యక్రమంలో విశేషంగా ఆకట్టుకొంటున్నాయి. స్థానికంగా ఉన్న స్కౌట్స్ అండ్ గైడ్స్ వాలంటీర్లు, ఉపాధ్యాయులు కార్యక్రమాల్లో పాల్గొంటూ విద్యార్థులకు గైడెన్స్ ఇస్తున్నారు.

# పేదల సంక్షేమమే సిఎం జగన్ ధ్యేయం

రేపల్లె, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త : ప్రతి పేదవానికి సొంతిల్లు ఉండాలనే ఆశయంతో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆశయమని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు అన్నారు. శనివారం స్థానిక జగనన్న కాలనీ వద్ద ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 35లక్షల మంది పేదలకు నివేశన స్థలాలను జగనన్న కాలనీలను ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. పట్టణంలో



అరుంధతి నగరంలో ఉన్న జగనన్నకాలనీలో ఎంపి మోపిదేవి పర్యటించారు. పట్టణానికి అతి సమీపంలో భూమి కొనుగోలు చేసి 3200 మందికి పట్టాలు ఇచ్చామన్నారు. ఇప్పటివరకు 2వేల మంది గృహాలను నిర్మించుకున్నారు. ప్రత్యేకంగా ఎస్సీల కొరకు స్వచ్ఛంధ సేవాసంస్థతో మాట్లాడి 120లు కట్టించటం జరిగిందన్నారు. గతంలో ఏ ప్రభుత్వాలు కూడా పేదలకు ఇల్లు ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. 12వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని ప్రజల నుండి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ విజయసారధి, పట్టణ వైసిపి అధ్యక్షులు గడ్డం రాధాకృష్ణమూర్తి, హౌసింగ్ డిఈ సుబ్బారావు, మున్సిపల్ ఛైర్‌పర్సన్ కట్టా మంగా, మున్సిపల్ వైస్‌ఛైర్మన్లు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# నేడు అవగాహన..లో అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం

గుంటూరు కల్చరల్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త : ప్రపంచవ్యాప్తంగా నిర్వహించబడే అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవ కార్యక్రమాన్ని ఒక వేడుకగా అవగాహన సంస్థ అక్టోబర్ 1వ తేది ఆదివారం ఉదయం 12గంటలకు సంస్థ కార్యాలయంలో నిర్వహిస్తుందని సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ ఎ.సృజన్‌కుమార్ మాట్లాడతారు. సభలో ఇండియన్ నేవీ విశ్రాంత అధికారి విష్ణుబొట్ల రాజారామ్,ప్రముఖసంగీత విద్యాంసురాలు మున్నంగి అన్నపూర్ణలకు వృద్ధుల దినోత్సవం సందర్భంగా అవగాహన సంస్థ సభ్యులు సత్కరించనున్నారు.

## వారాహి యాత్ర పోస్టర్ ఆవిష్కరణ



చిలకలూరిపేట, సెప్టెంబర్30, ప్రభాతవార్త: అక్టోబర్1వతేదీనుంచి ఉమ్మడి కృష్ణజిల్లా అవనిగడ్డనుంచి జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ చేపట్టనున్న నాలుగవ విడత వారాహి యాత్రకు సంబందించిన పోస్టర్లను శనివారం జనసేన పార్టీ కార్యాలయంలో ఉమ్మడి గుంటూరుజిల్లా కార్యదర్శి తోట రాజారమేషన అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చిలకలూరిపేట నియోజకవర్గం నుంచి పెద్దసంఖ్యలో జనసేన నాయకులు, కార్యకర్తలు తరలివెళుతున్నట్లు రాజారమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పఠాన్‌ఖాదర్‌భాష, జనసేన నాయకులు మునీర్‌హసన్, కోట సాంబ, జానీభాష, దడదాసులు శరత్, అంకారావు, సాయి, వెంకటేష్, బుజ్జి, వీరమహిళ ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## మోత మార్మోగింది : ప్రత్తిపాటి

చిలకలూరిపేట, సెప్టెంబర్30, ప్రభాతవార్త: టిడిపి అధినేత చంద్రబాబునాయుడును కుట్రలతోనే జైలులో నిర్బంధించారని తాడేపల్లి సైకో జగన్‌పై సమరభేరి మోత మారుమోగిందని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. చంద్రబాబుకు సంఘీభావంగా రాష్ట్ర వ్యాప్తంగా మోగిన మోతలతో తాడేపల్లి ప్యాలెస్‌లోప్రకపంపనలే కాదు, బీటలువారి ఉంటాయని ఆయన అన్నారు. చంద్రబాబుపై అక్రమ కేసులు, అరెస్ట్‌కు నిరసనగా ఇంత పెద్దఎత్తున నిరసనలు, ఆందోళనలు



జరుగుతున్న తరుణంలో కూడా టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్‌కు సిఐడి నోటీసులు ఇవ్వడాన్ని ప్రత్తిపాటి తీవ్రంగా తప్పుపట్టారు. చంద్రబాబు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా చిలకలూరిపేట నియోజకవర్గ టిడిపి కార్యాలయం వద్ద ప్రత్తిపాటి ఆధ్వర్యంలో మోతమోగిద్దాం కార్యక్రమాన్ని శనివారం రాత్రి చేపట్టారు. రాత్రి 7గంటలనుంచి 7గంటల5 నిమిషాలవరకు ప్రత్తిపాటి, ఆపార్టీ నాయకులు మోత మోగించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ త్వరలోనే చంద్రబాబు జైలునుంచి వస్తారని ధీమా వ్యక్తం చేశారు. చంద్రబాబు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా మోత మోగింది కార్యక్రమాన్ని విజయవంతం చేసిన పార్టీశ్రేణులు, సానుభూతిపరులు, ప్రజలందరికి ఆయన కృతజ్ఞతలు తెలియచేశారు. ఇదేవిధంగా నియోజకవర్గంలోని మూడు మండలాలలో అన్ని గ్రామాలలో పార్టీనాయకులు జగన్‌పై సమరభేరి మోత మోగించారు.

## సాతులూరు జడ్‌పి హైస్కూల్‌లో స్కూల్‌గేమ్స్ పోటీలు

నాదెండ్ల, సెప్టెంబర్30, ప్రభాతవార్త: సాతులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నియోజకవర్గస్థాయి స్కూల్‌గేమ్స్ ఆటలపోటీలు శనివారం ప్రారంభం అయ్యాయి. ఈ పోటీలను



పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకట్రావు, సాతులూరు ఎంపిటిసి పాటిబండ్ల రాజేశ్వరి, సర్పంచ్ మునుగు శోభారాణి, నాదెండ్ల ఎంఈఓ ఆంజనేయులు, కృష్ణారెడ్డిలు ప్రారంభించారు. ఈ పోటీలలో నియోజకవర్గంలోని 42 పాఠశాలలనుంచి 500మంది క్రీడాకారులు అండర్17, అండర్14 బాలబాలికలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలికల టోర్నమెంట్ కం సెలక్షన్ ఆటలపోటీలు నిర్వహించారు. ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, యోగా, బాల్ బాడ్మింటన్, టెన్నికాయిట్, అథ్లెటిక్స్ పోటీలలో సెలక్షన్స్ నిర్వహించారు. ఈ ఎంపికలో జడ్‌పి హైస్కూల్ వ్యాయామ ఉపాధ్యాయురాలు కె అంజమ్మ, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ గేమ్స్ నియోజకవర్గ కన్వీనర్ షేక్ అచీనయా, జిల్లా ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్ సంఘ అధ్యక్షులు పఠాన్ ఖాదర్‌మస్తాన్, పిఈటిలు జాష్టిశ్రీకాంత్, షేక్‌బాజీ, ఎయంజి రాజు, వేణుగోపాల్, సుబ్బారావు, ఫిలిప్‌రాజు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి పోటీలకు మోడరన్ స్టెల్లార్ విద్యార్థుల ఎంపిక

చిలకలూరిపేటటౌన్, సెప్టెంబర్30, ప్రభాతవార్త: పట్టణంలోని మోడరన్ స్టెల్లార్‌కు చెందిన 8మంది విద్యార్దులు నాదెండ్ల మండలం సాతులూరు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో జరుగుతున్న జిల్లాస్థాయి



వివిధపోటీలకు ఎంపికయ్యారు. అండర్14 త్రోబాల్‌పోటీలలో బాలుర విభాగంలో పి సలీంభాష, పి మోరియా, బాలికల విభాగంలో అమృతి ఎంపికయ్యారు. అండర్14 వాలీబాల్ పోటీలకు డి బోలానథ్, ఎస్‌కె హనీఫ్ ఎంపికయ్యారు. అండర్17 విభాగంలో త్రోబాల్ పోటీలకు ఎస్‌కె మహ్మద్‌ఖాజ, ఎస్‌కె అమన్, ఖోఖో పాటీలకు ఎస్‌కె ఆయేషా ఎంపికయ్యారు. ఈ పోటీలకు ఎంపికైన విద్యార్దులను మోడరన్ విద్యాసంస్థల చైర్మన్ చేబ్రోలు మహేష్, ప్రిన్సిపల్ దేవులపల్లి ఫణికుమార్, పిఈటి జి శ్యాంలు అభినందించారు.

## పేదలకు మేరుగైన వైద్యం లక్ష్యం: ఎంపీపీ

యడ్లపాడు, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి పేదవాడి అరోగ్యంపై ప్రత్యేక శ్రద్ద చూపుతున్నారని, పేదవాడికి మేరుగైన వైద్యం అందజేయాలన్న లక్ష్యంతోనే



జగనన్న అరోగ్య సురక్ష వైద్య శిబిరాలను నిర్వహించుతున్నారని, పేదవాడి వద్దకే కార్పోరేట్ వైద్య సేవలు అందజేయాలన్న లక్ష్యంతో స్దానిక వైద్య శాఖా మాత్యులు విడదల రజని కృషి చేస్తున్నారని ఎంపీపీ పిడతల ఝాన్సీ సాగర్ పేర్కొన్నారు. మండల పరిధిలోని కారుచోల గ్రామం లో శనివారం జగనన్న అరోగ్య వైద్య శిబిరాన్ని ప్రారంభించి అనంతరం అమె ప్రసంగిం చారు. ఈ సందర్భ ంగా అమె మాట్లాడుతూ అన్నిరకాల వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావటం జరిగిదని, కావున ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగ పర్చుకోవాలని సూచించారు.

..కొసమెరుపు : ప్రజా ప్రతినిధులు, స్దానిక ప్రజలు, రోగులు వైద్య శిబిరానికి విచ్చేసిన సంబంధిత క్యాంపు నిర్వహణ స్దానిక వైద్యులు మాత్రం రాకపోవటంతో రోగులకు, ప్రజా ప్రతినిధులను నిరాశ పర్చింది. ఎంతసేపటికి స్దానిక వైద్యులు రాకపోవటంతో ఎంపీపీ వచ్చినందుకు శిబిరాన్ని ప్రారంభించి వెళ్లిపోయారు. బయటి నుండి విచ్చేసిన ఇరువురు డాక్టర్లు మినహా అందరూ సకాలంలో రాకపోవటం ఎవరికి వారుతోచినవిధంగా రావటం ఎవరూ దీనిపై స్పందించక పోవటం విశేషం. స్దానిక వైద్యలు తీరికగా విచ్చేసిందేకాక వివరణ అడుగగా నేను నియోజక వర్గం మొత్తం నేనుసూచుకోవాలి అంటూ వెళ్ళిపోయారు. సాక్షాత్తు వైద్య శాఖ మంత్రి ఇలాకాలోనే వైద్యుల ప్రవర్తన చూసిన ప్రజా ప్రతినిధులు, గ్రామస్దులు ఏమి చెప్పాలో అర్దం కాక విస్తుపోయారు.

## రోడ్డుప్రమాదంలో లారీడ్రైవర్ మృతి

యడ్లపాడు, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త : యడ్లపాడు గ్రామ సమీపంలోని జాతీయ రహదారి నక్కవాగు వద్ద పాల లారీ అదుపుతప్పి ముందు లారీని ఢీకున్న సంఘటన శనివారం చోటుచేసు కుంది.



సంఘటనకు సంబంధి ంచి స్దానిక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం విశాఖపట్నం నుండి తమిళనాడు గులక రాయి లోడుతో వెళుతున్న లారీ యడ్లపాడు సమీపంలోకి వచ్చేసరికి ఒక్కసారిగా షడన్ బ్రేక్ వేయగా వెనుక నుండి గుంటూరు నుండి ఒంగోలు వెళుతున్న పాలట్యాంకర్ అదుపుతప్పి బలంగా ఢీకొనటంతో లారీ నుజ్జు నుజ్జు అయి ంది. పాలట్యాంకర్ డ్రైవర్ క్యాబిన్‌లోనే ఇరుక్కుపోయి మృతి చెందటం జరిగిందన్నారు. పాలట్యాంకర్ డ్రైవర్ ఎమ్ వెంకటేశ్వరరావు(25) కృష్ణా జిల్లా చల్లపల్లి గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించటం జరిగిందన్నారు. తమిళనాడుకు చెందిన లారీ వెంటనే సంఘటనా స్దలం నుండి పారిపోయే క్రమంలో హైవే పెట్రోల్ వాహనం సిబ్బంది వెంబడించి గణపవరం గ్రామం వద్ద అదుపులోకి తీసుకొని స్దానిక స్టేషన్‌కు తరలించటం జరిగిందన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల, మాచర్ల, చిలకలూరిపేట, నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

## తెదేపా ఆధ్వర్యంలో 'మోత మోగింది'

నరసరావుపేట, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త : టిడిపి రాష్ట్ర డాక్టర్ సెల్ ఉపాధ్యక్షులు డాక్టర్ కడియాల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలోశనివారం స్దానిక జిల్లా పార్టీ కార్యాలయంలో మోత మోగింది కార్యక్రమం నిర్వహించారు.



ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులువేములవల్లి వెంకట నర్సయ్య, డాక్టర్ కడియాల లలిత్, కొట్టా కిరణ్, క్రాంతి, సిపిఐ నాయకులు కాసా రాం బాబులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ కడియాల మాట్లాడుతూ నారా బ్రాహ్మణి ఇచ్చిన మొదటి పిలుపుకు రాష్ట్ర వ్యాప్తంగా విశేషమైన స్పందనవచ్చిందని తెలిపారు. స్వచ్చందంగా అన్ని వర్గాల ప్రజలు బైటకు వచ్చి ఈ కార్యక్రమం విజయవంతం కావటం జరిగిందన్నారు. 2024ఎన్నికలలో వైకాపాకు ఓటమి భయం పట్టుకుందన్నారు. మాజీ సిఎం చంద్రబాబు మహిళలకు ప్రవేశపెట్టిన బాబు ష్యూరిటీ, భవితకు గ్యారంటీ అనే కార్యక్రమం సూపర్‌హిట్ కావటంతో ఆయనను జైలుకు పంపారని విమర్శించారు. ఆయన తిరిగి బైటకు రావటం రాష్టానికి సియం కావటం తధ్యమని ఈ సందర్భంగా డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు అన్నారు.

## విజేతలకు బహుమతులు అందజేత

నరసరావుపేట, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త : మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో ఏర్పాటు చేసిన వినాయకచవతివేడుకలలో విజేతలైన వారికి భారీగా బహుమతులను ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా పంపిణిచేసారు. మండల పార్టీ నాయకులతో కలిసి ఆయన గణనాథున్ని



దర్శించుకున్నారు. నిర్వాహక కమిటి సభ్యులు నిర్వహించిన వివిధ పోటీలతో పాటు లక్కీడ్రాలో విజేతలైన వారికి ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి స్పోర్ట్స్ సైకిల్, బ్రీఫ్‌కేస్‌లతో పాటు వివిధ బహుమతులను అందించారు. వారిని అభినందించారు. గ్రామాలలో కులమతాలకు అతీతంగా నిర్వహిస్తున్న వేడుకలు అద్భుతంగా ఏర్పాటు చేసారని తెలిపారు. ప్రతి ఏడాది వినాయకచవతి వేడుకలను ఏర్పాటు చేసి భక్తితో పాటు వివిధ పోటీలు నిర్వహించటం, పండుగ ఐక్యంగా జరుపుకోవటం అభినందనీయమని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో కమిటి సభ్యులతో పాటు గ్రామ పెద్దలు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## త్రికోటేశ్వరుని ఆలయ హుండీల లెక్కింపు

నరసరావుపేట, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త : మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన కోటప్పకొండలో వేంచేసియున్న త్రికోటేశ్వరునిఆలయంలో శనివారం హుండీ లెక్కింపులు నిర్వహించారు. ఆలయ ఇవో గొలమారి శ్రీనివాసరెడ్డి పర్యవేక్షణలో అధికారులు వై వెంకయ్య ఆలయ ధర్మకర్తమండలి సభ్యులు



బ్యాంకు సిబ్బంది సమక్షంలో కార్యక్రమం జరిగింది. హుండీలకు సంబంధించి రూ.47,33,348లు, అన్నదానం హుండీ ద్వారా రూ.4,10,521లు రెండు హుండీలు కలిపి మొత్తం రూ.51,43,869లు కాగా 3నెలల కాలనికి ఈ మొత్తం భక్తులు ఆలయానికి విరాళంగా సమర్పించారని ఇవో జి. శ్రీనివాసరెడ్డి తెలిపారు. బంగారం 17గ్రా ములు, వెండి 280గ్రాములు రావటం జరిగిందని వారు వివరించారు. కార్యక్రమంలో ఆలయ కార్యాలయం మేనేజర్ నాగిరెడ్డి, ఉద్యోగులు మల్లిఖార్జునరావు సిబ్బంది పాల్గొన్నారు.

## జెఎన్‌టియు యూనివర్సిటీ భవన నిర్మాణం పనుల పరిశీలన

నరసరావుపేట, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త : జెఎన్టీయు యూనివర్శిటి భవనాల నిర్మాణ పనులను శనివారం ఎమ్మెల్యే డాక్టర్‌గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డితో పాటు జెఎన్టీయు యూనివర్శిటి ఉన్నతాధికారులు శనివారం పరిశీలించారు. వైస్‌ఛాన్సలర్ జివిఆర్ ప్రసాద్‌రాజు, ఏపిఎస్‌సిహెచ్‌ఈ ఛైర్మన్



హేమచంద్రారెడ్డి, ఇంజనీర్లు కార్యక్రమంలో పాల్గొన్నారు. కళాశాల లోని తరగతి గదులను, ఇంజనీరింగ్ విభాగాలు, ల్యాబ్, సిసి రోడ్డులు, స్పోర్ట్స్ కాంప్లెక్స్ తదితర పనులను వారు పరిశీలించి చర్చించారు. అదే విధంగా కళాశాలలో నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి వాటిని పరిష్కారించాలని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి ఉన్నతాధికారులను కోరారు. అదే విధంగా జరుగుతున్న పనులను వేగ వంతంగా, క్వాలిటీగా ఉండే విధంగా చూడాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యేడాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డితో పాటు అధికారులు, ఇంజనీర్లు, వైకాపా నాయకులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## కపలవాయి విజయకుమార్‌కు గోల్డెన్ ఐకాన్ అవార్డు

నరసరావుపేట టౌన్, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త : యునైటెడ్ ఎగ్జిబిషన్స్ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహించినకార్యక్రమంలో రాష్ట్ర బులియన్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు



కపలవాయి విజయకుమార్‌కు గొల్డెన్ ఐకాన్ అవార్డు లభించింది. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత విజయకుమార్ మాట్లాడుతూ భారతదేశంలో అతిపెద్ద నగల ప్రదర్శన కార్యక్రమంచైన్నైలో నిర్వహించారని తెలిపారు. ది జ్యుయలరీ డైమండ్ అసోసియేషన్ మరియు చైన్నై ఫెడరేషన్ సంయుక్తంగా ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసారని వివరించారు. దక్షిణ భారత నగల ప్రదర్శనకు కేంద్రంగా నిర్వహించారన్నారు. దశబ్దాలుగా బంగారు వర్తకంలోఅందిస్తున్న సేవలకు గుర్తింపుగా తనకు కమిటి సభ్యులు గొల్డెన్ అవార్డును అందించారని ఈ సందర్భంగా అవార్డు గ్రహీత కపలవాయి విజయకుమార్ తెలిపారు.

## ఎంఎస్ స్వామినాథన్ సంస్మరణ సభ

నరసరావుపేట టౌన్, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త : ఎంఎస్ స్వామినాథన్ సంస్మరణ సభను స్దానిక శాఖ గ్రంథాలయంలో శనివారం నిర్వహించారు. శ్రీనాథ సాహితీ పరిషత్ ఆధ్వర్యంలో ప్రముఖులు పొన్నపాటి ఈశ్వర్‌రెడ్డి, బత్తుల మురళి, స్వర్ణ చినరామిరెడ్డి, షేక్ బాజీ, ఈవూరి వెంకటరెడ్డి, ఎడ్లపాటి రాధ, ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు. స్వామినాథన్ చిత్రపటానికి వారు పూలమా లలు వేసి నివాళి తెలిపారు. స్వామినాథన్ జీవిత విశేషాలను, వ్యవసాయ రంగానికి వారు చేసిన కృషి వివరించారు.

## సిఎం జగన్‌రెడ్డికి ప్రజలు గుణపాఠం చెప్పటం ఖాయం

వినుకొండ, సెప్టెంబర్30, ప్రభాతవార్త: నియంత పాలన చేస్తున్న ఏపీ సైకో సీఎం జగన్‌రెడ్డికి ప్రజలు గుణపాఠం చెప్పడం ఖాయమని శావల్యాపురం మండల తెదేపా అధ్యక్షులు గుంటూరు సాంబశివరావు అన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్ట్‌ను ఖండిస్తూ జిల్లా తెదేపా అధ్యక్షులు జీ.వీ ఆంజనేయులు



ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శనివారం 18వ రోజుకు చేరాయి. దీక్షల్లో శావల్యాపురం మండల తెదేపా నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో వైకాపాను తరిమి తరిమి కొట్టేందుకు అన్ని వర్గాల ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. జగన్ పాలనలో రాష్ట్రంలో శాంతిభద్రలు, ప్రజాస్వామ్యం ఖూనీ అవుతుందన్నారు. చంద్రబాబుపై నిరాధారమైన కేసులు మోపి అన్యాయంగా జైలుకు పంపారని ఆవేదన వ్యక్తం చేశారు. తెదేపాను రాజకీయంగా ఎదురో్కలేక ఇటువంటి దొడ్డిదారి దొంగ రాజకీయాలు జగన్‌రెడ్డి చేస్తున్నారని మండిపడ్డారు. ప్రపంచం మొత్తం చంద్రబాబుకు అండగా ఉండి పోరాడుతుందని సింహంలా బయటకొచ్చి జగన్ అక్రమ, దోపిడి, అన్యాయాలను ప్రజాక్షేత్రంలో ఎండగడుతారన్నారు. కార్యక్రమంలో శావల్యాపురం మండల నాయకులు గడిపూడి విశ్వనాథం, గోరంట్ల హనుమంతరావు, గద్దె వీరమస్తానరావు, అమృతపూడి కోటయ్య, దొడ్డ ఏడుకొండలు, గోనుగుంట్ల ధనుంజయరావు, ఆదినారాయణ, బొల్లా పేరయ్య, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యం, పరిసరాల పరిశుభ్రత పాటించాలి

నూజెండ్ల, సెప్టెంబర్30, ప్రభాతవార్త:_: మండలంలోని తలార్లపల్లి, జంగాలపల్లి గ్రామాల్లో పాఠశాల విద్యార్థులకు స్వచ్ఛత హి సేవ కార్యక్రమంపై అవగాహన కార్యక్రమం జరిగింది. మండల రిసోర్స్ సమన్వయకర్త కంచర్ల సుబ్బరామయ్య, ఐటిసి, సెర్ ్ప ఆధ్వర్యంలో విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు.




కార్యక్రమం లో జిల్లా నీరు, పారిశుద్ధ్య కమిటీ హెచ్‌ఆర్‌డి రమేష్, పంచాయితీ కార్యద ర్శులు చెన్నారావు, వెంకటే శ్వర్లు, ఐటిసి ప్రతినిధులు ప్రదీప్, ఏసోబు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు ప్రారంభం

నరసరావుపేట టౌన్, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త : పట్టణంలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎమ్మెల్యే డాక్టర్‌గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, జాయింట్ కలెక్టర్ శ్యాంప్రసాద్‌లు ప్రారంభించారు. స్దానిక బాబాపేట పిహెచ్‌సి కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. ప్రతి వ్యక్తి ఆరోగ్యంగా ఉండేందుకు జగనన్న సురక్ష మొదటి అడుగు అని తెలిపారు. ఒక్క రోజు నిర్వహించి వదిలివేసే కార్యక్రమం ఇది కాదని పేర్కొన్నారు. 45రోజుల పాటు నిర్వహించే ఆరోగ్య సురక్షను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ క్యాపులలో 5వేల మంది డాక్టర్లు, సిబ్బందితో 1.67కోట్ల కుటుంబాలను కవర్ చేయటం జరుగుతుందన్నారు. 172రకాల



మందులతో 10,574 ఉచిత ఆరోగ్య సురక్ష జరుగుతుందని, 542 అర్బన్ హెల్త్ క్లినిక్స్ వారీగా షేడ్యుల్ ప్రకారం వైద్య శిబిరాలలో వైద్య సేవలు అందిస్తున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వైద్యులు డా.గీతాంజలి. నాగ శ్రీనివాసరావు, హర్షవర్ధన్‌రెడ్డి, నాగేశ్వరరావులతో పాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత పాటించాలి

నరసరావుపేట టౌన్, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త : స్దానిక శ్రీ సుబ్బరాయఅండ్ నారాయణ కళాశాల ఎన్‌సిసి ఆఫీసర్, మేజర్‌బిఎస్‌ఆర్‌కె రాజు ఆధ్వర్యంలో శనివారం స్వచ్ఛహీ సేవ కార్యక్రమ అవగాహన, ర్యాలీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూదేశ ప్రధాని నరేంద్రమోడీ ఆదేశాల మేరకు దేశ వ్యాప్తంగా సెప్టెంబర్15 నుండి గాంధీ జయంతి అక్టోబర్ 2 వరకు పరిసరాలపరిశుభ్రత పాటించాలని తెలిపారు. నివాసం ఉండే ప్రదేశాలను పరిశుభ్రం చేయాలన్నారు. స్వచ్ఛమైన గాలి, నీరు, పరిసరాలనుబాగు చేసుకోవాలని మేజర్ బిఎస్‌ఆర్‌కె రాజు సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ మల్లయ్య, వైస్ ప్రిన్సిపల్ సుధీర్, డా.మహేష్, ముద్దా రమేష్, ఎన్‌సిసి క్యాడెట్స్ పాల్గొన్నారు.

## పంట నమోదు ఈకెవైసీ ప్రక్రియ పరిశీలన

పిడుగురాళ్ళ , సెప్టెంబర్ 30, ప్రభాతవార్త: పిడుగురాళ్ళ మండలంలో పంట నమోదు ఈకేవైసీ ప్రక్రియను మండల వ్యవసాయాధికారి శనివారం పరిక్షించారు. సబంధిత గ్రామ సహాయకులను



సాంకేతిక పరమైన సమస్యలు ఏమైనా ఉన్నాయేమో అడిగి తెలుసుకున్నారు. ఈ క్రాఫ్ బుకింగ్ నమోదు చేసుకోవడం వలన ధాన్యం కొనుగోలు, ఉచిత పంట భీమా. సేన్నా వడ్డీ రుణాలు. పంటనష్టాలు. వ్యవసాయ ఉత్పాదకాలు మీద రాయితీ వస్తుందని వ్యవసాయాధికారి అన్నారు. ప్రతి ఒక్క రైతు పంట నమోదు చేసుకున్న తరువాత తప్పనిసరిగా ఈకేవైసి కూడా చేయించుకోవాలని తెలియజేసారు. రైతు భరోసా కేంద్రంనకు రైతు వచ్చేటప్పుడు తప్పకుండా ఆధార్‌కార్డుజిరాక్స్, 1బి పట్టా పాస్‌బుక్ జిరాక్స్, ఆర్ఓఎఫ్ఆర్ పట్టా, ఎండోమెంట్ రసీదు జిరాక్స్ తెచ్చుకోవాలని అన్నారు.

## అక్రమ కేసులకు భయపడేది లేదు

### టీడీపీ నియోజకవర్గ పరిశీలకుడు రాజా మాష్టారు

మాచర్ల, సెప్టెంబరు 30 ప్రభాతవార్తః అక్రమ కేసులకు బయపడేది లేదని టీడీపీ నియోజకవర్గ పరిశీలకుడు రాజా మాష్టారు అన్నారు. శనివారం పట్టణంలో టీడీపీ నేతలు నిర్వహించిన రిలే నిరాహార దీక్ష శిబిరంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రాన్ని ఎన్నో విధాలుగా అభివృద్ధి చేసిన మంచి మనిషి చంద్రబాబునాయుడును అక్రమ అరెస్ట్‌తో జైలులో పెట్టారన్నారు. త్వరలోనే





చంద్రబాబునాయుడు కేసుల నుంచి బయటపడి కడిగిన ముత్యంలా వస్తారన్నారు. మనమంతా చంద్రబాబుకు అండగా ఉండాలన్నారు. సైకో పాలనను ఎప్పుడు ఇంటికి పంపిద్ధామా అని ప్రజలు ఎదురుచూస్తున్నారన్నారు. అందరం కలిసికట్టుగా ఉండి పోరాడాలని పిలుపునిచ్చారు. టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డిని రానున్న ఎన్నికల్లో అఖండ మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు.

**రాత్రి వేళ మోత మోగించారు**

చంద్రబాబు అరెస్ట్‌కు నిరసనగా శనివారం రాత్రి టీడీపీ నేతలు మాచర్ల పట్టణంలో మోత మోగిద్దాం కార్యక్రమం నిర్వహించారు. విజిల్స్ వేస్తూ తమ నిరసనను వ్యక్తం చేశారు. జై చంద్రబాబు అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కొమెర దుర్గారావు, సాతులూరి కుమార్, పంగులూరి అంజయ్య, నేరేటి వీరాస్వామి యాదవ్, సంబోజు వేణు, మద్దికర వెంకటరామిరెడ్డి, సైదారావు, వెంకటేశ్వర్లు శ్రీను, గోళ్ల సురేష్ యాదవ్, నాగూర్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

# రామ్‌చరణ్ సరసన బాలీవుడ్ యంగ్ బ్యూటీ!



మెగాస్టార్ రామ్‌చరణ్ ప్రస్తుతం శంకర్ దర్శకత్వంలో గేమ్ చేంజర్ మూవీ చేస్తున్నారు. దిల్ రాజు నిర్మిస్తున్నారు. ఈ మూవీ లో కియారా అద్వానీ హీరోయిన్‌గా నటిస్తుండా, వచ్చే ఏడాది ఆడియెన్స్ ముందుకు తీసుకురావటానికి సన్నాహాలు చేస్తున్నారు.. ఈ మూవీ అనంతరం బుచ్చిబాబు సానతో తన తదుపరి చిత్రాన్ని రామ్ చేయబోతున్నారు. ఆయన కెరీర్‌లో 16వ మూవీగా ఈచిత్రం రూపొందుతోంది. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ కలిసి వృద్ధి సినిమాస్ ప్రొడక్షన్ నెం1గా వెంకట సతీష్ కిలారు భారీగా నిర్మించనున్నారు. ఈచిత్రం భారీ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఉంటుందని తెలిసింది. ఈ మూవీలో హీరోయిన్‌గా యువనటి రాష తడానిని తీసుకోనున్నారు అదేది తాజాగా టాలీవుడ్ టాక్‌గా ఉంది.. రాషపై ఫొటో షూట్ కూడ నిర్వహించారని తెలిసింది.. అయితే ఈమూవీలో నటిస్తుందా లేదా అనేది మేకర్స్ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు..రాష తడాని బాలీవుడ్ సీనియర్ నటి రవీనాటండాన్ కుమార్తె.. త్వరలో సెట్స్ మీదకు వెళ్లనున్న ఈమూవీకి ఏఆర్ రెహమాన్ సంగీతం అందించబోతున్నారు.

# మంచు విష్ణు 'కన్నప్ప'లో మోహన్‌లాల్

డైనమిక్ హీరో మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్టు కన్నప్ప తెలిసిందే.. ఈసినిమా గురించి వస్తున్న అప్‌డేట్స్ అందరినీ ఆశ్చర్యపరుస్తున్నాయి.. రోజురోజుకీ ఈసినిమాపై అంచనాలు పెరిగిపోతున్నాయి. పాన్‌ఇండియా సినిమాగా కన్నప్పను మంచు విష్ణు తీర్చిదిద్దుతున్నారు. అవా ఎంటర్‌టైన్‌మెంట్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్లపై విష్ణు మంచు ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. మహాభారత్ సిరీస్ ఫేమ్ ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నారు.. మంచు విష్ణు ఈసినిమాను భారీస్థాయిలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. హై టెక్నికల్ వాల్యూస్‌తో కన్నప్ప సినిమా రాబోతోంది.. ఈమూవీలో ప్రభాస్ కూడ ఓ ముఖ్యపాత్రను పోషించబోతున్న సంగతి తెలిసిందే.. తాజాగా మరో



స్టార్ హీరో ఈసినిమాలోకి వచ్చారు. మాలీవుడ్ సూపర్‌స్టార్, కంప్లీట్ యాక్టర్ మోహన్‌లాల్ సైతం కన్నప్పలో ముఖ్యపాత్రలో నటిస్తున్నారు.. ఈమేరకు మంచు విష్ణు రీసెంట్‌గా మోహన్‌లాల్‌ను కలిశారు.. ఈమేరకు వీరిద్దరూ కలిసి దిగిన ఫొటోలు నెట్టింట్లో చక్కర్లు కొడుతున్నాయి... ప్రస్తుతం కన్నప్ప టీం న్యూజిలాండ్‌లో ఉంది.. పరుచూరి గోపాలకృష్ణ, విజయేంద్రప్రసాద్, తోటపల్లి సాయినాథ్, తోట ప్రసాద్, నాగేశ్వరరెడ్డి, ఈశ్వర్‌రెడ్డి ఇలా అందరూ కలిసి ఈస్క్రిప్టును అద్భుతంగా మలిచినట్టు మంచు విష్ణు తెలిపారు. ముమ్మందు మరిన్ని అప్‌డేట్స్‌తో కన్నప్ప మీద అంచనాలు పెంచబోతున్నారు.

# 'రాక్షస కావ్యం' రిలీజ్ డేట్

అక్టోబర్ 6న రిలీజ్ కావాల్సిన రాక్షస కావ్యం సినిమా మరో వారం పాటు ఆలస్యంగా అక్టోబర్ 13న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ప్రేక్షకులకు సిల్వర్‌స్క్రీన్‌మీద సరికొత్త సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ ఇచ్చేందుకు పోస్ట్‌ప్రొడక్షన్‌లో మరింత క్వాలిటీ కోసం వారం రోజులు రాక్షస కావ్యం మూవీ రిలీజ్ డేట్‌ను అక్టోబర్ 13న ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నామని మేకర్స్ తెలిపారు. అభయ్ నవీన్, అన్వేష్ మైఖేల్, పవన్ రమేష్, దయానంద్‌రెడ్డి, కుశాలిని, రోహిణీ ప్రధానపాత్రల్లో నటిస్తున్నారు.. ఈచిత్రాన్ని గరుడ ప్రొడక్షన్స్, పింగో పిక్చర్స్, సినీవ్యాలీ మూవీస్ బ్యానర్లలో



దాముదెడ్డి, శింగనమల కల్యాణ్ నిర్మిస్తున్నారు. నవీన్‌రెడ్డి, వసుంధరదేవి సహనిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. ఉమేష్ చిక్కు ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్.. రాక్షస కావ్యం చిత్రాన్ని దర్శకుడు శ్రీమాన్ కీర్తి రూపొందించారు. రా అండ్ రస్టిక్ మూవీగా ఇది ప్రేక్షకుల్లో మంచి క్రేజ్ తెచ్చుకుంది.. ఈసినిమా నుంచి రిలీజ్ చేసిన ట్రైలర్, టీజర్‌కు మంచి స్పందన వచ్చింది.. అమ్మ పాట విలన్స్ అంథెమ్ పాటలు ఇన్‌స్టెంట్ హిట్ అయ్యాయి.. ట్రైలర్ రిలీజ్ చేసిన ప్రముఖ నిర్మాత దిల్ రాజు ఈసినిమా ఇవాల్టి ట్రెండ్కుఉ కావాల్సిన సినిమా అంటూ అభినందనలు తెలిపారు. ఈ అంచనాలన్నీ అక్టోబర్ 13న థియేటర్లలో రీచ్ అవుతాయని మూవీ టీమ్ నమ్మకంతో చెబుతున్నారు.



న్యూ ఫొటో షూట్ అనన్య నాగళ్ల

నైట్రో స్టార్ సుధీర్‌బాబు, యాక్టర్ ఫిల్మ్‌మేకర్ హర్షవర్ధన్ దర్శకత్వంలో చేస్తున్న యూనిక్ యాక్షన్ థ్రిల్లర్ మామ మశ్చీంద్ర.. శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్ఎల్‌పిపై నిర్మాతలు సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్మోహన్‌రావు నిర్మించారు. ఈచిత్రం టీజర్, ట్రైలర్‌తో పాజిటివ్ బజ్ క్రియేట్ చేసింది.. తెలుగు, హిందీ భాషల్లో రూపొందిన ఈచిత్రాన్ని సృష్టి సెల్యులాయిడ్ సోనాలి నారందగ్, సృష్టిసమర్పిస్తున్నారు. అక్టోబర్ 6న విడుదల కానున్న నేపథ్యంలో హీరోయిన్‌గా నటించిన ఈషారెబ్బా మీడియాతో మాట్లాడారు.

# సర్‌ప్రైజ్ చేస్తుంది



**ఈ ప్రాజెక్టులోకి ఎలా వచ్చారు?**

హర్షవర్ధన్ గారి అమృతం షో నాకు చాలా ఇష్టం.. అలాగే గుండెజారి గల్లంతయ్యింది.. మనం చిత్రాల్లో ఆయన రైటింగ్ నాకుచాలా నచ్చు తుంది.. ఈచిత్రం కోసం ప్రొడక్షన్ టీం నుంచి సంప్రదించారు. హర్షవర్ధన్ గారు డైరెక్టర్‌గా చేస్తున్నారని తెలిసి చాలా ఆనందంగా అన్పించింది.. అయితే ఇందులో విశాలాక్షి పాత్రకే నేను అయితే బావుంటుందని సుధీర్‌బాబుగారు నాపేరు సజెస్ట్‌చేశారని తెలిసి చాలా ఆనందం అన్పించింది

**ఈ కథ విన్నపుడు ఏం అన్పించింది?**

హర్షవర్ధన్‌గారు కథ చెప్పిన పుడు చాలా ఎక్సయిటెడ్‌గా అన్పించింది. చాలా మలు పులు, ఎంటర్‌టైన్‌మెంట్ ఉన్న కథ ఇది.. అవుట్‌పుట్ చూసిన తర్వాత ఎక్సయిట్‌మెంట్ ఇంకా పెరిగింది.. ఆయన చెపిపంది చాలా క్లియర్‌గా క్లారిటీతో తీశారు.కామెడీ, ఎమోషన్స్ ఫన్.. అన్నీ ప్రేక్షకులు కచ్చితగా ఎంజాయ్ చేస్తారు.

**రైటర్ డైరెక్టర్ కావటం వలన పాత్రలను ఇంకా వివరంగా రాసుకునే అవకాశం ఉందా?**

ఉంటుంది.. ఇందులో ప్రతిపాత్రకు ఒక ప్రాముఖ్యత ఉంటుంది. ఒక బ్యాక్ స్టోరీ ఉంటుంది. ప్రతి పాత్రకు లేయర్స్ ఉన్నాయి. సుధీర్‌బాబుగారు ట్రిపుల్ రోల్ చేస్తున్నారు. ఆయన లుక్స్‌తోపాటు డైలాగులు కూడ డిఫరెంట్‌గా ఉంటాయి.

**ఇందులో సర్‌ప్రైజ్ చేసే ఎలిమెంట్స్ ఏముంటాయి?**

ఇందులో ప్రతి పది నిముషాలకు ఒక సర్‌ప్రైజ్ ఎలిమెంట్ ఉంటుంది.. చాలా ట్విస్ట్ అండ్ టర్న్లు ఉంటాయి.

**ఇందులో మీ పాత్ర ఎలా ఉంటుంది?**

ఇందులో నా పాత్ర వైరల్ విశాలక్షి తను టిక్‌టాక్ వీడియోలు చేస్తుంది.. ఇలాంటి పాత్ర చేయటం నాకు కొత్తగా ఉంటుంది.. ఇందులో కొన్ని వైలర్‌గా ఉండే వీడియోస్ చేశాను.. నా పాత్ర చాలా హైపర్‌గా ఉంటుంది..

**ఇందులో సుధీర్‌బాబు ఒక గెటప్‌లో బాయ్‌ఫ్రెండ్‌గా, మరో గెటప్‌లోఫాదర్‌గా కన్పించటం ఎలా అన్పించింది?**

సుధీర్‌బాబుగారు ఇందులో చాలా కొత్తగా కన్పిస్తారు. దుర్గా గెటప్ సెట్స్‌లోకి వచ్చినపుడు అసలు గుర్తుపట్టలేకపోయాను.. ఆయన సుధీర్‌బాబు అని తెలిసి ఆశ్చర్యపోయాను.. సినిమా చూస్తున్నపుడు కూడ ప్రేక్షకులకు ఆ సర్‌ప్రైజ్ ఉంటుంది.. సుధీర్‌బాబుగారు చాలా అద్భుతంగా నటించారు.

**హర్షవర్ధన్ డైరెక్షన్‌లో చేయటం ఎలా అన్పించింది?**

డైరెక్టర్‌గారు సెట్స్‌లో చాలా కూల్‌గా ఉంటారు. ఏదైనా సీన్ బావొచ్చిందంటే చాలా ఎక్సయిట్ అవుతారు.. బావుందని చెబుతారు.. తనకి ఇలాంటి ఎక్స్‌ప్రెషన్ కావాలని చాలా కూల్‌గా వివరిస్తారు.. ఈ కథని చాలా క్లారిటీగా అద్భుతంగా తీశారు.

**మీ కెరీర్ పట్ల సంతృప్తిగా ఉన్నారా?**

ఈ జర్నీలో కొన్ని మంచి పాత్రలు సినిమాలు చేశాను.. అరవింద సమేత చాలా పేరు తెచ్చింది. అలాగే దయ వెబ్‌సిరీస్‌లోకూడ మంచి రోల్ చేశాను.. దీనికి చాలా మంచి స్పందన వచ్చింది.. మరిన్ని మంచి పాత్రలు చేయాలని ఉంది.. కరోనా తర్వాత ఆరు సినిమాలు , ఇటు వెబ్‌సిరీస్‌లు రెండూ చేసుకునే ఆప్షన్ ఓపెన్ అయ్యింది..

**తదుపరి ప్రాజెక్టుల గురించి?**

తమిళంలో విక్రమ్ ప్రభుతో ఓ ప్రాజెక్టులో చేస్తున్నాను. తెలుగులో మరో మూవీ స్టార్ట్ అవుతుంది.

# సస్పెన్స్ థ్రిల్లర్‌గా 'అన్వేషి'

విజయ్ చరణ్ దాట్ల, సిమ్రాన్ గుప్తా, అనన్య నాగళ్ల హీరోహీరోయిన్లుగా రూపొందుతున్నచిత్రం అన్వేషి.. అరుణశ్రీ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై విజె ఖన్నా దర్శకత్వంలో టి.గణపతిరెడ్డి నిర్మిస్తున్నారు. ఈమూవీని ప్రపంచ వ్యాప్తంగా నవంబర్ 10న గ్రాండ్ రిలీజ్‌కు సిద్ధమవుతోంది.. ఈసందర్భంగా నిర్మాత గణపతిరెడ్డి మాట్లాడారు. నిర్మాతగా అన్వేషి తనకు తొలిచిత్రమన్నారు. మా డైరెక్టర్ మంచి కథ,స్క్రీన్‌ప్లేతో మంచి సినిమా చేశారన్నారు. షూటింగ్ పూర్తయిందని తెలిపారు. నవంబర్ 10న విడుదల చేస్తున్నామని వివరించార. హీరో విజయ్, హీరోయ్ స్రిమాన్ అద్భుతంగా నటించారని తెలిపారు. ఇప్పటికే విడుదలైన టీజర్, పాటలకు మంచి స్పందన వచ్చిందన్నారు. పోస్ట్‌ప్రొడక్షన్ కార్యక్రమాలు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. త్వరలోనే సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలను తెలియజేస్తామన్నారు. చైతన్ భరద్వాజ్ సంగీతం అందిస్తున్నారు. దర్శకుడు విజె ఖన్నా మాట్లాడుతూ, మా అన్వేషి సినిమా కథపై పూర్తి నమ్మకంతో ఉన్నామని, ఈ అవకాశం ఇచ్చిన నిర్మాతగారికి థాంక్స్ అన్నారు. అలాగే సహనిర్మాతలు అందరూ తనకెంతో సపోర్ట్‌గా నిలిచారన్నారు. హీరో విజయ్, సిమ్రాన్ గుప్తా చక్కగా నటించారని చెప్పారు. అనన్య నాగళ్ల



ఈసినిమాలో కీ పాత్రలో నటించారని, ఆమె చుట్టూనే కథ ఉంటుందన్నారు. నవంబర్ 10న ప్రేక్షకుల ముందుకు రాబోతున్నామని, అందరికీ నచ్చేలా ఉంటుందన్నారు.

# 'ఉస్తాద్ భగత్‌సింగ్' ఇంటెన్స్ షూటింగ్ కంప్లీట్


పవన్‌కళ్యాణ్, హరీష్‌శంకర్ క్రేజీ కాంబినేషన్‌లో పవర్ ప్యాక్డ్ మాసీవ్ యాక్షనర్ ఉస్తాద్ భగత్ సింగ్.. పవర్‌స్టార్ పవర్‌ఫుల్ పెర్ఫామెన్స్‌తో యాక్షన్ ప్యాక్డ్ షెడ్యూల్‌ను పూర్తిచేసుకుంది. రానున్న రోజుల్లో ఎక్సయిటింగ్ అప్‌డేట్స్‌తో వస్తామని మేకర్స్ తెలిపారు. వర్క్ జరుగుతున్న తీరుతో యూనిట్ ఆనందం వ్యక్తంచేస్తోంది. గబ్బర్‌సింగ్ లాంటి సెన్సేషనల్ హిట్ తర్వాత పవన్



కల్యాణ్, హరీష్ శంకర్ కాంబినేషన్‌లో వస్తున్న చిత్రమిది.. ఈసినిమా గ్లింప్స్‌కు అన్నివైపుల నుంచి మంచి స్పందన వస్తోంది. ముఖ్యంగా పవన్‌కళ్యాణ్ మళ్లీ పోలీసుగా అలరించబోతున్నారు. టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీమూవీ మేకర్స్‌ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది.. నవీన్ యెర్నేని, వై.రవి శంకర్ నిర్మిస్తున్న ఈభారీ బడ్జెట్ ఎంటర్‌టైనర్‌లో శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తోంది.. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు.

# 'మేడమ్ చీఫ్ మినిస్టర్' ప్రారంభం

ఎస్ఆర్‌పి ప్రొడక్షన్స్ బ్యానర్‌పై తొలి చిత్రంగా రూపొందుతున్న చిత్రం మేడమ్ చీఫ్‌మినిస్టర్. శనివారం హైదరాబాద్ అన్నపూర్ణ స్టూడియోస్‌లో పూజా కార్యక్రమాలతో మొదలైంది.. డాక్టర్ సూర్య రేవతి మెట్టకూరు కథానాయికగా నటిస్తూ స్వీయ దర్శకనిర్మాణంలో ఈచిత్రం తెరకెక్కుతోంది.. పూజా కార్యక్రమాల అనంతరం తొలిసన్నివేశానికి రేవతి క్లాప్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మంత్రి పట్నం మహీందర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని యూనిట్‌కు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, రేవతిగారి మాటల్ని పట్టి చూస్తే సొసైటీకి సంబంధించిన చిత్రంగా అన్పించిందన్నారు. 5 భాషల్లో రూపొందుతున్న ఈచిత్రం మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నానని అన్నారు. నటి, దర్శక, నిర్మాత రేవతి మాట్లాడుతూ, బాగా చదువుకోవాలనే తపనలో అమెరికా వెళ్లి.. సక్సెస్‌ఫుల్‌గా చదువు పూర్తిచేశానని అన్నారు. ఎగ్జిక్యూటివ్



ఎంబిఎ చేశానని తెలిపారు. పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్‌లో డాక్టరేట్ చేశానని పరిచయంచేసుకున్నారు. దేశం కోసం ఏంచేయాలని అనుకుంటున్న తరుణంలో చాలా ఆలోచలునా న్నయని, ఓ గ్రామాన్ని దత్తత తీసుకున్నానని అన్నారు. అక్కడ ప్రభుత్వం పాఠశాలను కార్పొరేట్‌తో సమానంగా అభివృద్ధి చేశానని తెలిపారు. ఇప్పటికి 5 గ్రామాలను దత్తత తీసుకున్నట్టు తెలిపారు. ఏడేళ్లుగా నా సేవలకు గుర్తింపుగా రాష్ట్రపతి నుంచి అవార్డు వచ్చిందన్నారు. ప్రస్తుత పరిస్థితులను చూసి ఓ సినిమా ద్వారా ఆ పరిస్థితులను చెప్పాలనిపించి సినిమా చేయటం జరిగిందన్నారు.. అందుకే మేడమ్ చీఫ్‌మినిస్టర్‌ను ప్రారంభించినట్టు తెలిపారు. కమర్షియల్ ఎలిమెంట్స్‌తో ఈచిత్రం ఉంటుందన్నారు. యువతకు బాగా కనెక్ట్ అవుతుందనానరు. ఇది పొలిటికల్ డ్రామా కాదని, పబ్లిక్ మూవీ అన్నారు. ప్రపంచలో ఇండియా గొప్పదని చెప్పాలి.. అదే నా గోల్ అన్నారు. మరిన్ని వివరాలను త్వరలో తెలియజేస్తామన్నారు. సుహాస్‌మీరా, ఎస్‌బిరామ్ తదితరులు పాల్గొన్నారు.

**నవీన్ చంద్ర, స్వాతిరెడ్డి ప్రధానపాత్రల్లో నటిస్తున్న మంత్ ఆఫ్ మధు.. విమర్శకుల ప్రశంసలు పొందిన భానుమతి అండ్ రామకృష్ణ చిత్రానిన అందించిన దర్శకుడు శ్రీకాంత్ నాగోతి ఈచిత్రానికి రచన, దర్శకత్వం వహించారు. యశ్వంత్ ములుకుట్ల క్రిషివ్ ప్రొడక్షన్స్, హ్యాండ్ పిక్డ్ స్టోరీస్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు. సుమంత్ దామ సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. రఘువర్మ పేరూరిఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన పాటలు, ట్రైలర్ మంచి స్పందన రాబట్టాయి. ఈచిత్రం అక్టోబర్ 6న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానున్న నేపథ్యంలో నిర్మాత యశ్వంత్ మీడియాతో ముచ్చటించారు. ఆయన మాటల్లోనే..**

# 'మంత్ ఆఫ్ మధు' గొప్ప అనుభూతిని అందిస్తుంది...

మంత్ ఆఫ్ మధు ఒక లైఫ్ డ్రామా. ప్రతి ఒక్కరి లైఫ్‌లో హనీమూన్ పీరియడ్ ఉంటుంది.. ఆది బ్యూటిఫుల్‌గా ఉంటుంది.. అయితేఅది లైఫ్‌లాంగ్ ఉండాలని లేదు.. దీంతోపాటు ఎత్తుపల్లాలు ఉంటాయనేది వాస్తవం.. ఈ వాస్తవాన్ని చూపించే ప్రయత్నం చేసిన చిత్రమిది..థియేటర్ గొప్ప ఎక్స్‌పీరియన్స్ ఇచ్చే సినిమా.. దాదాపు అన్ని లైవ్ లొకేషన్స్‌తోపాటు సింక్ సౌండ్‌తో షూట్ చేశాం.. ఆలా ఎఫర్ట్ పెట్టాం. అచ్చు రాజమణి అద్భుతమైన సంగీతం అందించారు. ఆడియెన్స్‌కు మంచి డిఫరెంట్ ఎక్స్‌పీరియన్స్ ఇస్తుంది.. ముఖ్యంగా ఈసినిమా స్క్రీన్‌ప్లే చాలా కీలకంగా ఉంటుంది.. రవికాంత్‌గారు అద్భుతంగా చేశారు. దర్శకుడు శ్రీకాంత్, హర్ష ఇలా మా టీం అంతా దాదాపు రెగ్యులర్‌గా కలిసే క్లోజ్ ఫ్రెండ్స్.. నవీన్‌గారికి ఈ కథ చెప్పినపుడు ఆయనకు చలా నచ్చింది.. ఈ కథకి సరిపోయే మంచి పెర్ఫార్మర్ తను.. తర్వాత స్వాతిగారు ప్రాజెక్టులోకి వచ్చారు. ఇద్దరుబెస్ట్ పెర్ఫామెన్స్ చేరిన తర్వాత ప్రాజెక్టు మరింత ఎక్సయిటెడ్‌గా అన్పించింది.. మంచి కంటెంట్ ఇవ్వటంపై మా దృష్టి ఉంటుంది.. కథ నుంచి ప్రతి విషయంపై జాగ్రత్త తీసుకుంటాం.. సినిమాకు సంబంధించిన ప్రతి ప్రాసెస్‌ను ఎంజాయ్ చేస్తాను.. సినిమాను త్వరగా చేసేయటం కంటే మంచి కంటెంట్ ప్రొడ్యూస్ చేసే జర్నీని చాలా ఆస్వాదిస్తాను. మధు పాత్రను శ్రియాని తీసుకోవటం అమెరికా నుంచి వచ్చిన అమ్మాయి కావాలి.. అదే సమయంలో నటన వచ్చిఉండాలి.. అలా శ్రేయాని తీసుకోవటం జరిగింది.. ఈ పాత్రను తను చాలా అద్భుతంగా చేసింది.. అక్టోబర్ 6న సినిమాలు ఎక్కువ ఉన్నప్పటికీ థియేటర్స్ సమస్య లేదు. సినిమాలు నాలుగున్నా మన ఆడియెన్స్ ఎవరు అనేది ఎంపిక చేసుకోవటం చాలా ముఖ్యం. మా ఆడియెన్స్‌ని ఎంపిక చేసుకున్నాం.. మా జోనర్ చాలా డిఫరెంట్. ట్రైలర్ విడుదలైన తర్వాత మరింత బజ్ పెరగటం ఆనందంగా ఉంది. బిజినెస్ పరంగా చాలా హ్యాపీగా ఉన్నాం. తర్వాతి ప్రాజెక్టుల విషయానికొస్తే కొన్ని ఆలోచనలు ఉన్నాయి. .అయితే మాదృష్టి 'మంత్ ఆఫ్ మధు'పైనే ఉంది.



# న్యూయార్క్ నగరాన్ని ముంచెత్తిన వరదలు

**వాషింగ్టన్, సెప్టెంబరు 30:** శుక్రవారం కురిసిన భారీ వర్షాలకు అమెరికా ఆర్థిక రాజధాని న్యూయార్క్ అతలాకుతలమైంది. నగరంలోని ప్రధాన కూడళ్ల, ఎయిర్‌పోర్టులు, సబ్‌వేలతో పాటు వీధులన్నీ నీటమునిగాయి. అక్కడి డ్రైనేజీ వ్యవస్థ అధ్వానంగా ఉండటంతో నీరు మొత్తం రోడ్లపైకి చేరడంతో వాహనాలు, పాదచారుల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన నగరాల్లో



ఒకటిపైగా ఆర్థిక రాజధాని కానీ అక్కడ ఓ మోస్తు వర్షం కురిసినా మహానగరం కాస్త మురికివాడను తలపిస్తుంది. నిన్నరాత్రి కురిసిన వానకు న్యూయార్క్ పరిస్థితి దాదాపుగా ఇలాగే మారింది. ఒకపక్క ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానలు మరోపక్క ముంచుకొస్తున్న వరదలు అక్కడి ప్రజాజీవనాన్ని అతలాకుతలం చేశాయి. ఇక అక్కడి రహదారుల్లో దృశ్యాలను చూస్తే ఇది న్యూయార్క్ నగరమేనా అనిపించక మానదు. వరదనీటి మధ్యలోనే నిలిచిపోయిన కారు నుంచి ప్రయాణికుడిని భుజాన మోసుకుంటూ బయటకు తీసుకొచ్చారు. వరద ప్రభావానికి నగర వీధులు కొలనులు తలపిస్తున్నాయి. వరదనీటిలో ముందుకెళుతున్న బస్సులోకి నీళ్ల ప్రవాహంలా వస్తున్నాయి. విరామం లేకుండా కురుస్తున్న వర్షాలకు నగరవాసులంతా ఇంటికే పరిమితమయ్యారు. ఎవరైనా బయటకు వెళ్లాలంటే నడుము లోతు వరకు చేరిన నీటిలో ఎదురీదుకుంటూ వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. పైన వాన, కింద వరద. మధ్యలో న్యూయార్క్ నగర పరిస్థితి అద్దం పడుతూ సోషల్ మీడియాలో వీడియోలు తెగ హల్‌చల్ చేస్తున్నాయి. స్థానిక వాతావరణ శాఖ కూడా అత్యవసరమైతే తప్ప ఎవరినీ బయటకు రావద్దని హెచ్చరించింది. ఎయిర్‌పోర్టులు, సబ్‌వేలు, రైల్వేస్టేషన్ల పరిస్థితి అయితే మరింత దారుణంగా ఉంది. అడుగువేయడానికి కూడా లేకుండా ఎక్కడికక్కడ నీరు చేరింది. అక్కడి మెట్లపై నీరు ప్రవాహం చూస్తే అవేవో జలపాతాలను చూసిన భావన కలుగుతోందని ఇంతగా అభివృద్ధి చెందిన దేశంలోనే పరిస్థితి ఇలా ఉంటే ఎలా అని ఈ వీడియోలను చూసిన నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు.



# రెండువేల కరెన్సీనోట్ల మార్పిడి గడువు పెంపు

## ఆర్బీఐ ప్రాంతీయకార్యాలయాల్లోను అనుమతి

## ఏడవ తేదీ వరకూ మాత్రమే మార్పిడికి వెసులుబాటు

**ముంబయి, సెప్టెంబరు 30:** దేశవ్యాప్తంగా రెండువేల రూపాయల కరెన్సీనోట్లు మార్పిడి గడువును రిజర్వుబ్యాంకు పొడిగించింది. అక్టోబరు ఏడవ తేదీవరకూ ఈనోట్లను మార్పిడిచేసుకోవడం, లేదా బ్యాంకుశాఖల్లో డిపాజిట్‌చేసుకోవచ్చని వెల్లడించింది. ఈమేరకు శనివారం మార్గదర్శకాలు జారీచేసింది. ఎక్కువ డినామినేషన్ ఉన్న ఈనోట్లను ఆర్‌బిఐకి చెందిన 19 శాఖల్లోను మార్పిడిచేసుకోవచ్చని, అయితే సమీపంలోని వాణిజ్యబ్యాంకుల్లో మాత్రం నోట్లమార్పిడిని నిలిపివేస్తున్నట్లు వెల్లడించింది. నిర్దిష్టమైన గడువు తేదీ ముగుస్తున్నందున మరింతగా వెసులుబాటు కల్పిస్తున్నట్లు ఆర్‌బిఐ వివరించింది. ఈనెల ఏడవ తేదీవరకూ ఆర్బీఐ ప్రాంతీయ కార్యాలయాల్లోనే మార్పిడి ఉంటుందని సూచించింది. ఇకపై 2వేల నోట్లు రద్దవుతాయని కూడా స్పష్టంచేసింది. గరిష్టంగా 20వేల రూపాయలవరకూసమీప బ్యాంకుల్లో మార్పిడిచేసుకోవచ్చని తెలిపింది. అయితే డిపాజిట్లకు మాత్రం ఎలాంటి పరిమితులు లేవని, ఎన్ని నోట్లతో అయినా డిపాజిట్‌చేసుకోవచ్చని వివరించింది. వ్యక్తులు, సంస్థలు, కార్యాలయాలు వంటివికూడా రరెండువేల రూపాయల నోట్లను ఇండియా పోస్ట్‌ద్వారా కూడా పంపించుకోవచ్చు. వీటిని 19 ఆర్బీఐ కార్యాలయాల్లో ఎక్కడయినా మార్చుకోవచ్చు లేదా నేరుగా వారి బ్యాంకు ఖాతాలకు ఆర్బీఐ ఇష్యూ కార్యాలయాలనుంచి జమ అవుతాయన్నారు. ఇప్పటివరకూ 96శాతం రెండువేల రూపాయల బ్యాంకునోట్లు జమ అయ్యాయని ఆర్బీఐ తెలిపింది. కోర్టులు, దర్యాప్తు ఏజెన్సీలు, ప్రభుత్వశాఖలు లేదా ఇతర ప్రభుత్వ అథారిటీ, దర్యాప్తు చేస్తున్న విభాగాలు కూడా ఈ మొత్తాలను 19 ఆర్బీఐ ఇష్యూ కార్యాలయాల్లో జమచేయాలని ఎలాంటి పరిమితులు, ఆంక్షలు లేవని వివరించింది. ఇప్పటివరకూ ఆర్బీఐకి 3.56 లక్షలకోట్ల రెండువేల రూపాయల కరెన్సీనోట్లు చెలామణిలో ఉంటే ఇప్పటివరకూ 3.42 లక్షలకోట్లు జమ అయ్యాయని, కేవలం 0.14 లక్షలకోట్లు మాత్రమే చెలామణిలో ఉన్నట్లు తెలిపింది. దీన్నిబట్టిచూస్తే 96శాతం 2వేల రూపాయలనోట్లు తిరిగి బ్యాంకు శాఖల్లో జమ అయినట్లు ఆర్బీఐ వివరించింది. ఆర్బీఐ ప్రాంతీయ కార్యాలయాల్లో మాత్రం తదుపరి ఉత్తర్వులు వెలువడేంతవరకూ బ్యాంకునోట్ల మార్పిడి ఉంటుందని ఈ సౌకర్యం అమలులో ఉంటుందని వివరించింది. నోట్ల ప్రక్షాళనలో భాగంగా ఆర్బీఐ రెండువేల రూపాయలను చెలామణినుంచి ఉపసంహరిస్తున్నట్లు గత మేనెల 19వ తేదీ ప్రకటించింది. సెప్టెంబరు 30వరకూ గడువుప్రకటించి తర్వాత అందుతున్న విజ్ఞప్తులమేరకు ఏడవ తేదీవరకూ పాక్షికంగా పొడిగించింది. ఈ ఎక్కువ డినామినేషన్ కలిగిన నోట్లు లావాదేవీల్లో ఉపయోగించడంలేదని,

అందువల్ల వీటి ఉత్పత్తి వ్యయంకంటే చెలామణి తక్కువ ఉన్నందున వాటిని రద్దుచేసేందుకు నిర్ణయించింది. ఇతర డినామినేషన్ల నోట్లు అన్నీ చెలామణిలోనే ఉంటాయని వివరించింది. 2016 నోట్ల రద్దు తర్వాత కరెన్సీ కొరతను అధిగమించేందుకుగాను రిజర్వుబ్యాంకు రెండువేల రూపాయల నోట్లను చెలామణిలోకి తెచ్చిందని ఆనాడు బ్యాంకు గవర్నర్ శక్తికాంత దాస్ వెల్లడించారు. కరెన్సీ పర్యవేక్షణ చర్యల్లో భాగంగా వీటిని అమలుచేస్తున్నట్లు తెలిపారు.



# ముగిసిన పంజాబ్ రైతుల మూడు రోజుల రైల్‌రోకో ఆందోళన

**ఛండీఘర్, సెప్టెంబరు 30:** పంజాబ్ రైతులు మూడురోజులపాటు నిర్వహించిన వివిధ ప్రాంతాల్లోని రైల్‌రోకో ఆందోళనను శనివారం ముగించారు. ఈ మూడురోజుల ఆందోళన కారణంగా పంజాబ్, హర్యానాల్లో పలు రైళ్ల రాకపోకలకు అంతరాయం కలిగింది. తద్వారనా ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులుపడ్డారు. కేంద్రానికి వ్యతిరేకంగా రైతు సంఘాల నాయకులు తమ డిమాండ్లు పరిష్కరించాలని పట్టుబడుతూ ఆందోళనకు దిగారు. వీటిలో గిట్టుబాటుధరకు చట్టబద్ధత కల్పించాలని, అలాగే ఢిల్లీ సరిహద్దుల్లో నిర్వహించిన ఆందోళన సందర్భంగా కేసుల ఎత్తివేత హామీని అమలుచేయాలని, వరదలకు నష్టపోయిన రైతులకు రుణాలు మాఫీచేయాలని కోరారు. గురువారంప్రారంభం అయిన ఈ ఆందోళన రైళ్లరాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగించింది. కొన్ని రైళ్లను రద్దుచేస్తే, మరికొన్నింటిని రూటు మార్చారు. మరికొన్నింటిని పాక్షికంగా మాత్రమే నడిపారు. మొత్తం 581 ప్యాసింజర్‌రైళ్లు, 17 గూడ్స్‌రైళ్ల రాకపోకలకు అంతరాయం కలిగింది. మొత్తం 376 రైళ్లు రద్దయ్యాయి. 89 రైళ్లు పాక్షికంగా రద్దయ్యాయి. 46 రైళ్లు కొద్దిదూరం మాత్రమే నడిపారు. 70 రైళ్లను పాక్షికంగా రూట్లు మార్చేసారు. ఫరీద్‌కోట్, స్రామాలా,మోగా, హోషియార్ పూరన, గురుదాస్‌పూర్, జలంధర్, తరన్‌తరన్, సంగ్రూర్, పాటియాలా, ఫిరోజ్‌పూర్, భటిండా, అమృత్‌సర్ ప్రాంతాల్లోని రైల్వేస్టేషన్లలో ఈ ఆందోళనలు జరిగాయి. అంబాలా, ఫిరోజ్‌పూర్ రైల్వే డివిజన్లలో ఈ రైళ్ల రద్దు ఆందోళన తీవ్ర ఆటంకాలు, నష్టాలను కలిగించింది.

# 3 నెలల్లో 4 విజయాలు మోడీ భాయ్‌తోనే సాధ్యం

## ప్రధానిపై హోంమంత్రి అమిత్ షా ప్రశంసలు

**గాంధీనగర్, సెప్టెంబరు 30:** ప్రధాని నరేంద్రమోడీపై కేంద్ర హోంమంత్రి అమిత్‌షా పొగడ్తల వర్షం కురిపించారు. కేవలం 3 నెలల వ్యవధిలో పార్లమెంట్ నూతన భవనం, చంద్రయాన్ 3, జి20 సదస్సు, మహిళా రిజర్వేషన్ బిల్లు నాలుగు



విజయాలు నమోదు చేశారని కొనియాడారు. ఇంకెవరికైనా అయితే 50 ఏళ్లు పట్టేదని అమిత్ షా అన్నారు. అహ్మదాబాద్‌లో శనివారం నిర్వహించిన సభలో ఈ మేరకు ఆయన మాట్లాడారు. భారత అంతరిక్ష పరిశోధన సంస్థకు ప్రధాని మోడీ పునరుజ్జీవనం పోశారని, శాస్త్రవేత్తల్లో స్ఫూర్తి నింపారని అమిత్‌షా అన్నారు. జి20 సదస్సు ద్వారా అభివృద్ధి చెందిన అభివృద్ధి చెందుతున్న దేశాల వైపు భారత్ ఉంటుందన్న సందేశాన్ని పంపారని చెప్పారు. కొత్త పార్లమెంట్ భవనంలో అడుగుపెట్టడమే కాకుండా మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించి బిల్లుకు ఆమోదం తెలిపి చరిత్ర లిఃంచారన్నారు. ఇవన్నీ కేవలం 3 నెలల వ్యవధిలో పూర్తి చేశారని, ఇంకెవరికైనా ఇందులో ఒక్క పని పూర్తి చేయాలన్నా 50 ఏళ్లు పడుతుందన్నారు.

# స్వామినాథన్‌కు కన్నీటి వీడ్కోలు

## చెన్నైలో అధికార లాంఛనాలతో అంత్యక్రియలు

**చెన్నై, సెప్టెంబరు 30:** హరిత విప్లవ పితా మహుడు, వ్యవ సాయ శాస్త్రవేత్త పరి శోధకులు ఎంఎస్ స్వామి నాథన్‌కు ఘనంగా తమిళ నాడు ప్రభుత్వం అంతిమ వీడ్కోలు పలికింది. శనివారం ప్రభుత్వ లాంఛ నాలతో ఆయన అంత్య క్రియలు నిర్వహించారు. రిజర్వు పోలీస్ దళం ఆయన మృతికి సంతాపసూచకంగా స్వామినాథన్ చితివద్ద గాలిలోకి కాల్పులు జరిపి గౌరవ వందనంచేసింది. బీసెంట్‌నగర్ విద్యుత్ స్మశాన వాటికలో ఆయన కుటుంబసభ్యుల పర్యవేక్షణలో స్వామినాథన్ అంత్యక్రియలు ముగిసాయి. 98ఏళ్ల వయసులో వృద్ధాప్యసమస్యలతో స్వామినాథన్ కన్నుమూసిన సంగతి తెలిసిందే. 1927 ఆగస్టు 7వ తేదీ జన్మించిన ఈ వ్యవసాయ పితామహుడు 98వ ఏట ఈనెల 28వ తేదీ చెన్నైలోని ఆయన నివాసంలోనే కన్నుమూసారు. తమిళనాడు గవర్నర్ ఆర్‌ఎన్‌రవి శనివారం స్వామినాథన్ భౌతికకాయాన్ని సందర్శించి ఘన నివాళులు అర్పించారు. ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ ముందురోజే అధికారిక లాంఛనలతో అంత్యక్రియలు నిర్వహిస్తామని ప్రకటించారు. సుస్థిర ఆహారభద్రతకోసం అవిరళ కృషిచేసిన ఆయన యునెస్కో ఫెలోషిప్‌తో నెదర్లాండ్స్‌లోని అగ్రికల్చరల్ యూనివర్సిటీలో చేరి అక్కడ బంగాళదుంప జన్యుపరిణామంపై అధ్యయనం చేశారు. అక్కడి నుంచి కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్‌లో చేరి పిహెచ్‌డి పూర్తిచేశారు.



# వాగ్నార్ చీఫ్‌గా ట్రోషెవ్ నియామకం

**మాస్కో, సెప్టెంబరు 30:** కాంట్రాక్టుయుద్ధసైన్యం విభాగం వాగ్నార్‌గ్రూపు అధిపతి ప్రిగోజిన్ అనుమానాస్పద మృతి తర్వాత ఆ కిరాయి సైనిక దళ బాధ్యతలను అదే సేనలో కీలక విభాగం దళపతి అయిన ఆండ్రి ట్రోషెవ్‌కు అప్పగించారు. రష్యా అధినేత పుతిన్ ఈమేరకు ప్రకటించారు. రష్యా సైన్యంలో గతంలో అధికారిగా ఉన్న ట్రోషెవ్ 2014నుంచి వాగ్నర్‌గ్రూపులోప్రధాన పాత్రలో ఉన్నాడు. వాగ్నర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ హోదాలో సిరియాలో పోరాట కార్యకలాపాలను పర్యవేక్షించారు. ఆయనపై ఐరోపా సమాఖ్య ఆంక్షలుసైతం విధించిందివ. ఇకనుంచి ఉక్రెయిన్‌లోపోరాటంకొనసాగించే వాగ్నర్‌గ్రూపుదళాలకు నాయకత్వం వహించాలని ట్రోషెవ్‌ను పుతిన్ ఆదేశించినట్లు తేలింది.

# బిజెపి అధికారంలోకి రాగానే ఇంటికో ఉద్యోగం

## మధ్యప్రదేశ్ సిఎం శివరాజ్‌సింగ్ చౌహాన్ ఎన్నికల హామీలు

**భోపాల్, సెప్టెంబరు 30:** రాష్ట్ర శాసనసభకు ఎన్నికలు సమీపిస్తుండటంతో రాష్ట్ర ముఖ్యమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ రాష్ట్రంలో బిజెపి మరోసారి అధికారంలోకి వస్తుందని ప్రకటించారు. ఈ సారి తమ ప్రభుత్వం ప్రతి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తుందని హామీలు కుమ్మరించారు. నిరుద్యోగ సమస్యను నిర్మూలించడంలో చౌహాన్‌ప్రభుత్వం ఘోరంగా విఫలం అయిందన్న కాంగ్రెస్ విమర్శలకు ధీటుగా శివరాజ్‌సింగ్ ఈ హామీలనుప్రకటించారు. రాష్ట్రప్రజల జీవన సమస్యలను తక్షణమే తొలగిస్తామని, అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇస్తామని, దీనివల్ల నిరుద్యోగ సమస్య కట్టడిచేయగలుగుతామన్నారు. అలాగే వలసలను కూడా నివారించగలుగు తామన్నారు. స్వయం సహాయక బృందాలు, ఉదయమ్ క్రాంతియోజన లేదా ప్రభుత్వ ఉద్యోగం వీటిపరిధిలో ప్రతి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం తప్పనిసరిగా అందుతుందన్నారు. గిరిజన ప్రాబల్యం అధికంగా ఉన్న ఆలిరాజ్‌పూర్‌జిల్లాలో ఆయన ఎన్నికల ర్యాలీలో పాల్గొని ప్రసంగించారు. ప్రజలకు సేవ చేసేందుకు, మధ్యప్రదేశ్ పుడమితల్లికి మరిన్ని సేవలందించేందుకు ముఖ్యమంత్రిగా మళ్లీ తిరిగి వస్తామని చెప్పారు. అయితే కాంగ్రెస్ ప్రచారప్రతినిది కెకెమిశ్రా మాత్రం ఇలాంటివన్నీ ఎన్నికలప్పుడే గుర్తుకువస్తాయని ప్రచారంకోసం మాత్రమేనని ఎద్దేవా చేసారు. శివరాజ్‌సింగ్‌ప్రభుత్వం నిరుద్యోగసమస్యలను పెంచిందని, గడచిన 18 ఏళ్లలో నియామక ప్రక్రియలు లేవని ఆరోపించారు. ఇపుడు మరోసారి నిరుద్యోగ యువ తను మోసంచేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. మధ్య ప్రదేశ్‌లో అసెంబ్లీ ఎన్నికలు ఈ ఏడాది నవంబరులో నిర్వహించాల్సి ఉంది.

# బిజెపి ఎంపి వికృత చేష్టలు

## అందరి ముందే మహిళా ఎమ్మెల్యేపై చేతులు వేసిన వైనం



**లక్నో, సెప్టెంబరు 30:** ఆయన ఒక బాధ్యతాయుతమైన ఎంపి స్థానంలో ఉన్నారు. ఒక బహిరంగ సమావేశంలో ఆ ఎంపి చేసిన వికృత చేష్టలు ప్రస్తుతం తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. పక్క సీట్‌లో ఉన్న మహిళా ఎమ్మెల్యేపట్ల తీవ్ర అసభ్యంగా ప్రవర్తించాడు. ఇందుకు సంబంధించిన దృశ్యాలను అక్కడే ఉన్న ఓ వ్యక్తి వీడియో తీసి సోషల్ మీడియాలో పెట్టడంతో వైరల్ అవుతోంది. దీంతో సదరు బిజెపి ఎంపిపై నెటిజన్లు తీవ్రస్థాయిలో విరుచుకుపడుతున్నారు. మహిళా ఎమ్మెల్యే అన్న గౌరవం లేకుండా ప్రవర్తించిన ఎంపి పట్ల తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ ఘటన ఉత్తర్‌ప్రదేశ్‌లో చోటు చేసుకుంది. ఉత్తర్‌ప్రదేశ్‌లోని అలీగఢ్‌లోని శ్రీరామ్ బాంక్వెట్ హాల్‌లో సెప్టెంబరు 25వ తేదీన పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ్ జయంతి సందర్భంగా ఓ కార్యక్రమాన్ని నిర్వహించగా అందులో ఈ సంఘటన జరిగింది. ఈ కార్యక్రమాన్ని కోల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అనిల్ పరాషర్ ఏర్పాటు చేశారు. కార్యక్రమానిఇ ఉత్తర్‌ప్రదేశ్ మంత్రివర్గంలోని పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపిలు, స్థానిక మేయర్ సహా చాలా మంది హాజరయ్యారు. ఈ సందర్భంగా అందరూ కూర్చొని మాట్లాడుతూ ఉండగా అలీగఢ్ ఎంపి సతీశ్‌గౌతమ్, మహిళా ఎమ్మెల్యేముక్తారాజా పక్కన కూర్చున్నారు. ఈ క్రమంలోనే ఎంపి సతీశ్ గౌతమ్ ఆ ముక్తా రాజా పట్ల అనుచితంగా ప్రవర్తించారు. మహిళా ఎమ్మెల్యే భుజాలపై రెండు చేతులు వేసి గట్టిగా నొక్కినట్లు ఆ వీడియోలో కనిపిస్తోంది. ఎంపి సతీశ్‌గౌతమ్ చేష్టలకు ఎమ్మెల్యే ముక్తారాజా షాక్ అయ్యారు. వెంటనే తేరుకుని తీవ్ర అసౌకర్యానికి గురైన ఎమ్మెల్యే తనను తాను ఎంపి చేతుల నుంచి విడిపించుకున్నారు. అనంతరం అక్కడి నుంచి పక్కకు వెళ్లి వేరే సీటులో కూర్చున్నారు. ఆ సమావేశంలో అంత మంది నేతలు ఉన్నా ఎంపి సతీశ్‌గౌతమ్ ఈ విధంగా ప్రవర్తించడం తీవ్ర వివాదాస్పదమయింది. అయితే ఎంపి సతీశ్‌గౌతమ్ చేసిన పనిని అక్కడే ఉన్న కొంత మంది తమ ఫోన్లలో వీడియోలు తీసి సోషల్ మీడియాలో ఉంచారు. దీంతో ఆ వీడియో ప్రస్తుతం వైరల్‌గా మారింది. దీంతో ఎంపి సతీష్‌గౌతమ్‌ను నెటిజన్లు దారుణంగా ట్రోల్ చేస్తున్నారు. ఇక ఈ వీడియోను ట్విటర్‌లో ఉంచిన ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ సదరు ఎంపిపై తీవ్ర విమర్శలు గుప్పించింది. బిజెపి ఎంపి చేసిన పనికి సదరు మహిళా ఎమ్మెల్యే తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని పేర్కొంది. బిజెపి నేతలు ఒక ఎమ్మెల్యే పట్లనే ఈ విధంగా ప్రవర్తిస్తే ఇక సామాన్య కార్యకర్తలు, జనం సంగతి ఏమిటని ప్రశ్నించింది. అలాంటిది ఆలోచించుకోవడానికి తీవ్ర జుగుప్సా కరంగా ఉంటుందని మండిపడింది. ఒక బహిరంగ కార్యక్రమంలో ఎమ్మెల్యేకే ఇలా వేధింపులు తప్పకపోతే సామాన్య మహిళలు, బాలికలు సురక్షితంగా ఉంటారా అని ప్రశ్నించింది. ఇలాంటి ఘటనలు సమాజానికే అవమానమని పేర్కొంది.

# సైఫర్‌కేసులో ఇమ్రాన్, ఖురేషిలపై ఎఫ్ఐఎ ఛార్జిషీట్

**ఇస్లామాబాద్, సెప్టెంబరు 30:** పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్, మాజీ విదేశాంగమంత్రి షా మహమూద్ ఖురేషిలు సైఫర్‌కేసులో నిందితులుగా చేర్చినట్లు దర్యాప్తు సంస్థ ఎఫ్ఐఎ వెల్లడించింది. అధికారిక రహస్యాలను బయటికి లీక్‌చేసారని అప్పట్లో ఇరువురిపైనా కేసులునమోదయ్యాయి. ఈకేసును సైఫర్ కేసుగా దర్యాప్తు సంస్థలు పేరుపెట్టాయి. ఫెడరల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ తన ఛార్జిషీట్‌ను దాఖలుచేసింది. ప్రస్తుతం మాజీ ప్రధాని పిటిఐ అధినేత ఇమ్రాన్‌తోపాటు ఆయన డిప్యూటి ఖురేషిని జైలులో జ్యుడిషియల్ రిమాండ్‌లో ఉంచారు. ఇరువురిప్రమేయంపై విచారణచేసేందుకు పాకిస్థాన్‌ప్రభుత్వం ఒక ప్రత్యేక అధికారిక రహస్యాల కేసుల విచారణకోర్టు ఏర్పాటుచేసింది. 70 ఏళ్ల ఇమ్రాన్ గతనెలలోనే అరెస్టు అయ్యారు. అధికారిక రహస్యాలను ఉద్దేశ్యపూర్వకంగానే లీక్‌చేసారని ఆయనపై అభియోగాలునమోదయ్యాయి. గత ఏడాది మార్చినెలలో



వాషింగ్టన్‌లో ఉన్న పాక్ దౌత్యకార్యాలయంనుంచి వీటిని లీక్‌చేసిందని అభియోగపత్రంలో నమోదుచేసింది. ఎఫ్ఐఎ విచారణకోర్టుకు పిటిషన్ దాఖలుచేస్తూ చట్టపరంగా ఇద్దరిపైనా చర్యలు తీసుకోవాలని వాదనలు వినిపించింది. పిటిఐ మాజీ ప్రధాన కార్యదర్శి అసద్ ఉమర్‌ను ఈ నిందితుల జాబితాలో చేర్చలేదు. మాజీ ప్రిన్సిపల్ కార్యదర్శి అజమ్‌ఖాన్‌ను మాత్రం సాక్షిగా ఎఫ్ఐఎ నమోదుచేసింది. అలాగే ఇమ్రాన్‌ఖాన్, ఖురేషిలు ఇద్దరుచేసిన ప్రసంగాలను ఆంగ్లంలో తర్జుమాచేసి నివేదికలిచ్చింది. మొత్తం 28 మంది సాక్షులను విచారించినట్లు ఛార్జిషీట్‌లో వెల్లడించింది.

విదేశాంగకార్యదర్శి అసద్ మాజిద్, మాజీ విదేశాంగ కార్యదర్శి సోహైల్ మహమూద్, అదనపు విదేశాంగ కార్యదర్శి ఫైసల్ నియాజ్ తిర్మిజీలను కూడా సాక్షుల జాబితాలో చేర్చింది. అంతకు ముందు ఈనెల 26వ తేదీ మూడోసారి ఖాన్‌ను రిమాండ్‌కు పంపించింది. ఆయన జ్యుడిషియల్ రిమాండ్ ప్రాథమికంగా ఈనెల 13,ఆ తర్వాత 26వరకూ పొడిగించింది. ఇమ్రాన్‌ఖాన్‌ను అట్టాక్ జైలునుంచి అదియాలా జైలుకు మార్చారు. అంతకుముందు ఉగ్రవాద కేసుల విచారణకోర్టు ఇమ్రాన్ మరికొందరిపై విచారణచేసింది. ఇమ్రాన్‌కు జైలుశిక్ష విధించింది.

# విపత్తు బాధితులకు రూ.4500 కోట్ల ప్యాకేజి

**సిమ్లా, సెప్టెంబరు 30:** రాష్ట్రంలో ఇటీవలికాలంలో వర్షాలవల్ల సంభవించిన విపత్తులకు నష్టపోయినన ప్రజలను ఆదుకునేందుకు వెయ్యికోట్లతో ఎంఎన్‌రేగా పథకంతోసహా 4500 కోట్లప్రత్యేక ప్యాకేజిని ముఖ్యమంత్రి ప్రకటించారు. మొత్తంప్యాకేజిలో 3500 కోట్లు విపత్తు బాధిత ప్రజలకు పంపిణీచేస్తారు. మరో వెయ్యికోట్ల రూపాయలను మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీచట్టం కింద ప్రహరీ గోడల నిర్మాణానికి వినియోగించాలని ఆయన తెలిపారు. ఇళ్లు, వ్యవసాయం లేదా ఇతర రకాల భూమిలేదా పంటలు దెబ్బతిన్న బాధిత ప్రజలందరికీ ఆదాయపరిమితితో సంబంధం లేకుండాప్రత్యేక ప్యాకేజినుంచి సాయం అందుతుందన్నారు. 3500 ఇళ్లు పూర్తిగా ధ్వంసం అయ్యాయని, 123 వేలు పాక్షికంగా దెబ్బతిన్నాయని, సర్వీసుల తాత్కాలిక పునరుద్ధరణకోసం తమ ప్రభుత్వం ఇప్పటివరకూ 1850 కోట్లు తన సొంతనిధులనుంచి వెచ్చించిందని ముఖ్యమంత్రి సుఖ్వీందర్‌సింగ్ సుఖు తెలిపారు. మరో 1051 కోట్లు విడుదల చేస్తామని ప్రకటించారు. కేంద్రం విడుదలచేసిన 200 కోట్లు ఏమూలకు సరిపోదన్నారు. ఇళ్లుపూర్తిగా ధ్వంసం అయిన వారికి రాష్ట్రప్రభుత్వం కచ్చా, పక్కా ఇళ్లు అనే తేడాలేకుండా ఏడులక్షలకు పెంచిందని, సిమెంట్‌తోపాటు ఉచిత విద్యుత్ నీటి కనెక్షన్లుకూడా అందిస్తున్నట్లు తెలిపారు. పాక్షికంగా దెబ్బతిన్న ఇళ్లకు నాలుగువేలనుంచి లక్షవరకూ, దుకాణాలు, దాబాలకు 6500 నుంచి లక్షవరకూ పరిహారం అందుతుంది. గోశాలలకు మూడువేలనుంచి 50వేలవరకూ సాయం అందించనున్నట్లు సీఎం వెల్లడించారు. ఇక వ్యవసాయం ఉద్యానవన పంటల నష్టా



హిమాచల్ సిఎం సుఖ్వీందర్‌సుఖు

నికి హెక్టారుకు 3615 కోట్ల రూపాయలు 12.5 బిఘానుంచి బీగాకు పదివేలకు పరిహారం పెంచామన్నారు. భూములు కొట్టుకుని పోయిన, నిర్మాణానికి అనువుకాని వ్యక్తులకు గ్రామీణ ప్రాంతాల్లో 135 చదరపు గజాల స్థలం, పట్టణాల్లో 90 గజాల స్థలం కేటాయిస్తామని,పూర్తిగా ధ్వంసం అయిన వస్తువులకు బదులుగా 50వేలు పరిహారం ఇస్తామన్నారు. హిమాచల్ విపత్తును జాతీయ విపత్తుగాప్రకటించాలని, 12వేల కోట్లప్రత్యేక ప్యాకేజిని ప్రకటించాలని కోరుతు ప్రభుత్వ తీర్మానానికి బిజెపి మద్దతు ఇవ్వలేదని వరదనష్టంపైనా రాజకీయంచేస్తోందని విమర్శించారు. విపత్తు నిర్వహణ నిధులు మినహా మరే ఇతర అదనపు సాయం రనాలేదన్నారు. ఆర్థిక సంక్షోభంలో తమ ప్రభుత్వం ఉన్నప్పటికీ విపత్తు బాధిత ప్రజలకు ఇతోధికంగా సాయం అందిస్తోందని పేర్కొన్నారు.

వరదలకారణంగా 290 మంది మృతిచెందారని, 168 సార్లు కొండచరియలు విరిగిపడ్డాయని, 72 సార్లు ఆకస్మిక వరదలు సంభవించి రాష్ట్రాన్ని అతలాకుతలంచేసాయన్నారు.

# మణిపూర్ హింసకు మైన్మార్, బంగ్లాదేశ్ లింకులు

## విదేశీ ఉగ్రసంస్థ సానుభూతిపరుడి అరెస్టు

**ఇంఫాల్, సెప్టెంబరు 30:** మణిపూర్‌లోని కొండప్రాంత జిల్లా చురచాంద్‌పూర్‌లో ఒక ఉగ్ర అనుమానితుడిని అరెస్టుచేయడంతో రెండుదేశాలతో కలిసి ఈ ఉగ్రవాది కుట్రలు పన్నినట్లు జాతీయ దర్యాప్తుసంస్థ గుర్తించింది. నిందితుడికిమైన్మార్, బంగ్లాదేశ్‌లలో కూడా నెట్‌వర్క్ ఉందని మణిపూర్ సంక్షోభాన్ని సొమ్ముచేసుకునేందుకు ప్రత్యేకకుట్రలు పన్నుతున్నట్లు ఎన్ఐఎ అనుమానించింది. నిందితుడు సీమినిన్‌లున్ గాంగ్టే మైన్మార్, బంగ్లాదేశ్‌లలో పనిచేస్తున్న ఉగ్రసంస్థల్లో



కార్యకర్తగా ఉన్నాడని, భారత్‌పై యుద్ధం ప్రకటించాలని, ఇలా మణిపూర్‌లో రేకెత్తిన అశాంతి ఉన్న ప్రాంతాల్లో మరింత హింసకు ఆజ్యం పోస్తూ ప్రజలకు నూరిపోస్తున్నట్లు తేలింది. గాంగ్టే గతజూన్ 22వ తేదీ మణిపూర్‌లోని క్వాక్తాలో జరిగిన కారుబాంబు పేలుడు కేసులో ప్రధాన నిందితుడు. చిన్నపాటి వంతెనవద్ద పార్కుచేసి ఉంచిన స్కార్పియో ఎస్‌యువీ హటాత్తుగా పేలిపోవడంతో హింస మరింతగా ప్రజ్వరిల్లింది. ఇలాంటి దుశ్చర్యలు కేవలం శిక్షణపొందిన ఉగ్రవాదులు మాత్రమే చేస్తారని భావించిన ఎన్ఐఎ ఆదిశగా దర్యాప్తుచేసి ఉగ్రవాదిని పట్టుకుంది.



# తండ్రిపేరు ఉన్నందువల్లనే లైసెన్సు రద్దు

## యుపి ప్రభుత్వంపై బిజెపి ఎంపి వరుణ్‌గాంధీ ఫైర్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 30:** ఉత్తరప్రదేశ్‌లోని అమేథిలో ఉన్న సంజయ్‌గాంధీ ఆసుపత్రి లైసెన్సును రద్దుచేయడంపై ఎంపి వరుణ్‌గాంధీ తన సొంతపార్టీ ప్రభుత్వంపైనే తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేసారు. కేవలం పేరువల్లనే లక్షలాదిమంది ప్రజలకు సేవలందిస్తున్న ఆసుపత్రి లైసెన్సు రద్దుచేయడం సహేతుకం కాదని వరుణ్‌గాంధీ అన్నారు. ఉత్తరప్రదేశ్‌లోని యోగి ప్రభుత్వం ఈ లైసెన్సు రద్దును పునరాలోచనచేయాలని ఎలాంటి సమగ్ర దర్యాప్తులేకుండా ఇలా సస్పెన్షన్ వేటవేస్తే అన్యాయానికి గురిచేసినట్లవుతుందన్నారు. సోషల్‌మీడియా ఎక్స్‌లో పోస్టుచేసిన బిజెపి ఎంపి కేవలం ఆసుపత్రిలో పనిచేస్తున్న 450 మంది ఉద్యోగులు, వారి కుటుంబాలకు తీరని నష్టం కలుగుతుందని, అంతేకాకుండా ప్రతిరోజు లక్షలాదిగా వచ్చే ప్రజలకు ఈ ఆసుపత్రి సేవలను దూరంచేయడమేనని చెప్పారు. మానవత్వంతో కూడిన సేవలు అవసరమని, అంతేకాని అహంతో వ్యవహరించడంవల్ల రోగులు నష్టపోతారని వరుణ్‌గాంధీ పేర్కొన్నారు. ఆసుపత్రి ఉద్యోగులు, వారి కుటుంబసభ్యులు ఈ ఆసుపత్రిని ఎంతమాత్రం మూసివేయవద్దని చేస్తున్న ప్రదర్శన విడియోకూడా పోస్టుచేసారు. డిప్యూటి ముఖ్యమంత్రి బ్రజేష్ పాథక్‌కు లేఖరాస్తూ వరుణ్ గాంధీ లైసెన్సు రద్దుచేయడంవల్ల ఈప్రాంతంలో లక్షలాదిమందిప్రజలకు తీరని నష్టం జరుగుతుందన్నారు. తన తండ్రి మృతిచెందిన తర్వాతనే ఈ ఆసుపత్రికి ఆయన పేరుపెట్టారని ఫిలిబిత్ బిజెపి ఎంపి అయిన వరుణ్‌గాంధీ వివరణ ఇచ్చారు.కాంగ్రెస్ నేత సోనియాగాంధీ ఈ ఆసుపత్రి ట్రస్టుకు ఛైర్మన్‌గా ఉన్నారు. సంజయ్‌గాంధీ మెమోరియల్‌ట్రస్టు పేరిత ఆసుపత్రిని స్థాపించి అమేథిలో సేవలందిస్తున్నారు. పార్టీ నాయకులు రాహుల్, ప్రియాంకగాంధీలుకూడా ట్రస్టు సభ్యులుగా ఉన్నారు.

# దేశంలో కరోనా తాజా కేసులు - 41

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, సెప్టెంబర్30:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశ వ్యాప్తంగా 41 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,98,782కు చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,66,307మంది కోలుకోగా 444మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,32,031కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.82 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,71,587కి చేరగా, 80,22,855 మంది వరకు కోలుకున్నారు. 1,48,561 మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,07,301కి చేరింది.అందులో 68,35,238 మంది కోలుకున్నారు.

# చంద్రబాబు విడుదలవ్వాలని నవీన్ పాదయాత్ర

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో,సెప్టెంబర్ 30, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు నుండి నిర్దోషిగా బయటకు రావాలని ఆయనకు ఆయురోగ్యాలు ప్రసాదించాలని కోరుతూ తెలుగుదేశం పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్‌కుమార్ స్వగ్రామం ఇర్రిపాక గ్రామ శివాలయం వద్ద నుండి పెద్దాపురం మండలం చిన్న తిరుపతిగా పేరు గాంచిన కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వర స్వామి (శృంగార వల్లభ స్వామి) ఆలయానికి పాదయాత్ర చేశారు. మహిళలు యువత ఆయన పాదయాత్రకు మద్దతుగా మంగళ హారతులు, శాలువాలు పూలమాలలతో స్వాగతం పలికారు. నవీన్‌కి సంఘీభావం తెలుపుతూ పలువురు పాదయాత్రలో పాల్గొన్నారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ రూరల్ మాజీ శాసన సభ్యురాలు పిల్లి అనంతలక్ష్మి, ప్రత్తిపాడు టిడిపి ఇంచార్జి వరుపుల సత్యప్రభ, కాకినాడ మాజీ మేయర్ కాకినాడ జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు సుంకర పావని తిరుమల కుమార్, కాకినాడ జిల్లా తెలుగు యువత అధ్యక్షులు యనమల శివరామ కృష్ణన్, నియోజకవర్గ టిడిపి పరిశీలకులు శీలం వెంకటేశ్వరరావు, భారీ ఎత్తున టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీకి నష్టం చేసే హర్షకుమార్ వ్యాఖ్యలను ఖండిస్తున్నాం

## - జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కామన

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో,సెప్టెంబర్ 30, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత హర్షకుమార్ పార్టీలో ఉంటూ పార్టీకి నష్టం కలిగించే విధంగా వ్యాఖ్యలు చేయడాన్ని ఖండిస్తున్నామని డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కామన ప్రభాకరరావు అన్నారు. అమలాపురంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సమావేశం జిల్లా అధ్యక్షులు కామన ప్రభాకరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ప్రభాకరరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో ఉంటూ కాంగ్రెస్ పార్టీలో బాధ్యతాయుతమైన సీనియర్ నాయకులపై విమర్శలు చేస్తున్న హర్షకుమార్ ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రాజమహేంద్రవరంలో హర్షకుమార్ ప్రెస్‌మీట్ పెట్టి చంద్రబాబుకు టిడిపి అనుకూలంగా మాట్లాడమే కాకుండా టిడిపి కోసం పాకులాడుతున్నట్లు అనిపించిందని డాక్టర్ కెవిపి రామచంద్రరావు, పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు, సిడబ్ల్యూసి సభ్యులు రఘువీరారెడ్డి పైన తప్పుడు ఆరోపణలు చేస్తున్న హర్షకుమార్ వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. ఆయన వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీకి నష్టం చేసే విధంగా ఉన్నాయని అధిష్టానం తక్షణం హర్షకుమార్ పైన క్రమ శిక్షణా చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు. హర్షకుమార్ 2013 నుండి 2014 ఎన్నికల సమయంలోనూ, 2019 ఎన్నికల సమయంలోనూ ఆయన పార్టీలో లేరన్నారు. ఎంతోమంది ఇతర పార్టీలకు వెళ్లినా డాక్టర్ కేవీపీ, రుద్రరాజు, రఘువీరారెడ్డి పార్టీలోనే ఉంటూ ఎంతో శ్రమించారని పార్టీ కష్టకాలంలో పని చేసినందుకు గుర్తించి రుద్రరాజుకి పిసిసి పదవి రఘువీరారెడ్డికి అత్యున్నత సిడబ్ల్యూసి సభ్యునిగా పార్టీ నియమించిందన్నారు. ఆ అసూయతో ద్వేషంతో సీనియర్ నాయకుల పైన పిసిసి అధ్యక్షుడు పైన విమర్శలు చేసి ఉనికిలో ఉండటం హర్షకి అలవాటుగా మారిందని ప్రభాకరరావు అన్నారు. 2014లో చెప్పులు పార్టీలో పోటీ చేశారని మొత్తం పార్లమెంట్లో ఇతనికి 9వేల ఓట్లు వచ్చాయని, 2018లో టిడిపిలో జాయిన్ అయ్యి చంద్రబాబు కాళ్లు మొక్కిన వ్యక్తి హర్షకుమార్ ఇప్పుడు కూడా టిడిపి వైపు జనసేన వైపు చూస్తున్నారని చివరకు జగన్ దగ్గరికి వెళ్లటానికి కూడా కొడుకుతో రాయభారం జరిపిన వ్యక్తి హర్షకుమార్ అన్నారు. తన స్వార్థం కోసం ఎంతకైనా దిగజారుతున్న వ్యక్తి హర్షకుమార్ 2021లో కాంగ్రెస్‌లో జాయిన్ అయ్యి పార్టీ రాష్ట్ర ప్రచార కమిటీ చైర్మన్ పదవి ఇచ్చి గౌరవించిందని కానీ ఆ రోజే తన పదవికి రాజీనామా చేసి హర్షకుమార్ బ్లాక్మెయిల్ రాజకీయాలు వ్యక్తిగత స్వార్థ రాజకీయాలు బందు చేయమని డిమాండ్ చేశారు. నరేష్ కుమార్ మాట్లాడుతూ తాను 2024లో అమలాపురం నుండి పార్లమెంట్ సభ్యునిగా పోటీ చేస్తానని చెప్పటం అవివేకమని, కాంగ్రెస్ పార్టీ రీజినల్ పార్టీ కాదని నేషనల్ పార్టీ అని దీనికి స్క్రీనింగ్ కమిటీ సెలక్షన్ కమిటీ సిడబ్ల్యూసి వంటి కమిటీలు ఉన్నాయన్నారు. వ్యక్తిగతంగా ఎవరో కూడా తనకు తానుగా ప్రకటించుకును అర్హత లేదని కాంగ్రెస్ అధిష్టానం కన్నా హర్షకుమార్ గొప్పవాడా అని కామన ప్రశ్నించారు. హర్షకుమార్‌కు ఎప్పుడూ నెగిటివ్ ఆలోచన తప్పా పాజిటివ్ ఆలోచనలు ఉండవని తాను ఎల్లప్పుడూ నెగిటివ్‌గా మాట్లాడటానికి సిద్ధపడతారని అన్నారు. ఇతని వ్యవహారంపై ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున్ కార్గేని కలిసి వివరించడానికి ఒక డెలిగేషన్ టీంను చెప్పటానికి సిద్ధంగా ఉందని తొందరలోనే ఏఐసిసి అధ్యక్షులుని కలిసి తక్షణం హర్షకుమార్‌పై క్రమశిక్షణ చర్యలు తీసుకునే విధంగా ఉందని తొందరలోనే ఏఐసిసి అధ్యక్షులుని కలిసి తక్షణం హర్షకుమార్‌పై క్రమ శిక్షణ చర్యలు తీసుకునే విధంగా వారికి వివరించడం జరుగుతుందని తెలియజేశారు. ఇప్పటికైనా శాఖ కాంగ్రెస్ నుండి మీరు వేరే పార్టీలోకి వెళ్లాలను కుంటే మీరు వెళ్లటానికి ఎవరికీ అభ్యంతరం లేదని కాంగ్రెస్ పార్టీని డ్యామేజ్ చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు.



# టిడిపి నిరసన ధ్వనులు

## వైఎస్సార్సీ నేతల గుండెల్లో అలజడులు

### ఈ శబ్దాలు తాడేపల్లిలో ఉన్న జగన్ చెవులకు తగిలాయి

### త్వరలో ఆయన కళ్లు తెరిపించేలా నిరసనలు ఉంటాయి

### మోత మోగిద్దాం కార్యక్రమంలో మాజీ మంత్రి పరిటాల సునీత



**అనంతపురం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త బ్యూరో** టిడిపి చేపట్టిన నిరసన ధ్వనులు తాడేపల్లిలో ఉన్న సీఎం జగన్‌కి తగిలాయని దీని ద్వారా ఆయన చెవులకు ప్రతిపక్షాల నిరసనలు ఎలా ఉటాయో వినిపించాయని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. టిడిపి అధిష్టానం పిలుపు మేరకు రామగిరి మండలం వెంకటాపురం గ్రామంలో మోత మోగిద్దాం కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. సునీత ఇంటి వద్ద నుంచి టిడిపి నాయకులు, కార్యకర్తలు అలాగే వారి కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున తరలివచ్చి ర్యాలీగా గ్రామ నడిబొడ్డుకు చేరుకున్నారు. నల్ల కండువాలు వేసుకుని నిరసనగా అందరూ ఒక్క చోటు చేరారు. అనంతరం డప్పులు, తప్పెట్లుమోగిస్తూ అలాగే తట్టలపై గరిటలతో కొడుతూ మరికొందరు విజిల్స్ వేస్తూ, మోటారు సైకిల్స్ హారన్ మోగిస్తూ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. రాత్రి 7 గంటల నుంచి 7:5 వరకు 5 నిమిషాల పాటు.. ఈ ధ్వనుల నిరసన కొనసాగింది. ఈ సందర్భంగా మాజీ మంత్రి పరిటాల సునీత మాట్లాడుతూ.. టీడీపీ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన ఈ ధ్వనుల నిరసనతో వైసీపీ నాయకుల గుండెల్లో అలజడులు మొదలయ్యాయన్నారు. ఈ కార్యక్రమం ద్వారా నిరసనల స్థాయి ఏంటి అన్నది వారికి వినిపించిందన్నారు. అలాగే త్వరలో చేపట్టబోయే నిరసనలతో జగన్ కళ్లు కూడా తెరుచుకుంటాయని సునీత అన్నారు. టిడిపి అధినేత చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసి ఏదో సాధించినట్టు సీఎం జగన్‌తోపాటు వైసీపీ నాయకులు విర్రవీగుతున్నారని, కానీ దాని ప్రభావం ఏంటన్నది రానున్న రోజుల్లో చూస్తారన్నారు. చంద్రబాబు కచ్చితంగా జైలు నుంచి బయటికి వస్తారని వచ్చే ఎన్నికల్లో టీడీపీ విజయాన్ని ఎవరు ఆపలేరన్నారు. ఇప్పుడు పైశాచిక ఆనందం పొందిన వారంతా అప్పుడు తగిన మూల్యం చెల్లించుకుంటారని సునీత హెచ్చరించారు.

# వరుస సెలవులు, తిరుమలలో భక్తుల సందడి

**తిరుమల, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త ప్రతినిధి :** పవిత్రమైన పెరటాసి మాసంలో రెండవ శనివారంతో పాటు అక్టోబర్ 2వ తేది వరకు వరుస సెలవులు ఉండడంతో తిరుపతి, తిరుమలకు వెళ్లే రహదారులన్నీ భక్తులతో నిండిపోయాయి. అలిపిరి వద్ద వున్న పార్కింగ్ ప్రాంతాలన్నీ వాహనాలతో నిండిపోయాయి. అలిపిరి వద్ద ఉన్న పార్కింగ్ ప్రాంతాలన్నీ వాహనాలతో నిండిపోయాయి. అలిపిరి నుండి ఎస్వీ వేద విశ్వవిద్యాలయం వరకు తమిళనాడు రాష్ట్రం నుండి వచ్చిన బస్సులతో నలిచి ఉన్నాయి. శుక్రవారం నుంచి అలిపిరి రహదారికి ఇరువైపులా బస్సులు బారులు తీరాయి. వైకుంఠం క్యూ కాంప్లెక్స్ 1, 2, నారాయణగిరి షెడ్‌లలోని అన్ని కంపార్ట్‌మెంట్లు నిండిపోయి. క్యూలైన్లు నందకం విశ్రాంతి భవనం దాటి ఐదు కిలో మీటర్లకు పైగా విస్తరించాయి. భక్తుల రద్దీకి అనుగుణంగా దర్శనం అన్ని ప్రసాదాలు, వసతి తదితర అంశాలపై టిటిడి ప్రత్యేక దృష్టి సారించి విస్తృతంగా ఏర్పాట్లు చేపట్టింది. ఇఓ ఎవి ధర్మారెడ్డి ఆదేశాల మేరకు టిటిడిలోని అన్ని విభాగాల అధికారులు అప్రమత్తంగా ఉండి భక్తులకు అందిస్తున్న సౌకర్యాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. గురువారం నుండి క్యూలైన్లలో వున్న భక్తులకు అన్న ప్రసాదాలు, తాగు నీరు, పాలు, మజ్జిగ నిరంతరాయంగా టిటిడి అందిస్తోంది. దాదాపు 2500 మంది శ్రీ వారి సేవకులు నిరంతరాయంగా భక్తులకు సేవలు అందిస్తున్నారు. సెప్టెంబర్ 30 వ తేది నాటికి శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనానికి టోకెన్ లేని భక్తులకు దాదాపు 48 గంటల సమయం పడుతోంది. టిటిడి రేడియో, బ్రాడ్‌కాస్టింగ్ విభాగం ఈ విషయమై తెలుగు, తమిళం, కన్నడ, హిందీ, ఇంగ్లీష్ భాషలలో నిరంతరం ప్రకటనలు చేస్తోంది. దర్శనం కోసం ఎక్కువ సమయం వేచి ఉండవలసి వస్తోంది. అందువల్ల ఈ దర్శన సమయాన్ని దృష్టిలో ఉంచుకుని భక్తులు తమ తీర్థయాత్రను రూపొందించుకోవాలని టిటిడి విజ్ఞప్తి చేసింది.



స్వామి వారి దర్శనానికి క్యూలైన్‌లో వేచి వున్న భక్తులు

# శివరాత్రిని మరిపిస్తున్న భక్తుల సందడి



శ్రీకాళహస్తీశ్వరాలయంలో దర్శనం కోసం భక్తుల నిరీక్షణ

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 30 ప్రభాతవార్త** తిరుపతి జిల్లాలోని శైవక్షేత్రం శ్రీకాళహస్తి,వైష్ణవాలయం తిరుమలేశుని సన్నిధి, తిరుచానూరులోని అమ్మవారి ఆలయం,శ్రీనివాసమంగాపురం దివ్యక్షేత్రాలు శనివారం భక్తులతోకిట కిట లాడాయి. ముఖ్యంగా శ్రీకాళహస్తి దివ్యక్షేత్రంలో ఇసుకేస్తే రాలనంతరద్దీ ఏర్పడింది. పౌర్ణమి ఘడియలు రావటంతో జాతరేజాతరగా మారింది. శనివారం వేకువ జాము నుంచి పూజలు జరిపించుకొనుటకు భక్తులు పద్ద తిప్పలు వర్ణనాతీతం.అధికారులు అందించిన సమాచారం మేరకు రాహుకేతుదోష నివారణ పూజలు 4వేలు దాటాయి. ఇక మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు 22 జరగగా స్వామి అమ్మవారి అభిషేకాలు 56 జరిగాయి. శనీశ్వరాభిషేకాలు, చండీ, రుద్రహోమాలు విశేష సంఖ్యలో జరిగాయి. ప్రత్యేక దర్శనం టిక్కెట్లు కూడా నాలుగువేలు దాటాయి.

**ముందురోజు రాత్రి నుంచే రద్దీ:** ఆదివారం పూజల కోసం శనివారం రాత్రియే భక్తులు శ్రీకాళహస్తి చేరారు.అయితే ఇక్కడ బస సదుపాయం కోసం పద్ద పాట్లు వర్ణనాతీతం. కొందరు లాడ్జిల మేనేజర్లు రూంలు బ్లాక్ చేసి భక్తుల నుంచి గుంజుకున్నారు. ఇక అంచనాలకు మించి భక్తులు రావటంతో ఎక్కడా తినటానికి తిండి దొరక్క పస్తులు గడిపారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి సామాన్య భక్తుల తాకిడి పెరుగు తుంది. దాంతో విఐపిల ఏర్పాటుకు అధికారులు సిబ్బందికి సంకట పరిస్థితి చోటు చేసుకుంది.ఇదే పరిస్థితి శనివారం చోటు చేసుకుంది.శనివారం కర్నాటక,తమిళనాడు రాష్ట్రాల నుంచి జనం తరలి వచ్చారు. మూడు రోజుల నుంచి ఆలయం భక్త జనులతో కిట కిట లాడింది. మూడు రోజుల నుంచి సిబ్బంది,ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, వారి సహచరులు ఇఓ సాగర్‌బాబు పర్య వేక్షించారు. తరువాత ప్రసాదాల కొరత లేకుండా పర్య వేక్షించారు.ఆయనే స్వయంగా మింట్, ప్రసాదాల తయారి పోటులో వెళ్ళి పరిశీలించారు. ఉదయం నుంచి ఆలయంలో ఎటు చూసినా భక్త జన సందడి చోటు చేసుకుంది.అయితే అంచనాలకు మించి భక్తులు హాజరు కావటంతో పూజలకు ఆలస్యం జరిగింది.క్యూలైన్లలో గంటల తరబడి నిరీక్షించుటకు భక్తుల ఓర్పు నశించింది. శనివారం సాయంత్రం ఒక్కరోజే సుమారు 25వేల మంది భక్తుల వరకు స్వామి అమ్మవార్లను దర్శించుకున్నట్లు సమాచారం.

## నాలుగు వేలు దాటిన రాహుకేతుదోష నివారణ పూజలు

### విఐపిల ఏర్పాట్లు : సామాన్యులకు సంకటం

**దర్శనం కోసం గంటల కొద్ది నిరీక్షణ:** దర్శనం కోసం సామాన్య భక్తులను సుమారు రెండు గంటల పాటు క్యూలైన్లలో నిరీక్షించారు.ఓ వైపు దర్శనం కోసం మరో వైపు రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకున్న భక్తుల తిప్పలు వర్ణనాతీతంగా మారింది.అయితే భక్తులకు ఇబ్బంది లేకుండా ఇఓ సాగర్‌బాబు ఆదేశాలతో వారి సిబ్బందిఆలయ డెప్యూటీ ఇఓ వెంకటసుబ్బయ్య, టెంపుల్ ఇన్స్పెక్టర్లు సుదర్శనం నాయుడు వారి సహచరులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

ఆలయ ఇఓ వికె సాగర్‌బాబు స్వయంగా సిబ్బందితో కలసి కంచుగడప వద్ద, రాహుకేతుదోష నివారణ పూజలు జరిగే చోట ప్రత్యేకంగా తిరు గుతూ పర్యవేక్షించగా గేట్ల వద్ద సిబ్బంది అప్రమత్తమయ్యారు.

# రాష్ట్ర వ్యాప్తంగా మోగిన మోత



నిరసన వ్యక్తం చేస్తున్న మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు

**అనంతపురం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త బ్యూరో** సైకో సీఎం జగన్ రెడ్డి చెవులు చిల్లులు పడేలా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలు మోత మోగించారని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు ప్రకటించారు. నంద్యాల నుంచి అనంతపురం దారిలో జిల్లా సరిహద్దులో బాట సుంకులమ్మ గుడి సమీపంలో జాతీయ రహదారిపై శనివారం రాత్రి 7 గంటల సమయంలో ఆయన మోత మోగిద్దాం కార్యక్రమాన్ని నిర్వ హించారు. పెద్ద డ్రమ్మును మోగిస్తూ శబ్దాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నారా లోకేష్ పిలుపునకు రాష్ట్ర వ్యాప్తంగా రాజకీయాలకు అతీతంగా ప్రజలు స్పందించడం విశేషమన్నారు. ఎవరికి తోచిన పద్ధతుల్లో వారు సరిగ్గా ఏడు గంటలకు శబ్దం చేశారన్నారు. చంద్రబాబును అన్యాయంగా జైలుకు పంపారని చేసిన జగన్‌మోహన్‌రెడ్డిపై కసి తీర్చుకోవడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారనడానికి ఇటీవల నిరసనలే ప్రబల సాక్ష్యాలన్నారు. కనీసం ప్రాథమిక ఆధారాల్లేకుండా జాతీయ స్థాయి సీనియర్ నాయకుడు చంద్రబాబును జైల్లో పెట్టడాన్ని ఎవరూ జీర్ణించుకోలేకపోతున్నారని కాలవ పేర్కొన్నారు. చంద్రబాబు అరెస్టుపై ప్రపంచ వ్యాప్తంగాపెల్లుబుకుతున్న నిరసనలను కేంద్ర ప్రభుత్వం గుర్తించాలని ఆయన డిమాండ్ చేశారు.



## నిరసనలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్‌చౌదరి కుటుంబ సభ్యులు

**అనంతపురం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త బ్యూరో** టిడిపి అధినేత చంద్రబాబునాయుడు అరెస్టుకు నిరసనగా తెలుగుదేశం పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు శనివారం సాయంత్రం నిరసన కార్యక్రమంలో అనంతపురం అర్బన్ మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్‌చౌదరి ఆధ్వర్యంలో అనంతపురంనగరంలో నిరసన జరిగింది. ప్రభాకర్‌చౌదరి కుటుంబ సభ్యులందరూ పాల్గొని నిరసన ధ్వనులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ గంపన్న, అనంతపురంమాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ ఆదినారాయణ, టిడిపి నాయకులు సరిపూటి రమణ తదితరులు పాల్గొన్నారు.

## పుట్టపర్తిలో మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి నిరసన

**అనంతపురం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త బ్యూరో** సత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గం పుట్టపర్తి పట్టణంలో శనివారం సాయంత్రం ధ్వనుల నిరసన జనుల కార్యక్రమంలో పాల్గొన్నారు. పుట్టపర్తిలోని సత్యమ్మ దేవాలయం దగ్గర తెలుగుదేశం పార్టీ నేత, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో మోత మోగిద్దాం కార్యక్రమం టిడిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి పాల్గొన్నారు.

టిడిపి అధినేత చంద్రబాబు అరెస్టుకు నిరసనగా తెలుగుదేశం పార్టీ రాష్ట్రస్థాయిలో ఇచ్చిన పిలుపు మేరకు ధనుల నిరసన కార్యక్రమంలో మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి ఇతర అనుచరులు తప్పెట, డ్రమ్ములు కొడుతూ ఈలలు వేసుకుంటూ తమ నిరసనను వ్యక్తం చేశారు.

# ఎసిబి వలలో విఆర్వో, జూనియర్ అసిస్టెంట్

**ఎమ్మిగనూరు క్రైం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:** ప్రభుత్వాలు హెచ్చరిస్తున్నా..అవినీతి శాఖ దాడులు జరుపుతున్నా అవినీతి అధికారులు ఏమాత్రం మార్పు కనిపించడం లేదు. అక్రమ సంపాదనకు అలవాటుపడ్డ కొందరు ఉద్యోగులు తమ చేతివాటాన్ని మార్చుకోలేకపోతున్నారు. సులభంగా సంపాదించాలనే అత్యాశతో రకరకాల అక్రమ మార్గాలతో ప్రజల్ని ముప్పు తిప్పలు పెడుతూ తమ అవినీతి సామ్రాజ్యాన్ని నలువైపులా విస్తరించుకుంటున్నారు. ఎప్పటికప్పుడు ఏసిబి అధికారులు పలు మండలాల్లో దాడులు నిర్వహించి పలువురు అక్రమార్కులను పట్టుకున్నా అవినీతికి అలవాటుపడ్డ కొందరు ఉద్యోగుల్లో ఏమాత్రం మార్పు రావడం లేదు. ఫలితంగా సామాన్య ప్రజలకు కష్టాలు, తిప్పలు తప్పడం లేదని చెప్పవచ్చు. అంతులేని అవినీతి చిట్టా..అడుగడుగునా అక్రమార్కులే..కోట్లకు పడగలెత్తుతున్న అవినీతి అధికారులు..రాష్ట్ర ప్రభుత్వం అవినీతి ఉద్యోగులకు చరమగీతం పలికేందుకు పలుమార్లు హెచ్చరికలు జారీ చేసింది. ఏ ఏ శాఖలో అవినీతి పేరుకుపోయిందో అలాంటి శాఖల జాబితాను కూడా ముందస్తుగా హెచ్చరికలు కూడ జారీ చేసింది. ప్రభుత్వ అధికారులు పారదర్శకంగా పనిచేయాలని ప్రజలకు ఇబ్బంది కలిగించే పనులు చేయరాదని స్పష్టంగా పేర్కొన్నారు. అంతేగాక ఎవరైనా అవినీతికి పాల్పడినా ఏసిబికి సమాచారం ఇవ్వాలని బహిరంగంగానే ఇటు ప్రభుత్వం అటు ఏసిబి అధికారులు ప్రకటనల ద్వారా పేర్కొంటున్నారు. అయినప్పటికి ప్రతినిత్యం లంచాల ముసుగులో అవినీతి సంపాదనతో అక్రమార్జనకు అలవాటుపడ్డ కొందరు అధికారులు చాకచక్యంగా ప్రజల నుండి డబ్బులు వసూళ్లు చేసుకుంటున్నారు. అలా వసూళ్లకు వెళ్లి ఇద్దరు అధికారులు ఏసిబి వలలో చిక్కిన సంఘటన ఎమ్మిగనూరు తహశీల్దార్ కార్యాలయంలో చోటు చేసుకుంది." ఎమ్మిగనూరు తహశీల్దార్ కార్యాలయంలో శనివారం ఏసిబి అధికారులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో డిజిటల్ జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులు, కోటేకల్ గ్రామ విఆర్వో శ్రీనివాసులు ఇద్దరు మూడు వేల రూపాయలు లంచం తీసుకుంటూ ఏసిబి అధికారులు పట్టుకున్నారు. కోటేకల్ గ్రామానికి చెందిన తెలుగు రాముడు అనే వ్యక్తి తన స్థల విషయంలో వాల్యుయేషన్ సర్టిఫికేట్ కొరకు గత 15 రోజులుగా తిప్పుకుంటూ ఉండగా జూనియర్ అసిస్టెంట్ రూ.1500, విఆర్వో రూ.1500 బేరం కుదుర్చుకున్నారు.



కొన్ని రోజులుగా తిప్పుకుంటూ ప్రస్తుతం డబ్బులు డిమాండ్ చేయడంతో ఆ బాధితుడు విసుగు చెంది ఏసిబి అధికారులను ఆశ్రయించినట్లు ఏసిబి డిఎస్పి వెంకటాద్రి తెలిపారు. బాధితుడు ఫిర్యాదు మేరకు రంగంలోకి దిగిన ఏసిబి అధికారులు బాధితుడు జూనియర్ అసిస్టెంట్, విఆర్వోకు లంచము ఇస్తుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకొని కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టారు.

# పెరటాసి శనివారాలు ఎఫెక్ట్.. ఎస్ఎస్‌డి టోకెన్లు రద్దు

**తిరుమల, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త ప్రతినిధి :** పెరటాసి శనివారాలు, వరుస సెలవుల కారణంగా అధిక రద్దీ దృష్ట్యా టిటిడి ఎస్ఎస్‌డి టోకెన్ల జారీని రద్దు చేసింది. తిరుపతిలో అక్టోబర్ 1,7,8,14,15 వ తేదీలలో ఎస్ఎస్‌డి టోకెన్లు జారీ చేయబడవు. భక్తులు ఈ విషయాన్ని గమనించి టిటిడికి సహకరించాలని కోరారు.

# ఈ నెల తిరుమలలో విశేష ఉత్సవాలు

**తిరుమల, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త ప్రతినిధి :** తిరుమలలో అక్టోబర్ నెలలో పలు విశేష ఉత్సవాలు జరగనున్నాయి. అక్టోబర్ 1న బృహత్యుమావ్రతం (ఉండ్రాళ్ల తద్దె), అక్టోబర్ 3న మధ్యాష్టమి, అక్టోబర్ 10న మాతత్రయ ఏకాదశి, అక్టోబర్ 13న మాస శివరాత్రి, అక్టోబర్ 14న మహాయ అమావాస్య, తిరుమల శ్రీ వారి నవరాత్రి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ, వేదాంత దేశిక ఉత్సవం ప్రారంభం, అక్టోబర్ 15 తిరుమల శ్రీ వారి నవరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభం, అక్టోబర్ 19న నవరాత్రి బ్రహ్మోత్సవాలలో గరుడసేవ, అక్టోబర్ 20న నవరాత్రి బ్రహ్మోత్సవాలలో పుష్పక విమానం, సరస్వతి పూజ, అక్టోబర్ 21, దేవి త్రిరాత్ర వ్రతం, సేనై ముదలియార్ వర్ష తిరు నక్షత్రం, అక్టోబర్ 22, నవరాత్రి బ్రహ్మోత్సవాలలో స్వర్ణ రథోత్సవాలు, దుర్గాష్టమి, అక్టోబర్ 23న నవరాత్రి బ్రహ్మోత్సవాలలో చక్రస్నానం, మహర్నవమి, విజయ దశమి, వేదాంత దేశిక సత్తుమొర, పిళ్లై లోకాచార్య పోయిగై ఆళ్వార్ వర్ష తరిఉనక్షత్రం, అక్టోబర్ 24న పూద ఆళ్వార్ వర్ష తిరునక్షత్రం, అక్టోబర్ 25న మాతత్రయ ఏకాదశి, పెయ్యాళ్వార్ వర్ష తిరునక్షత్రం, అక్టోబర్ 28న పాక్షిక చంద్రగ్రహనం, అక్టోబర్ 31న చంద్రోదయోమ వ్రతం (అట్ల తద్దె) విశేష ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుంది.

# శిలాఫలకాల కోసం రూ.15 లక్షలా!

## అధికార యంత్రాంగ తప్పిదాలు పెరిగిపోతున్నాయి

## జగ్గయ్యపేట మున్సిపాల్టీలో చంద్రబాబుకు మద్దతుగా టిడిపి కౌన్సిలర్ల బైఠాయింపు, నిరసన

**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త :** పురపాలక సంఘంలో అధికారుల తప్పిదాల వలన మున్సిపల్ పాలకవర్గానికి మచ్చ వస్తుందని, అవినీతి, అవకతవకలతోపాటు బాధ్యతారాహిత్యం పెరిగిపోయిందని, నిర్ధారించిన అవినీతిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని, ఎన్నిసార్లు కౌన్సిల్ సమావేశంలో జరుగుతున్న అవకతవకల గురించి తెలియజెప్పినా మార్పు రావటం లేదంటూ చైర్మన్‌తోపాటు వైస్‌చైర్మన్, అధికారపక్షం, ప్రతిపక్ష సభ్యులు ధ్వజమెత్తారు. ఎక్కడైనా అధికార పార్టీపై, పాలకులపై ప్రతిపక్ష సభ్యులు ఆరోపణలు, విమర్శలు చేస్తుండటం సహజమైనా ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మున్సిపాల్టీలో మాత్రం మాటవినని అధికారులు, సిబ్బందిపై పాలక, ప్రతిపక్షాలు నిప్పులు చెరగటం విచిత్రం. శనివారం జరిగిన మున్సిపల్ ప్రత్యేక సమావేశానికి చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర అధ్యక్షత వహించారు. సభలో ప్రధానంగా ఇంజనీరింగ్, శానిటేషన్, రెవిన్యూ శాఖల సిబ్బంది పనితీరులపై వాడిగా వేడిగా వాదోపవాదాలు జరిగాయి. వైఎస్ఆర్ కాంగ్రెస్ కౌన్సిలర్ వట్టెం మనోహర్ నిజాలను వెల్లడిస్తూ అధికారంలోవున్నా తాము ఎలా అశక్తులమయ్యాము, ఎందుకు అధికారులు పదే పదే తప్పులు చేస్తున్నారంటూ నిగ్గదీశారు. ఆధారాలతో సహ అన్ని వివరాలు బయటపెడతానని హెచ్చరించారు. అవినీతి అంతు చూడాలంటూ చైర్మన్ రాఘవేంద్రకు సూచించారు. 44 మంది వర్కర్లు మున్సిపాల్టీలో ఎవరు ఎక్కడ పనిచేస్తున్నారో తెలియటం లేదని ఆశ్చర్యం వ్యక్తంచేస్తూ గత సమావేశాల్లో తాను ఈఅంశం లేవనెత్తినా ఇంజనీరింగ్ శాఖ అధికారుల్లో స్పందన లేదన్నారు. మాజీల ఇండ్ల వద్ద పనులుచేస్తున్నారని కూడా ఆరోపించారు. వాలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు ఏమాత్రం పనులు చేయటం లేదని, ఈవ్యవస్థ వృధా వ్యవస్థగా మారిపోయిందని కౌన్సిలర్ రామలక్ష్మి ఆరోపించారు. కార్యాలయంలో ఫైళ్ళు కూడా మాయం చేస్తున్నారన్నారు. తమ వార్డులో పబ్లిక్ బోరు పంపును ప్రవేటు వ్యక్తులు మోటార్‌పెట్టి వాడుకుంటుంటే సచివాలయ సిబ్బంది ఎందుకు పట్టించుకోవటం లేదని ప్రశ్నించారు. అందుకు చైర్మన్ రాఘవేంద్ర ఇంజనీరింగ్ అధికారులను ఉదహరిస్తూ ఎందుకు మీరు చర్యలు తీసుకోవటంలేదు, పోలీసులకు ఫిర్యాదు చెయ్యండి అప్పుడు సరిపోతుందంటూ ఆగ్రహించారు. కౌన్సిలర్ పేరం సైదేశ్వర రావు మాట్లాడుతూ శిలాఫలకాల ఏర్పాటుకు రూ.15 లక్షలు కేటాయించటం వింతగా ఉందన్నారు.



మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ఫ్లోర్‌పై బైఠాయించి చంద్రబాబుకు మద్దతు తెలుపుతూ ప్లకార్డులు ప్రదర్శిస్తున్న టిడిపి కౌన్సిలర్లు



ఐఎస్ఓ సర్టిఫికెట్‌ను తీసుకుంటున్న విసి ప్రొ.రవీందర్ యాదవ్,రిజిస్ట్రార్ ప్రొ.లక్ష్మీనారాయణ

## ఐఎస్ఓ గుర్తుంపు దక్కించుకున్న ఉస్మానియా వర్సిటీ

**హైదరాబాద్ (తార్నాక), సెప్టెంబర్ 30 ప్రభాతవార్త :** ఉస్మానియా యూనివర్సిటీ ప్రతిష్టాత్మక ఐఎస్ఓ ధృవీకరణ గుర్తింపు దక్కించుకుంది. ఆయా విభాగాల్లో అత్యున్నతమైన విధానాలు, కార్యకలాపాలు, మౌళిక వసతులకు ఐఎస్ఓ గుర్తింపు లభించింది. హెచ్‌వైఎం ఇంటర్నేషనల్ సర్టిఫికేషన్ ప్రైవేట్ లిమిటెడ్ నాలుగు రోజుల పాటు రెండు దశల్లో గుర్తింపు ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేశారు. హైవైఎం మేనేజింగ్ డైరెక్టర్ ఆలపాటి శివయ్య నేతృత్వంలోని అనుభవజ్ఞులైన బృందాలు, 53 విభాగాలు, వివిధ పరిశోధనా కేంద్రాలు కార్యాలయాలు, సెల్‌లలో విస్తృతంగా పర్యటించి ఆడిట్ నిర్వహించారు. 4రోజుల ఆడిట్ అనంతరం ఓ.యూ వివిధ విభాగాల్లో ఐఎస్ఓ గుర్తింపు సాధించింది. విద్య, పరిపాలన, పర్యారణ సుస్థిరత, నాణ్యతా ప్రమానాలలో శ్రేష్టతను కనబరిచి అంతర్జాతీయ గుర్తింపు దక్కించుకుంది. ఎనర్జీ, పచ్చదనం, పర్యావరణ ఆడిట్,నాణ్యతా ప్రమాణాలు, అకడమిక్ అండ్ అడ్మినిస్ట్రేషన్, జెండర్ సెన్సిటైజేషన్ విభాగాల్లో లభించిన ఎఐఓ గుర్తింపు ధృవీకరణ పత్రాన్ని ఓ.యూ ఉపకులపతి ఆచార్య దండెబోయిన రవీందర్ యాదవ్, రిజిస్ట్రార్ ఆచార్య పి.లక్ష్మినారాయణలు అందుకున్నారు. ఆడిట్‌ను విజయవంతంగా నిర్వహించిన డీన్‌లను, ప్రిన్సిపాల్స్, అధ్యాపకులను సిబ్బందిని వైస్ చాన్స్‌లర్ అభినందించారు. ఓ.యూకు మరిన్ని గుర్తింపులు సాధించేలా కలిసికట్టుగా కృషి చేయాలని సూచించారు.



రేవంత్‌రెడ్డిని కలిసిన మాజీ కార్పొరేటర్ బద్రినాథ్‌యాదవ్

## రేవంత్‌రెడ్డిని కలిసిన బద్రినాథ్‌యాదవ్

**హైదరాబాద్, సెప్టెంబరు 30 ప్రభాతవార్త:** యాదవ సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు, మాజీ కార్పొరేటర్ బద్రినాథ్‌యాదవ్ బిఆర్‌ఎస్‌ను వీడేందుకు సిద్ధమవుతున్నారు. ఈ మేరకు సనత్‌నగర్ నియోజకవర్గానికి చెందిన ఆయనతో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు సంప్రదింపులు జరిపారు. ఆయనకు సికింద్రాబాద్, కంటోన్మెంట్, ముషీరాబాద్ నియోజకవర్గాల్లో అన్ని పార్టీల నేతలతో మంచి సంబందాలు ఉన్నాయి. శనివారం టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిని బద్రినాథ్‌యాదవ్ కలిశారు.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనిల్‌కుమార్‌యాదవ్, తోటకూర జంగయ్యయాదవ్‌లతో కలిసి రేవంత్‌రెడ్డి వద్దకు వెళ్లిన బద్రినాథ్‌యాదవ్, సనత్‌నగర్ నుంచి పోటీ చేసే అవకాశం కల్పించాలని కోరినట్లు సమాచారం. టికెట్ల కేటాయింపుపై అధిష్టానం తుది నిర్ణయం తీసుకుంటుందని, సర్వేల ఆధారంగా ఎంపిక ఉంటుందని రేవంత్‌రెడ్డి చెప్పారు. కాగా, రెండు,మూడు రోజుల్లో బద్రినాథ్‌యాదవ్ కాంగ్రెస్‌లో చేరే అవకాశముంది. అనంతరం సనత్‌నగర్ నియోజకవర్గంలో బహిరంగసభ నిర్వహించాలని ఆయన భావిస్తున్నారు.

## తెలంగాణకు కర్ణాటక డబ్బు: మంత్రి కెటిఆర్ ట్వీట్

**హైదరాబాద్, సెప్టెంబరు 30 ప్రభాతవార్త:** కర్ణాటక నిధులను తీసుకుని వచ్చి తెలంగాణాలో ఎంత వెదజల్లినా ఇక్కడి ప్రజలను మోసం చేయలేరని, అక్కడి కాంగ్రెస్ ప్రభుత్వం అప్పుడే అవినీతికి తెరలేపిందని మంత్రి కెటిఆర్ ఆరోపించారు. తెలంగాణలో జరిగే ఎన్నికల్లో నిధుల సమీకరణ కోసం బెంగుళూరు బిల్డర్లపై కాంగ్రెస్ ప్రభుత్వం పన్ను విధిస్తున్నదని విమర్శించారు. ప్రతి చదరపు అడుగకు రూ.500 చొప్పున రాజకీయ ఎన్నికల పన్ను విధించడం ప్రారంభించిందని ట్విట్టర్ వేదికగా ఆరోపించారు. గ్రాండ్ ఓల్డ్ పార్టీ కాంగ్రెస్, స్కాంల వారసత్వంతో స్కాంగ్రెస్‌గా మారిపోయిందని ఎద్దేవా చేశారు. తెలంగాణ ప్రజలు స్కాంగ్రెస్‌ను తిరస్కరిస్తారని స్పష్టం చేశారు.

## దళితబంధులో 30శాతం కమీషన్ దండుకుంటున్న 'కల్వకుంట్ల స్కాంలీ'

### లిక్కర్ అమ్మితే తప్ప పాలన నడవడంలేదని కాగ్ కడిగేసింది

### హైదరాబాద్‌లో మాఫియా సామ్రాజ్యం నడిపిస్తున్న బిఆర్ఎస్

### 'ఎక్స్' వేదికపై టిపిసిసి ఛీఫ్ రేవంత్ ట్వీట్

**హైదరాబాద్, సెప్టెంబర్ 30,ప్రభాతవార్త:** కెటిఆర్ పక్క రాష్ట్రంపై నీ గాలి మాటలను కాసేపు పక్కన బెట్టి తెలంగాణలో దళితబంధులో 30శాతం కమీషన్ దండుకుంటున్న 'కల్వకుంట్లస్కాంలీ' గురించి చెప్పు అంటూ మంత్రి కెటిఆర్ ట్వీట్‌కు టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి కౌంటర్ ట్వీట్ 'ఎక్స్' వేదికపై చేశారు. కాంగ్రెస్ ఆరుగ్యారెంటీలను చూసి తండ్రికి చలి జ్వరం పట్టుకుంటే కొడుకేమో పూర్తిగా మతి తప్పినట్టుగా మాట్లాడుతున్నాడు. నిండా అవినీతిలో మునిగి నిద్రలో కూడా కమీషన్ల గురించే కలవరించే కెసిఆర్,కెటిఆర్‌లు కాంగ్రెస్ గురించి మాట్లాడేది? అని ప్రశ్నించారు. లిక్కర్ స్కాంలో మీ చెల్లి రూ.300 కోట్లు వెనుకేసిందని దేశం అంతా చెప్పుకుంటున్నారని ఆ మాటలు కూడా ఎక్స్ వేదికపై కెటిఆర్ ట్వీట్ చేయాలని హితవు చెప్పారు. కాంగ్రెస్‌ను అధికారంలోకి రాకుండా అడ్డుకోవడం నీవల్లకాదు నీ అయ్య వల్లకాదు. అధికారంలోకి వచ్చాకా తెలంగాణలో ఎన్ని భూములు అమ్ముకున్నారో, ఎన్ని ఎకరాలు రియల్ ఎస్టేట్‌కు కట్టబెట్టింద్రో ఎంత మంది బినామీ బిల్డర్లతో హైదరాబాద్‌లో మాఫియా సామ్రాజ్యాన్ని బిఆర్ఎస్ నడిపిస్తుందో ఎన్ని లక్షల చదరపు అడుగుల స్థలాలు మీ మాఫియా కబంధ హస్తంలో చిక్కుకున్నాయో అన్ని లెక్కలతో సహా తేలుస్తాం అని ఆయన హెచ్చరించారు. **బిఆర్ఎస్ నుంచి చేరికలు:** టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి జూబ్లిహిల్స్ నివాసంలో కొడంగల్ నియోజకవర్గం కోస్గి మండల్ సజ్జకానిపేట గ్రామం, దౌల్తాబాద్ మండలం గోకపసల్వాయి గ్రామానికి చెందిన వందలాది మందికాంగ్రెస్‌లో చేరినారు. రేవంత్ రెడ్డి వారికి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఆరు గ్యారెంటీలను ప్రజల్లోకి తీసుకొని వెళ్ళి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు.

## వోకల్ ఫర్ లోకల్ పేరుతో స్వదేశీ ప్రాముఖ్యతపై అవగాహన

**హైదరాబాద్, సెప్టెంబరు 30 ప్రభాతవార్త:** వోకల్ ఫర్ లోకల్ పేరుతో దేశ వ్యాప్తంగా స్వదేశీ ప్రాముఖ్యతతో పాటు పలు అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలంగాణ ప్రాంత స్వదేశీ జాగరణ మంచ్ ప్రాంత ప్రచార ప్రముఖ్ కేశవ్ సోనీ తెలిపారు. మాదాపూర్‌లోని సిసిఆర్‌టిలో స్వదేశీ జాగరణ మంచ్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాలకు చెందిన ప్రముఖులు పాల్గొంటున్నారన్నారు. అక్టోబరు 1, 2 తేదీలలో ఈ కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ సెమినార్‌లో స్వావలంబి భారత్ అభియాన్, స్వదేశీ వస్తువుల ఉత్పత్తి, వినియోగం పట్ల అవగాహన కార్యక్రమాల నిర్వహణ, వోకల్ ఫర్ లోకల్ పేరుతో దేశ వ్యాప్తంగా స్వదేశీ ప్రాముఖ్యత, చిరుధాన్యాల వినియోగం, సేంద్రియ వ్యవసాయ ప్రోత్సాహం లాంటి విషయాల పట్ల ప్రజల్లో మారుతున్న అభిప్రాయాలు, సైద్ధాంతిక అంశాల పట్ల సవివరణమైన చర్చలతో పాటు ఇతర అనేక అంశాల పట్ల ప్రస్తావన ఉంటుందన్నారు.

# భూ విలువలపై చంద్రబాబు మంచిమాట అన్నారు..

### అయిల్‌ఫాం సాగు చేయడానికి రైతులు పెద్ద సంఖ్యలో ముందుకు రావాలి, మూడు గంటల కరెంటు కావాలో..మూడు పంటలకు 24 గంటల కరెంటు కావాలో రైతులే ఆలోచించుకోవాలి: మంత్రి హరీష్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి/నంగునూర్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త :** ఎపి మాజీ సిఎం, టిడిపి అధినేత చంద్ర బాబునాయుడిని అరెస్టు చేయడం చాలా దురదృష్టకరమని రాష్ట్ర అర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు పేర్కొన్నారు. సిద్దిపేట జిల్లా నంగునూర్ మండలం నర్మెటలో అయిల్‌ఫెడ్ అధ్వర్యంలో రూ.300 కోట్లతో నిర్మించ తలపెట్టి అయిల్ ఫామ్ ఫ్యాక్టరీ నిర్మాణానికి అయన శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అయన పాల్గొని మాట్లాడారు. ఒకప్పుడు ఐటి అనే చంద్రబాబు ఇప్పుడు తెలంగాణ అభివృద్ధిపై మంచి మాటలు చెప్పారని తెలిపారు. తెలంగాణలో ఒక ఎకరం భూమి అమ్మితే ఆంధ్రాలో వంద ఎకరాల భూమి కొనుగోలు చేయవచ్చునని బాబు ఒక మంచి మాట అన్నారని గుర్తు చేశారు. సిద్దిపేట ప్రాంతంలో అయిల్‌ఫామ్ కర్మాగారం ఏర్పాటు చేసుకోవడం రైతులకు శుభ దినమని అర్థిక బలోపేతానికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. వరి, పత్తి పంటలు పండిస్తే ఎకరాకు రూ. 20 వేల లాభం వస్తుందని అదే అయిల్‌ఫామ్ సాగు చేస్తే ఎకరాకు 1.50 లక్షల కనీస అదాయం వస్తుందన్నారు. అయిల్‌ఫామ్ సాగు మొండి పంట అని ఎలాంటి తెగుళ్ల సోకవన్నారు. రెండు నుంచి మూడు యేండ్లు పంటను కాపాడితే ప్రతి నెల మంచి అదాయం వస్తుందని సర్కారు నౌకరిలా ఉంటుందన్నారు. గత పాలకుల ముందు చూపు, దూరదృష్టి లేక దేశం దౌర్భాగ్య దుస్థితికి చేరుకుందన్నారు. వచ్చే 5 యేండ్లలో 20 లక్షల ఎకరాలలో అయిల్‌ఫామ్ సాగు చేయించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఇతర దేశాల నుంచి లక్ష 56 వేల కోట్ల నూనె ఇతర దేశాల నుంచి ఎగుమది చేసుకుంటున్నామని 40 శాతం నూనె మాత్రమే మన దేశంలో ఉత్పత్తి అవుతుందన్నారు. ఇతర దేశాల నుంచి నూనె వస్తేనే మనం వంట చేసుకునే పరిస్థితి నెలకొందన్నారు. అయిల్‌ఫామ్ సాగుపై అధికరులు, శాస్త్ర వేత్తలు అవగాహన కల్పించాలన్నారు. అనాడు పాలకులు జై జవాన్..జై కిసాన్ అన్నారే తప్ప నిజం చేయలేదని నేడు సిఎం కెసిఆర్ నిజం చేస్తున్నారని తెలిపారు. గాలిలో దీపంలాగా అనాటి పాలకులు కరెంటు ఇస్తే నేడు సిఎం కెసిఆర్ సరిపడా 24 గంటలు కరెంటు ఇస్తున్నారని వివరించారు.

60 యేండ్ల కాంగ్రెస్ పాలనలో ఏనాడు రైతుల సంక్షేమం కోసం అలోచిం చలేదన్నారు. కరెంటు విషయంలో వారికి మాట్లాడే కనీస నైతిక హక్కులేదన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాలలో మన రాష్ట్రం లాంటి పథకాలు ఇవ్వడం లేదన్నారు. కాంగ్రెస్ నాయకులు 3గంటల కరెంటు చాలు అంటున్నారు..మూడు గంటల కరెంటు కావాల మూడు పంటలు పండించే కరెంటు కావాలో రైతులు అలోచించుకోవాలన్నారు. ఎమ్మెల్సీ యాదవరెడ్డి, అయిల్‌ఫెడ్ చైర్మన్ రామకృష్ణరెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ రోజాశర్మ, ఉద్యానవనశాఖ కమిషనర్ హన్మంతరావు, అయిల్‌ఫెడ్ ఎం.డి. సుధాకర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్ పాటిల్, డిసిసిబి చైర్మన్ దేవేందర్‌రెడి, తదితరులు మాట్లాడారు. సమావేశంలో ఎమ్మెల్యే సతీష్‌కుమార్, ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



శనివారం నర్మెటలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి హరీష్‌రావు

## అక్రమాల నివారణకు ఇ మైనింగ్ మొబైల్ యాప్: మంత్రి మహేందర్‌రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబరు 30 ప్రభాతవార్త:** రాష్ట్రంలో గనులు, భూగర్భ వనరుల శాఖలో మరింత పారదర్శకతను పెంచుతూ అక్రమాలకు అడ్డు కట్టవేసేందుకు ఇమైనింగ్ యాప్ దోహదం చేస్తుందని గనులు, భూగర్భ వనరులు, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి డా.పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. శనివారం సచివాలయంలో సిఎస్ శాంతికుమారి, గనుల శాఖ డిఎం జిపి కాత్యాయని దేవితో కలిసి ఇ మైనింగ్ మొబైల్‌యాప్‌ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ గనులు, భూగర్భ వనరుల శాఖ, హైదరాబాద్‌లోని జాతీయ సమాచార విజ్ఞాన కేంద్రం సంయుక్తంగా మొబైల్‌యాప్‌ను అభివృద్ధి పరిచినట్లు తెలిపారు. ఇమైనింగ్ యాప్‌తో గనులు, ఇటుక, ఇసుక రవాణా జరిగినప్పుడు రవాణ వాహనాలను తనిఖీ చేసి ట్రాన్సిస్ట్ ఫాం, ట్రాన్సిస్టర్ అనుమతులు ఉన్నాయా? లేవా అన్న అంశాలను ఆన్‌లైన్‌లో వెంటనే సిబ్బంది తెలుసుకోవచ్చునన్నారు. అక్రమ రవాణా, అనుమతులు లేకుండా కానీ అనుమతులు ఉన్నప్పటికీ నిబంధనలకు విరుద్ధంగా అధిక మోతాదులో రవాణాకు పాల్పడితే వారిపై చర్యలు తీసుకుని, జరిమానా విధించి ఆ సమాచారాన్ని వాహన యజమానికి ఆన్‌లైన్ పద్దతిలో లింక్ పంపించి వెంటనే జరిమాన వసూలు చేసేందుకు సిబ్బందికి, అదేవిధంగా చెల్లించేందుకు వాహన యజమానికి వెసులుబాటు ఉంటుందన్నారు. డీలర్లు, లీజు హోల్డర్లు ఖనిజ రవాణాలో ఆన్‌లైన్ ద్వారా తమ రవాణా చేసుకునేందుకు శాఖ పరమైన అనుమతుల నిర్ధారణ సైతం తెలుసుకోవచ్చునన్నారు. అదేవిధంగా తనిఖీలు నిర్వహించే గనుల శాఖ ఏడీలు, అసిస్టెంట్ జువాలజిస్టులు, టెక్నిషియన్లు, రాయల్టీ ఇన్స్‌స్పెక్టర్లకు వాహనాల తనిఖీ చాలా సులభం అవుతుందన్నారు. ఇ మైనింగ్ మొబైల్ యాప్ ద్వారా అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు వెంటనే తీసుకోవడంతో పాటు పారదర్శకత మరింత పెరుగుతుందన్నారు. ఇసుకతో పాటు ఇటుక, ఖనిజాల అక్రమాల రవాణాలో పారదర్శకతకు ఎంతో తోడ్పడుతుందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా అభివృద్ధి పరిచే దశలో ఉందని మంత్రి వెల్లడించారు.



శనివారం సచివాలయంలో ఇమొబైల్ యాప్‌ను ప్రారంభిస్తున్న మంత్రి మహేందర్ రెడ్డి. చిత్రంలో సిఎస్ శాంతకుమారి, గనులశాఖ డిఎం కాత్యాయని దేవి

## సికింద్రాబాద్ స్టేషన్‌లో ఐదేళ్ల బాలుడు కిడ్నాప్

### కేసును ఛేదించిన పోలీసులు

**హైదరాబాద్ (కంటోన్మెంట్), సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:** ఐదేళ్ల బాలుడు కిడ్నాప్‌కు గురైన సంఘటన సికింద్రాబాద్ జి.ఆర్.పి.ఎఫ్. రైల్వే స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం రాయలపురం గ్రామానికి చెందిన మంగలి దుర్గేశ్, తన 5 యేండ్ల కుమారుడు శివసాయి (చెవిటి,ముగ) తిరుపతికి వెళ్లి ఈ నెల 28న తిరుగు ప్రయాణమై 29న ఉదయం సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు చేరుకున్నాడు. అలసిపోయి ఉండడంతో రైల్వే స్టేషన్‌లోనే ఉండిపోయాడు. సాయంత్రం ఫ్లాట్ ఫారం నెం 1 వద్ద తన వెంటతెచ్చుకున్న బ్యాగ్‌తో పాటు కుమారుడిని అక్కడ ఉంచి వాష్ రూమ్‌కు వెళ్ళాడు. కొంత సేపటికి వచ్చి చూడగా బాలుడు కనిపించలేదు. వెంటనే జి.ఆర్.పి.ఎఫ్.పోలీసులకు ఫిర్యాదు చేశాడు. సీసీ కెమెరాలను పరిశీలించగా గుర్తుతెలియని దంపతులు తీసుకెళ్లి నట్లు అనుమానించారు. బాలుడిని కిడ్నాప్ చేసిన వ్యక్తి మహా రాష్ట్రకు చెందిన విక్రమ్, విజయవాడకు చెందిన రెహనాలు సహజీవనం చేస్తున్నారు. వీరు శివసాయిని మాదాపూర్ తీసుకెళ్లి చెత్త పొదల్లో దాచారు. అయితే దుర్గేశ్ బ్యాగ్‌లో అతని సెల్‌ఫోన్ ఉండడం వల్ల సైబర్ టవర్స్ ఆధారంతో మాదాపూర్‌లో ఉన్నట్లు గుర్తించారు. దుర్గేశ్ బ్యాగ్‌లోఉన్న సెల్‌ను ఓ ఆటోడ్రైవర్‌కు విక్రయించడానికి ప్రయత్నించగా అనుమానం వచ్చి ఆటో డ్రైవర్ మాదాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. మాదాపూర్ బ్రిడ్జి వద్ద 5 యేండ్ల బాలుడు స్పృహతప్పిపోయి బ్రిడ్జికింద పడి ఉన్న బాలుడిని పోలీసులు పట్టుకొని గాంధీ ఆసుపత్రిలో చేర్పించారు. ఐదు యేండ్ల బాలుడిని కిడ్నాప్ చేసిన విక్రమ్ రెహనాలను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. కిడ్నాప్‌కు గురైన బాలుడు గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.

## సీనియర్ సహాయకులకు నాయబ్ తహసీల్దార్లుగా పదోన్నతి

### 838 మందికి పదోన్నతి కల్పించేందుకు డీపీసీ ఆమోదం

**హైదరాబాద్, ప్రభాతవార్త :** రెవెన్యూ శాఖలో సీనియర్ సహాయకులకు నాయబ్ తహసీల్దార్లుగా పదోన్నతి లభించింది. 838 కి పదోన్నతి కల్పించడానికి డీపీసీ ఆమోదం తెలిపింది. ఈమేరకు శనివారం తెలంగాణ సచివాలయంలో భూ పరిపాలన ప్రధాన కమిషనర్, రెవెన్యూ ముఖ్య కార్యదర్శి నవీన్ మిత్తల్‌ను ట్రెసా అధ్యక్షుడు వంగ రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గౌతమ్ కుమార్‌లతో కూడిన ప్రతినిధి బృందం కలిసి సీనియర్ అసిస్టెంట్ నుండి నాయబ్ తహసీల్దార్లుగా పదోన్నతులకు సంబంధించి డీపీసీ నిర్వహించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే, పదోన్నతి పొందిన నాయబ్ తహసీల్దార్లు ప్రస్తుతం పనిచేస్తున్న జిల్లాల్లోనే అవకాశం కల్పించాలని కోరారు. అలాగే, జూనియర్ అసిస్టెంట్ నుంచి సీనియర్ అసిస్టెంట్ ప్రమోషన్‌లు అలాగే, ఆఫీస్ సబార్డినేట్ నుంచి జూనియర్ అసిస్టెంట్ ప్రమోషన్లు కల్పించాలని కోరగా వెంటనే ప్రమోషన్‌కు సంబంధించిన ప్రక్రియను ప్రారంభించడానికి అధికారులను నవీన్ మిత్తల్ ఆదేశించడం జరిగింది. అలాగే, కంప్యూటర్ ఆపరేటర్లు, హ్యాండ్ హోల్డింగ్ పర్సన్స్ వేతన బిల్లులు, రెన్యూవల్ గురించి చర్చించడం జరిగింది. అన్నింటికీ మిత్తల్ సానుకూలంగా స్పందించినట్లు వారు వెల్లడించారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్‌కు, నవీన్ మిత్తల్‌కు ట్రెసా కృతజ్ఞతలు తెలిపింది. ఈ కార్యక్రమంలో ట్రెసా అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గౌతమ్ కుమార్‌తో పాటు ఉపాధ్యక్షులు రమేష్, కోశాధికారి వెంకటేశ్వర్ రావు, జాయింట్ సెక్రటరీలు నజీమ్ ఖాన్, వాణిరెడ్డి హైదరాబాద్, నిజామాబాద్, జగిత్యాల జిల్లాల అధ్యక్షులు రామకృష్ణ, రమన్ రెడ్డి, వకీల్ పాల్గొన్నారు.

## చంద్రబాబుకు వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకే తప్పుడు కేసులు :వంగా సాంబిరెడ్డి

కొల్లిపర,సెప్టెంబరు 30 ప్రభాతవార్త: వైసీపీ ప్రభుత్వం మీద ప్రజలకు వస్తున్న వ్యతిరేకత.చంద్రబాబునాయుడుకి ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి



ఓర్వలేక బాబుపై తప్పుడు కేసులు పెడుతున్నారని రాష్ట్ర తెలుగురైతు కార్యనిర్వాహక కార్యదర్శి వంగా సాంబిరెడ్డి పేర్కొన్నారు.శనివారం మండల పరిధిలోని చక్రాయపాలెంలో బాబుకోసం నేను అనే కార్యక్రమం నిర్వహించారు.ఇంటింటికీ తిరుగుతూ కరపత్రాలను పంపిణీ చేసారు.ఈ సందర్భంగా సాంబిరెడ్డి మాట్లాడుతూ చంద్రబాబునాయుడు మీద అక్రమ కేసులు పెట్టి జగన్‌రెడ్డి పైశాచిక ఆనందం పొందుతున్నాడన్నారు మండల టీడీపీ అద్యక్షుడు భీమవరపు చిన కోటిరెడ్డి,టీడీపీ నేత గుదిబండి గోవర్ధనరెడ్డి,టీడీపీ జిల్లా కార్యదర్శి కంచర్ల అమృతరాజు,నాయకులు చందు సాయిబాబు,విప్పల రమేష్‌రెడ్డి,చందు సధీర్‌బాబు,చందు చిన నాంచారయ్య,చందు కోటేశ్వరరావు,పసుపనులేటి శ్రీనివాసరావు,భరత్,కొల్లి కోటిరెడ్డి,దాసరి నరసయ్య,పసుపులేటి కృష్ణబాబు తదితరులు పాల్గొన్నారు.

# మేడారం జాతరకు రూ.75 కోట్లు

**హైదరాబాద్, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:** వచ్చే ఏడాది ఫిబ్రవరిలో నిర్వహించనున్న మేడారం సమ్మక్క, సారలమ్మ జాతర నిర్వహణకు 75 కోట్ల రూపాయలతో రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు అందాయి. గత ఏడాది కూడా మేడారం జాతరకు రాష్ట్ర ప్రభుత్వం 75 కోట్ల రూపాయలను కేటాయించింది. అలాగే వచ్చే జాతరకు సంబంధించి మేడారంలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు, మౌలిక సదుపాయాలను కల్పించేందుకు ఈ మొత్తం అవసరమని జిల్లా యంత్రాంగం ప్రతిపాదించింది.

భక్తులకు తాగు నీరు, పారిశుద్ధ్య కార్యక్రమాల నిమిత్తం అత్యధికంగా 14.74 కోట్ల రూపాయలు, శాంతి భద్రతల పరిరక్షణ, భద్రతా ఏర్పాట్లను మెరుగుపరచేందుకు 10.50 కోట్ల రూపాయలు, గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ విభాగానికి 8.28 కోట్ల రూపాయలు, జిల్లా పంచాయితీ అధికారి 7.85 కోట్ల రూపాయలు, నీటి పారుదల శాఖ 6.11 కోట్ల రూపాయలు, రెవెన్యూ 5.25 కోట్ల రూపాయలు పంచాయితీరాజ్ శాఖ 4.35 కోట్ల రూపాయలు, విద్యుత్ శాఖ నుండి 4 కోట్ల రూపాయలు, రోడ్లు, భవనాల వాఖ నుండి 2.80 కోట్ల రూపాయలు, ఆర్టీసీ 2.25 కోట్ల రూపాయలు, రెవెన్యూ శాఖ 1.50 కోట్ల రూపాయలు, వైద్య, ఆరోగ్య శాఖ 1 కోటి రూపాయలు, సమాచార, పౌరసంబంధాల శాఖ 50 లక్షల రూపాయలు, పర్యాటక శాఖ 50 లక్షల రూపాయలు, పశు సంవర్ధక శాఖ 30 లక్షల రూపాయలు, మత్స్య శాఖ 24 లక్షల రూపాయలు, ఐసిడిఎస్ 23 లక్షల రూపాయలు, అగ్నిమాపక శాఖ 20 లక్షల రూపాయలు, అటవీ శాఖ 20 లక్షల రూపాయలు, ఎక్సైజ్ శాఖ 20 లక్షల రూపాయలను ప్రతిపాదించాయి.

## రూ.37.34 కోట్ల సిజిఎఫ్ నిధులతో కొత్తగా 130 ఆలయాల నిర్మాణం

### సమీక్షలో మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి

**హైదరాబాద్, ప్రభాతవార్త :** రాష్ట్రంలో దేవాలయాల పునరుద్ధరణ, అభివృద్ధి కార్యక్రమాలు పెద్ద ఎత్తున జరుగుతున్నాయని దేవాదాయ శాఖ మంత్రి ఎ.ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో గుడి లేని ఊరు ఉండకూడదని ప్రజల్లో భక్తి భావాలు పెంపొందించేందుకు ప్రతీ ఊరిలో గుడి నిర్మాణం చేపడుతున్నట్లు వెల్లడించారు. శనివారం తెలంగాణ సచివాలయంలో మంత్రి అధ్యక్షతన సిజిఎఫ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సిజిఎఫ్ నిధులతో ఆలయాల పునర్మిర్మాణం, అభివృద్ధికి సంబంధించి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి మాట్లాడుతూ స్వరాష్ట్రంలో 2378 దేవాలయాల నిర్మాణానికి సుమారు రూ.598 కోట్లు మంజూరు చేశామన్నారు. ఇప్పటివరకు రూ.225 కోట్ల వ్యయంతో పనులు పూర్తి చేశామని పేర్కొన్నారు. వీటికి అదనంగా రూ.37.34 కోట్ల వ్యయంతో మరో 130 ఆలయాలు నిర్మించేలా సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. సిజిఎఫ్ నిధులతో చేపట్టిన ఆలయాల పునర్నిర్మాణ, అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఈ సందర్భంగా మంత్రి అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో దేవాదాయ శాఖ కమిషనర్ అనిల్ కుమార్, అదనపు కమిషనర్ కృష్ణవేణి, చీఫ్ ఇంజనీర్ సీతారాములు, మల్లికార్జున రెడ్డి, ఇతర అధికారులు, సీజీఎఫ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష మెడికల్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ వేణుగోపాలరెడ్డి

కొల్లిపర,సెప్టెంబరు 30 ప్రభాతవార్త: జగనన్న ఆరోగ్య సురక్ష మెడికల్ క్యాంపును పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వేణుగోపాలరెడ్డి అన్నారు.శనివారం మండల కేంద్రం కొల్లిపర ఆరిమండవారి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్,జెడ్‌పి చైర్‌పర్సన్ కత్తెర క్రిస్టినా,ఎంపిపి భీమవరపు పద్మావతితో కలసి ఆయన ప్రారంభించారు.ఇంటింటి సర్వే ద్వారా ప్రతి కుటుంబంలోని సభ్యులందరికీ ఇళ్ళ వద్ద ఏడు రకాల పరీక్షలు నిర్వహించి దీర్ఘకాలిక వ్యాధులతో గుర్తించిన వారికి వైద్యశిబిరాల ద్వారా స్పెషలిస్టుల ద్వారా చికిత్స అందించటం జరుగుతుందన్నారు.జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా గ్రామంలో గడప గడపకు వైద్యం



అందుతుందన్నారు.ఈ జగనన్న ఆరోగ్య సురక్ష అత్యంత ముఖ్యమైన కార్యక్రమం అని జిల్లా వ్యాప్తంగా 16 సెంటర్లలో ఉచిత ఆరోగ్య సేవలు అందిస్తున్నట్లు చెప్పారు.గ్రామాల్లో 45 రోజుల పాటు శిభిరాలను ఏర్పాటు చేసి ప్రజలకు అన్ని రకాల వైద్య సేవలు అందిస్తున్నట్లు చెప్పారు.ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ మాట్లాడుతూ దేశ చరిత్రలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా మన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పేద ప్రజల ఆరోగ్యం కోసం ఉచితంగా ఆరోగ్య క్యాంపులు ఏర్పాటు చేయటం గొప్ప విషయమన్నారు.జెడ్‌పి చైర్‌పర్సన్ హెనీక్రిస్టినా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కూడా ఆరోగ్యంగా ఉండాలన్నదే ముఖ్యమంత్రి ధ్యేయమన్నారు.కార్యక్రమంలో ఎంపిడిఓ విజయలక్ష్మి,మండల వైద్యాధికారి లక్ష్మీసుధ,గ్రామ సర్పంచ్ పిల్లి రాధిక,మండల కన్వీనర్ అవుతు పోతిరెడ్డి,ఉప సర్పంచ్ అవుతు కృష్ణారెడ్డి,వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి జొన్నల శివారెడ్డి,నాయకులు కళ్ళం వీరారెడ్డి,భీమవరపు సంజీవరెడ్డి,నెర్ల కుటుంబరెడ్డి,గుడ్‌విల్ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఐసెట్‌లో సీటు పొందిన వారు 6 వరకు కాలేజీల్లో చేరవచ్చు

### తుది విడతలో 25,733 సీట్ల కేటాయింపు

### 96 కాలేజీల్లో 100 శాతం సీట్ల కేటాయింపు

### సాంకేతిక విద్య శాఖ కమిషనర్ వాకాటి కరుణ

**హైదరాబాద్, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు కాలేజీల్లో ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో చేరడానికి నిర్వహించే ఐసెట్-2023 కౌన్సెలింగ్‌కు సంబంధించిన తుది విడత సీట్ల కేటాయింపును సెప్టెంబర్ 26న చేశారు. తుది విడతలో సీటు పొందిన విద్యార్థులు కాలేజీల్లో చేరడానికి అక్టోబర్ 6 వరకు గడువును పొడిగించారు. వాస్తవంగా సీటు పొందిన విద్యార్థులు కాలేజీల్లో చేరడానికి సెప్టెంబర్ 30 వరకు గడువు ఉండగా.. దానిని కాస్త అక్టోబర్ 6 వరకు పెంచారు. ఐసెట్ కౌన్సెలింగ్‌లో రాష్ట్ర వ్యాప్తంగా 23,994 సీట్లను మొదటి విడతలో కేటాయించారు. తుది విడత సీట్ల కేటాయింపు పూర్తయ్యే సరికి 25,733 సీట్ల కేటాయింపు చేశారు. 27,803 సీట్లకు గానూ 25,773 సీట్ల కేటాయింపు జరగగా మరో 2070 సీట్లు ఖాళీగా ఉన్నాయి. ఐసెట్-2023లో 61,092 మంది అర్హత సాధించగా వారిలో 34,985 మంది సర్టిఫికెట్లన వెరిఫికేషన్‌కు హాజరయ్యారని సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ వాకాటి కరుణ తెలిపారు. సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తయిన వారిలో తుది విడతలో 19,831 మంది వెబ్ ఆప్షన్లు ఇచ్చారు. రాష్ట్రంలో 258 కాలేజీల్లో మొత్తం ఎంబీఏ, కోర్సుల్లో 24,487 సీట్లు అందుబాటులో ఉన్నాయి. వాటిలో 22,422 సీట్లు కేటాయించగా మరో 2065 సీట్లు ఖాళీగా ఉన్నాయి. 52 కాలేజీల్లో 3316 ఎంసీఏ సీట్లు ఉండగా వాటిలో 3311 సీట్లను కేటాయించారు. మరో 5 సీట్లు ఖాళీగా ఉన్నాయి. మొత్తం సీట్లు 27,803 సీట్లలో 25,733 సీట్లను కేటాయించారు. మరో 2070 సీట్లు ఖాళీగా ఉన్నాయి. రాష్ట్రంలోని 96 కాలేజీల్లో 100 శాతం సీట్ల కేటాయించారు.

## స్కూల్ అసిస్టెంట్ల బదలీలకు నేడు ఎడిట్ ఆప్షన్

### అర్ధరాత్రితో ముగిసిన వెబ ఆప్షన్ల ప్రక్రియ: పాఠశాల విద్యాశాఖ

**హైదరాబాద్, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని స్కూల్ అసిస్టెంట్(ఎస్‌ఏ) బదలీలకు సంబంధించిన వెబ్ ఆప్షన్ల ప్రక్రియ శనివారం అర్ధరాత్రితో ముగిసింది. నేడు వారికి ఎడిట్ ఆప్షన్లకు అవకాశం కల్పించనున్నారు. వాస్తవంగా ఎస్‌ఏల బదలీలకు సంబంధించిన వెబ్ ఆప్షన్లు ఇవ్వడానికి సెప్టెంబర్ 28, 29 తేదిల్లో అకాశం కల్పించినప్పటికీ.. 28వ తేదిన ప్రారంభం కావల్సిన వెబ్ ఆప్షన్ల ప్రక్రియ సాంకేతిక కారణాలతో ప్రారంభం కాకపోవడంతో.. సెప్టెంబర్ 29 మధ్యాహ్నం నుంచి ప్రారంభించారు. సెప్టెంబర్ 30 అర్ధరాత్రి వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశమిచ్చారు. నేడు(అక్టోబర్ 1, ఆదివారం) బదలీలకు సంబంధించి ఎస్‌ఏలు ఇచ్చిన వెబ్ ఆప్షన్లకు ఎడిట్ ఆప్షన్‌కు అవకాశమిచ్చినట్టు పాఠశాల విద్య శాఖ అధికారులు ప్రకటించారు. రాష్ట్రంలోని 33 జిల్లాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లోని స్కూల్ అసిస్టెంట్లు... అలాగే మల్టీజోన్-1లోని 19 జిల్లాల్లోని లోకల్‌బాడీ పాఠశాలల్లోని స్కూల్ అసిస్టెంట్లు బదలీలకు అర్హులని అధికారులు ప్రకటించారు.



# మరోసారి తండ్రి కాబోతున్న కోహ్లీ

**ముంబయి:** టీమిండియా మాజీ కెప్టెన్ విరాట్‌కోహ్లీ మరోసారి తండ్రికాబోతున్నట్లు తెలుస్తోంది. ఆతని సతీమణి బాలివుడ్ హీరోయిన్ అనుష్కశర్మ రెండోసారి గర్భం దాల్చినట్లుప్రచారంజరుగుతోంది. తమ రెండో బిడ్డకు సంబంధించి కోహ్లీ అనుష్కశర్మలు త్వరలోనే అధికారిప్రకటన చేస్తారని ఆయన సన్నిహితులు చెపుతున్నారు. ముంబయిలోని ఒక గైనకాలజీ క్లినిక్‌కు వచ్చినట్లు ఒక జాతీయ ఛానెల్ వెల్లడించింది. ఫోటోలు తీయవద్దని, త్వరలోనే అధికారిక ప్రకటనచేస్తామని జర్నలిస్టును కోహ్లీప్రత్యేకించి కోరినట్లు సమాచారం. గర్భం దాల్చడంవల్లనే అనుష్క కోహ్లీతోకలిసి క్రికెట్‌పర్యటనలకు వెళ్లడంలేదని మీడియాకుసైతం దూరంగా ఉంటున్నదని ప్రచారంజరుగుతోంది. అయితే ఈ వార్తలు రావడం ఇదే తొలిసారికాదు. గతంలోకూడా అనేకసార్లు వచ్చాయి. 2021లో పాప జన్మించింది. ఆమెకు వామికా అని పేరుపెట్టారు. వన్డే ప్రపంచకప్‌పోటీల్లో విరాట్ బిజీ కాగా అనుష్క తన కుమార్తె వామికాతో గడుపుతున్నది. సినిమాలు కూడాకొన్నింటిని వదిలేసిందని వినికిడి.




# టెన్నిస్‌లో బోపన్న,రుతుజ జోడీకి స్వర్ణం

**హ్యాంగ్జౌ:** ఆసియాక్రీడల్లో టెన్నిస్ విభాగంలో భారత్ తొలి బంగారుపతకం సొంతంచేసుకుంది. మిక్స్‌డ్ డబుల్స్‌ఓ రోహన్ బోపన్న, రుతుజ భోసలే ఫైనల్‌లో తైపీకి చెందిన సంగ్ లియాంగ్ జోడీపై 2-6, 6-3,10-4 తేడాతో విజయం సాధించి గోల్డ్‌మెడల్‌చేజిక్కించుకుంది. మొత్తంగా భారత్ ఖాతాలోకి తొమ్మిదో స్వర్ణం వచ్చిచేరింది. అంతకుముందు షూటింగ్‌లో శరబ్‌జోత్‌సింగ్, దివ్య తడిగోల్‌జోడీ రజతపతకం సాధించింద.ఇ పదిమీటర్ల ఎయిర్‌పిస్టల్ మిక్స్‌డ్ ఈవెంట్‌లో భారత్‌కు పతకం వచ్చింది. ఇప్పటివరకూ షూటింగ్‌లో పతకాల సంఖ్య 19క4 చేరుకోగా అన్నిగేమ్స్ కలిపి మొత్తం టీమిండియా 35 పతకాలను సొంతంచేసుకుంది. ఇక పురుషుల బ్యాడ్మింటన్‌కూడా సెమీఫైనల్‌కు చేరింది. వెయిట్‌లిఫ్టర్ మీరాబాయి చాను, బాక్సర్ లవ్లీనాలు కూడా ఇప్పటికే పతకాలు ఖాంచేసారు. వాటిని స్వర్ణం వైపు నడిపించుకుంటున్నారు. టేబుల్‌టెన్నిస్‌లో మాత్రం భారత్‌కు నిరాశే ఎదురయింది. స్టార్ ప్లేయర్ మనికా భాత్రా సింగిల్స్‌లో ఓటమి పాలయింది. సాయంత్రం పురుషుల హాకీలో పాకిస్థాన్‌తో భారత్ తలపడుతోంది.

# ఇదేనా చివరి వన్డేప్రపంచకప్




**న్యూఢిల్లీ:** వన్డే వరల్డ్‌కప్ ఫైనల్‌జట్టులోకి అనూహ్యంగా వచ్చిన సీనియర్ క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్ ఇదే తనకు చివరి ప్రపంచకప్ అని సంచలన వ్యాఖ్యలుచేసాడు. ఆలస్యంగా జట్టులోకి పిలుపు వచ్చినందుకు బాధేమీ లేదని స్పష్టంచేసాడు. ఇంగ్లండ్‌తో వార్మప్‌మ్యాచ్‌కోసం గువాహతికి చేరిన అశ్విన్ ఆమట్లాడుతు నిజాయితీగా చెప్పాలంటేనేను వరల్డ్‌కప్ పిలుపు ఆలస్యంగా రావడంపై ఆలోచించనేలేదు. ప్రతిమ్యాచ్‌ను ఆస్వాదించడమే నాకు తెలుసు. మరీముఖ్యంగా గత నాలుగైదేళ్లుగా ఇలాంటి ఆటతీరునే ప్రదర్శించానన్నాడు. కాసేపు నాముందు కెమేరా పెట్టవద్దని మీడియా వ్యక్తికి చెప్పా.అప్పుడు సదరు వ్యక్తి దినేశ్‌కార్తిక్‌మిమ్మల్ని ఇంటర్వ్యూచేస్తున్నాడని, ఆ అవకాశం నేను ఇచ్చాఅని చెప్పాడు. వరల్డ్‌కప్ జట్టులో ఉండటం సంతోషంగానే ఉన్నా ఒత్తిడికూడా అదేస్థాయిలో ఉంటుందన్నాడు. ఇపుడు ఈటోర్నీలోకూడా తాను ఆస్వాదిస్తూనే ఆడాలని,అప్పుడే మెరుగయిన ఆటతీరును ప్రదర్శించగలనని ఇదే నా చివరి వరల్డ్‌కప్ కావచ్చని అన్నాడు. అందుకే ప్రతిక్షణం ఆస్వాదించి జట్టును విజేతగా నిలిపేందుకు తన వంతుప్రయత్నంచేస్తానని అందరూ నేనేదో జోక్‌చేసానని అనుకోవచ్చని, కానీ జీవితమంటేనే ఎన్నో ఆశ్చర్యాలు ఉంటాయని, ఈరోజు నేను ఇక్కడ ఉంటానని ఎవరూ అనుకుని ఉండరేమో కూడా. పరిస్థితులు అలా మారిపోతుంటాయని, జట్టుమేనేజ్‌మెంట్ నాపై చూపిననమ్మకం నిరూపించుకోడానికి ప్రయత్నిస్తానని, ఒత్తిడిని అధిగమించి రాణించడమే ఇలాంటి మెగా టోర్నీల్లో కీలకమని అశ్విన్ అన్నాడు.

# షూటింగ్‌లో టీనేజర్ల హవా



**న్యూఢిల్లీ:** ఒలింపిక్స్ అయినా ఆసియా క్రీడలు అయినాసరే కామన్వెల్త్‌లో పాల్గొన్నా ప్రపంచ ఛాంపియన్‌షిప్ అయినాసరే కొన్నేళ్లుగా భారత్ విరివిగా పతకాలు తెస్తున్న ఏకైక క్రీడ షూటింగ్. అభినవ్ బింద్రా 2008 బీజింగ్ ఒలింపిక్స్‌లో ఈ గేమ్‌లో స్వర్ణం గెలిచి రికార్డు సాధించాడు. అప్పటినుంచి షూటింగ్‌లోభారత్ ఒక్కసారిగాపెరుగుతూ వచ్చింది. ఒకరివెంట ఒకరు ప్రతిభావంతులు వెలుగులోకి వచ్చారు. తాజాగా ఆసియా క్రీడల్లో భారత షూటర్ల ప్రదర్శన అలాగే ఉంది. ముఖ్యంగా టీనేజర్ల జోరు ఎక్కువ ఉంది. మన షూటర్లు చెలరేగి పోతున్నారు. ప్రపంచ రికార్డుస్థాయి పతకాలను సాధిస్తున్నారు. పోటీల ఆరోరోజునాటికి భారత్ సాధించి పతకాల్లో సగం పతకాలు షూటింగ్ లోనే వచ్చాయి. నెగ్గిన 18 పతకాల్లో ఆరు స్వర్ణం, ఏడు రజతం, ఎనిమిది కాంస్యం ఉన్నాయి.

ఇషాసింగ్, పాలక్, మనుబాకర్, రమితజిందాల్, రుద్రాంక్ష పటేల్, పాలక్ లాంటి షూటర్లు ఈపతకాలుసాధించినవారిలో ఉన్నారు. తెలంగాణ యువతి ఇషాసింగ్ ఈగేమ్‌లో చెలరగిపోతోంది. ఆమె ఏకంగా నాలుగు పతకాలుసాధించింది. 25 మీటర్ల పిస్టల్ టీమ్‌లో స్వర్ణం గెలిచిన ఆమెఓ ఇదే ఈవెంట్ వ్యక్తిగత విభాగంలో రజతం సాధించింది. తర్వాత పది మీటర్ల ఎయిర్‌పిస్టల్‌టీమ్ వ్యక్తిగత విభాగాల్లో రజతం గెలిచింది. గతంలోకూడాప్రపంచకప్‌లో అదరగొట్టేప్రదర్శనచేసింది. ఇక ఒలింపిక్స్ తన లక్ష్యం అని చెపుతోంది.

# స్క్వాష్‌లో పాక్‌పై భారత్ గెలుపు

## భారత్ ఖాతాలో మరో స్వర్ణం

**హ్యాంగ్జౌ:** ఆసియాక్రీడల్లో భారత పతకాలజోరు కొనసాగుతోంది. పురుషుల స్క్వాష్ విభాగంలో చివరివరకూ ఉత్కంఠగా సాగిన ఫైనల్ మ్యాచ్‌లో పాకిస్థాన్‌పై భారత్ విజయం సాధించింది. దీనితో స్క్వాష్‌లో తొలి స్వర్ణం గెలిచింది ఒకానొకదశలో భారత్ రజతానికే పరిమితం అవుతుందనిపించింది. కీలక రౌండ్‌లో భారత ప్లేయర్ అభయ్‌సింగ్ చివరివరకూ పోరాడి గెలిపించాడు. ఐదు గేమ్‌లలో భారత్ పాక్ చెరో రెండేసి విజయాలు సాధించడంతో చివరి రౌండ్ కీలకం అయింద.ఇ చివరిపోరాటంలో పాక్‌ప్లేయర్ నూర్‌జమాన్‌పై అభయ్ 12-10 పాయింట్లతో గెలిచాడు. దీనితో భారత్ 3-2 తేడాతో పాక్‌ను ఓడించి స్వర్ణం సాధించింది. భారత్ చివరిసారిగా స్క్వాష్‌లో 2014 ఆసియాక్రీడల్లో గెలిచింది. మొత్తంగా ఇవాళ టీమ్ ఇండియాకు ఇది రెండో బంగారుపతకం. టెన్నిస్‌లో రోహన్, రుతుజ జోడీమిక్స్‌డ్ డబుల్స్ విభాగంలో స్వర్ణం సాధించారు. ప్రస్తుతం భారత్ ఖాతాలో మొత్తం 36 పతకాలున్నాయి. ఇందులో పది స్వర్ణం, 13 రజతం, 13 కాంస్యపతకాలున్నాయి. దీనితోపతకాల పట్టికలో నాలుగోస్థానంలో కొనసాగుతోంది. భాక్సింగ్, వెయిట్ లిఫ్టింగ్, బ్యాడ్మింటన్ విభాగాల్లో పతకాలు మరింతగాపెరిగే అవకాశం ఉంది.

# పాక్‌క్రికెటర్ షాదాబ్ ఇంటవిషాదం

**న్యూఢిల్లీ:** పాకిస్థాన్‌క్రికెటర్ షాదాబ్‌ఖాన్ ఇంట్లో విషాదంచోటుచేసుకుంది. ఆయన మేనత్త కన్నుమూసింది. ప్రపంచకప్ ఆడేందుకు భారత్‌వచ్చిన షాదాబ్ తన మేనత్త చనిపోయిందనే సమాచారం తెలిసిందని ఎక్స్ ఖాతాలో తెలిపాడు. ఆమె ఆత్మశాంతికోసం ప్రార్థనలు చేయాలని అభిమానులను కోరాడు.

ఆమె ఎలా చనిపోయిందన్న వివరాలను షాదాబ్ వెల్లడించలేదు. మీ మేనత్త ఆత్మకు శాంతిచేకూరాలని కోరుకుంటున్నామనంటూ షాదాబ్ ట్వీట్‌పట్ల ఫ్యాన్స్ విరివిగా స్పందించారు. ఇప్పటికే పాక్‌జట్టు భారత్‌చేరుకుంది. ప్రస్తుతం పాక్ క్రికెటర్లు హైదరాబాద్‌లోనే ఉన్నారు.

నవంబరు 19వరకూ షాదాబ్ భారత్‌లోనే ఉండే అవకాశం ఉంది. కొద్దిగంటల్లోనే హైదరాబాద్‌లోనిర్వహించినన రపపంచకప్ ఈవెంట్‌లో సంజూశాంసన్‌తోకలిసి షాదాబ్‌ఖాన్ పాల్గొన్నాడు. అలాగే న్యూజిలాండ్ జట్టుతో పాకిస్థాన్ జట్టు పోటీపడిన వార్మప్ మ్యాచ్‌లోకూడా షాదాబ్ పాల్గొన్నాడు. ఈమ్యాచ్‌లో షాదాబ్ ఖాన్ స్పిన్ ఆల్‌రౌండర్ బౌలింగ్‌కు రాలేదు.

# వాణిజ్యం

# కస్టమర్లకు నచ్చిన బ్యాంకు కార్డులు జారీ

**ముంబై, సెప్టెంబరు 30:** అక్టోబరు 1 నుంచి బ్యాంకు కార్డుల ఎంపికలో వినియోగదారులు వారి ఇష్టం ప్రకారం పేమెంట్ నెట్‌వర్క్‌ను ఎంచుకోవచ్చు. డెబిట్, క్రెడిట్, ప్రీపెయిడ్ కార్డుల కోసం వీసా, మాస్టర్ కార్డు, రూపే వంటి నచ్చిన వారిని పేమెంట్ ఆప్షన్‌గా ఎంచుకునే సదుపాయాన్ని ఇచ్చారు. దీనికి సంబంధించిన నిబంధనల గురించి భారతీయ రిజర్వ్ బ్యాంకు గతంలో నోటిఫికేషన్ జారీ చేయగా, తాజాగా ఇది అక్టోబరు 1 నుంచి అమల్లోకి వస్తుంది. ఇక మీదట వినియోగదారులకు ఇవ్వాల్సిన కార్డులను బ్యాంకులు నిర్ణయించవు. వినియోగదారులు వారు నచ్చిన కార్డులను ఎంపిక చేసుకోవచ్చు. ఇంతకుముందు బ్యాంకులు, కార్డులు జారీ చేసేటప్పుడు ఒకే విధమైన కార్డులను ఇవ్వడానికి కొన్ని ప్రత్యేక ఒప్పందాలను చేసుకున్నట్లు సమాచారం. కస్టమర్‌లకు నచ్చినటువంటి పేమెంట్ కార్డును ఎంచుకునే అవకాశం ఇవ్వాలని పలువురి నుంచి అభ్యర్థనలు వచ్చాయి. దీంతో ఆర్‌బిఐ ఈ కొత్త రూల్స్‌ను తెచ్చింది. దీని ప్రకారం, బ్యాంకులు ఒకటి కంటే ఎక్కువ కార్డులను జారీ చేయాలి. అందులో నుంచి కస్టమర్లకు నచ్చిన వాటిని సెలెక్ట్ చేసుకోవచ్చు. కార్డు నెట్‌వర్క్ పోర్టబిలిటీ ప్రకారం, బ్యాంకులు తమ వ్యాపార నమూనాలలో మార్పులు చేయాల్సి ఉంటుందనినిపుణులు పేర్కొంటున్నారు. ప్రస్తుతం పెద్ద బ్యాంకులు ఈ మార్గదర్శకాలకు




అనుగుణంగా రెండు లేదా అంతకంటే ఎక్కువ నెట్‌వర్క్‌లలో కార్డులను జారీ చేస్తున్నాయి. ఇప్పుడు ఇదే దారిలో మిగతా బ్యాంకులు కూడా పయనించనున్నాయి.

# ఇక చౌక ధరకే పచ్చి శనగపప్పు..

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 30:** కేంద్ర ప్రభుత్వం దగ్గర బియ్యం, గోధుమలే కాదు, ఇంకా చాలా రకాల ఆహార ధాన్యాలు, పప్పు దినుసులు స్టాక్ ఉన్నాయి. కొన్నింటిని విదేశాలకు కూడా ఎగుమతి చేస్తోంది. అయినా ఇంకా చాలా ఉంటున్నాయి. అందుకే కేంద్రం అలాంటి వాటిని ప్రజలకు కాస్త తక్కు ధరలకు ఇచ్చేందుకు ప్రయత్నిస్తోంది. ఆ క్రమంలో స్టాక్ బాగా ఎక్కువగా ఉన్న పచ్చి శనగపప్పును కేంద్రం సబ్సిడీకి ఇచ్చేందుకు సిద్ధమైంది. ఈ బాధ్యతను హైదరాబాద్ వ్యవసాయ సహకార సంఘం (హెచ్‌ఎసిసి)కు అప్పగించింది. అక్టోబరు 1 నుంచి హాకా తక్కువ ధరకు పచ్చి శనగపప్పును అమ్మబోతోంది. భారత్‌దాల్ పేరుతో పచ్చిశనగపప్పు అమ్మకాలను హాకా చేపట్టనుంది. కేజీ రూ.60కి అమ్మనుంది. అదే 30 కేజీల బస్తా కొంటే 55కే ఇవ్వబోతోంది. ముందుగా తెలంగాణలో అమ్మనుంది. ముందుగా 20 శాతం సబ్సిడీపై అమ్మేందుకు హాకా రెడీ అయ్యింది. అక్టోబర్ 1న మధ్యాహ్నం 3 గంటల నుంచి ఈ సేల్స్ ప్రారంభమవుతుంది. ప్రస్తుతం మార్కెట్లో కేజీ పచ్చి శనగపప్పు ధర రూ.90 దాకా ఉంది. ఈ హాకా తెలంగాణలో మాత్రమే కాదు, దేశవ్యాప్తంగా 18 రాష్ట్రాల్లో



సంచార వాహనాల ద్వారా పచ్చి శనగపప్పును అమ్మనుంది. తెలంగాణలో అమ్మేందుకు 200 ట్రాలీ ఆటోలను రెడీ చేసుకుంది. సామాన్య ప్రజలే కాదు, ట్రస్టులు, జైళ్లు, ధార్మిక సంస్థలు, పోలీసులకు కూడా తక్కువ ధరకు అమ్మనుంది. అలాగే ఎన్జీవోలు, హోల్‌సేల్, రిటైల్ వ్యాపారులు, ఆస్పత్రులు, ఇ-కామర్స్ సైట్లు, షాపింగ్ మాల్స్, ప్రైమరీ కోపరేటివ్ సొసైటీలకు, సామూహిక కిచెన్‌లకు 30 కేజీల సంచులు అమ్మబోతోంది. ధర తగ్గుతుంది, కేజీకి రూ.30 దాకా సేవ్ అవుతుంది కాబట్టి దేశంలో ప్రజలు ఇప్పుడు పచ్చి శనగపప్పు వాడకాన్ని పెంచే అవకాశం ఉంటుంది. తద్వారా శనగల పంటలు వేసే రైతులకు కూడా మేలు జరగనుంది.

# వేదాంత షేర్లకు డీమెర్జర్ ఎఫెక్ట్!

**ముంబై, సెప్టెంబరు 30:** అనిల్ అగర్వాల్ నేతృత్వం లోని వేదాంతా గ్రూప్ తన అల్యూమినియం, ఆయిల్ అండ్ గ్యాస్, పవర్, స్టీల్, ఫెర్రస్ మెటీరియల్స్, వేదాంత బేస్ మెటల్‌లను ఆరు వ్యాపారాలుగా విడదీసి మార్కెట్లో లిస్ట్ చేయనున్నట్లు ఇటీవల ప్రకటించింది. ఇలా డీమెర్జర్‌చేయడం ద్వారా సంస్థ వాల్యూయేషన్‌ను పెంచడం, వేగవంతమైన వృద్ధి, సామర్థ్యాన్ని మరింతపెంచేందుకు వీలవుతుందని ఛైర్మన్ అనిల్ అగర్వాల్ ఓ ప్రకటనలో చెప్పారు. 2025 ఆర్థిక సంవత్సరం నాటికి ఈ ప్రక్రియ పూర్తవుతుందని కంపెనీ భావిస్తోంది. అయితే వేదాంత తన కంపెనీలను విడదీయడం వల్ల సెగ్మెంట్-ఆధారిత పెట్టుబడిదారులను ఆకర్షించవచ్చని నిపుణులు పేర్కొంటున్నారు. కంపెనీలను విడదీసినప్పటికీ, దాని వాటి ప్రాథమిఒక అంశాలు అలాగే ఉంటాయని కూడా వారు తెలిపారు. ప్రాఫిట్‌మార్ట్‌సెక్యూరిటీస్ రీసెర్చ్ హెచ్ అవినాష్ గోరక్షకర్ మాట్లాడుతూ, స్వల్పకాలానికి, స్టాక్‌లో కొంత కదలిక ఉండవచ్చు, కానీ మధ్యస్థం నుంచి దీర్ఘకాలికంగా చూస్తే వేదాంత షేర్లపై ప్రభావం ఉండదని అన్నారు. మార్కెట్ ముగిసిన తర్వాత వేదాంత నుంచి ఈ ప్రకటన రావడం వల్ల దీని ప్రభావం శుక్రవారం నాటి మార్కెట్లో పెద్దగా కనిపించలేదు. అయితే మంగళవారం మాత్రం ఈ నిర్ణయం కంపెనీ షేర్లలో ప్రభావం చూపుతుందని నిపుణులు పేర్కొంటున్నారు. ఇదిలా ఉండగా, భారతీయ వ్యాపార సంస్థ వేదాంత గ్రూపుకు ప్రముఖ అనంతర్జాతీయ రేటింగ్ ఏజెన్సీ మూడీస్ ఇన్వెస్టర్స్ సర్వీస్ గట్టి షాక్ ఇచ్చింది. దాని మాతృ సంస్థ వేదాంత రిసోర్సెస్ సీనియర్ అన్ సెక్యూర్డ్ బాండ్స్‌పై రేటింగ్ డౌన్ గ్రేడ్ చేసింది. రానున్న రోజుల్లో రుణ పునర్నిర్మాణం విషయంలో హై రిస్క్ ఎదుర్కొనుండడమే ఇందుకు కారణమని తెలిపింది. దీంతో షేర్ వాల్యూ తీవ్రత ఒడుదుడుకులకు గురైంది. ప్రస్తుత కమొడిటీ ప్రైసెస్ దృష్ట్యా వేదాంత రిసోర్సెస్ ఆప రేటింగ్ సబ్సిడరీలు క్యాష్ ఫ్లోస్ జనరేట్ చేయడంలో ఇబ్బందులు ఎదుర్కోవచ్చని అభిప్రాయం వ్యక్తంచేసింది.




వేదాంత రిసోర్సెస్ అన్ సెక్యూర్డ్‌బాండ్స్ రేటింగ్‌ను మూడీస్ సిఎఎ3 నుంచి సిఎఎ2కు డౌన్ గ్రేడ్ చేసింది. వ్యవస్థాపకులు అనిల్ అగర్వాల్ కంపెనీ కార్పొరేట్ ఫ్యామిలీ రేటింగ్ కూడా సిఎఎ2 నుంచి సిఎఎ1కెజి తగ్గిస్తూ, నెగిటివ్ అవుట్ లుక్ కలిగి ఉన్నట్లు పేర్కొంది. దీంతో నిఫ్టీ100ఇండెక్స్‌లో వేదాంత టాప్ లూజర్‌గా మిగిలింది. వరుసగా 8 ట్రేడింగ్ సెషన్లలోనూ వేదాంత స్టాక్ భారీ క్షీణత నమోదు చేసింది. తద్వారా ఫిబ్రవరి తర్వాత ఈ స్థాయిలో వరుసగా ఇన్ని రోజుల పాటు నష్టాలు మూటగట్టుకోవడం ఇదే తొలిసారి.

# టిసిఎస్ ఉద్యోగులకు షాక్


**ముంబై, సెప్టెంబరు 30:** ఉద్యోగులకు ప్రముఖ దేశీయ టెక్ దిగ్గజం టాటా కన్సల్టెన్సీ సర్వీస్ (టిసిఎస్) భారీ షాక్ ఇచ్చింది. అక్టోబర్ 1, 2023 నుంచి హైబ్రిడ్ వర్క్‌కు స్వస్తి చెబుతున్నట్లు ఆ సంస్థ ఉద్యోగులకు ఇంటర్నల్ మెయిల్స్ పంపినట్లు పలు నివేదికలు వెలుగులోకి వచ్చాయి. హైబ్రిడ్ వర్క్‌కు గుడ్‌బై చెప్పిన టిసిఎస్ కార్యాలయాలకు వచ్చి పనిచేయాలని కోరింది. ఈ పరిణామంతో దేశీయంగా ఐటి విభాగంలో




పనిచేస్తున్న మొత్తం 50 లక్షల మంది వర్క్‌ఫోర్స్ ఆఫీస్ నుంచి వర్క్ చేయాల్సి ఉంటుందని తెలిసింది. అయితే ఈ హైబ్రిడ్ వర్క్‌కు పూర్తి స్థాయిలో ముగింపు పలికే వరకు ఉద్యోగులు వారానికి మూడు రోజులు ఆఫీస్‌కు రావాల్సి ఉంటుంది. ఉద్యోగులకు ఈ సౌకర్యం కల్పిస్తుంటే పలు విభాగాల్లో మేనేజర్లుగా పనిచేస్తున్న పై స్థాయి సిబ్బంది మాత్రం వారానికి 5 సార్లు ఆఫీస్‌కు రావాల్సిందేనని టిసిఎస్ చెప్పినట్లు వెలుగులోకి వచ్చిన పలు నివేదికలు చెబుతున్నాయి. కంపెనీ ఫ్లెక్సిబిలిటీ/హైబ్రిడ్ పాలసీలను అలాగే కొనసాగించి అవసరమైన చోట మినహాయింపులు ఇస్తుంది. చీఫ్ హ్యూమన్ రిరోర్సెస్ ఆఫీసర్ ఉద్యోగులకు ఇంటర్నల్ మెయిల్ పంపగా, ఆ మెయిల్స్ ఏముందనే అంశంపై స్పష్టత వచ్చింది. యాజమాన్యం ఉద్యోగులకు పెట్టిన మెయిల్స్ అన్నీ విభాగాల ఉద్యోగులు తప్పనిసరిగా ఆఫీస్‌కు రావాల్సి ఉంటుంది. సెప్టెంబరు 1 నుంచి ఈ కొత్త నిబంధనల్ని అమలు చేస్తున్నాం' అని పేర్కొన్నారు. అదే టిసిఎస్ సెప్టెంబరు 2022 నుంచి ఉద్యోగులు వారానికి మూడురోజులు కార్యాలయంలో పని చేయాల్సి ఉంటుంది. కాదు కూడదు అంటే సదరు సిబ్బందిపై తీసుకునే చర్యలు కఠినంగా ఉంటాయని టిసిఎస్ హెచ్చరించింది. కాగా హైబ్రిడ్ వర్క్ ముగింపుపై పలు మీడియా సంస్థలు టాటాను సంప్రదించాయి. కానీ ఎలాంటి స్పందన రాలేదు.


# ధరలు పెంచిన 'హీరో'

**ముంబై, సెప్టెంబరు 30:** ప్రముఖ ద్విచక్ర వాహన తయారీ సంస్థ హీరోమోటో కార్ప్ కీలక నిర్ణయం తీసుకుంది. ఎంపిక చేసిన మోటార్ సైకిళ్లు, స్కూటర్ల ఎక్స్-షోరూం ధరల్ని పెంచుతున్నట్లు ప్రకటించింది. పెంచిన ధరలు అక్టోబరు 30 నుంచి అమల్లోకి రానున్నాయి. అయితే ఎంత శాతం మేర పెరుగుతుందనే అంశంపై పలు నివేదికలు వెలుగులోకి వచ్చాయి. వెహికల్స్‌ను మార్కెట్లో ఉన్న డిమాండ్, మోడల్స్ ఆధారం గా ఒక శాతం పెరిగే అవకాశం ఉందని సమా చారం. పెరిగిపోతున్న ధరలు, కాంపిటీషన్, ద్రవ్యోల్బణం కారణంగా వాహనాల ధరల్ని పెరుగుదలకు కారణ మని హీరోమోటోకార్ప్ తన రెగ్యులేటరీ ఫైలింగ్ తెలిపింది. ఇంతకుముందు కొత్తగా ప్రారంభించిన ఫ్లాగ్‌షిప్ కరిజ్మా ఎక్స్‌ఎంఆర్ ప్రమోషనల్ ఆఫర్ ముగిసిందున అక్టోబర్ 1 నుంచి ఎక్స్ షోరూం ధరను రూ.7వేలు పెంచుతున్నట్లు ప్రకటించింది. హీరో కరిజ్మా ఎక్స్ ఎంఆర్ ప్రస్తుత బుకింగ్ విండక్ష రూ.1,72,900 ప్రారంభ ధరతో అందుబాటులో ఉంది. ఇది సెప్టెంబరు 30తో ముగియనుంది. ఇకపై పెంచిన ధరలతో సేల్స్ నిర్వహిస్తామని హీరో కంపెనీ ప్రతినిధులు తెలిపారు.




# ఆన్‌లైన్ గేమింగ్‌పై 28% జిఎస్‌టి!

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 30:** క్యాసినోలు, బెట్టింగ్, గుర్రపు పందాలు, ఆన్‌లైన్ గేమింగ్‌పై 28శాతం పన్ను విధిస్తున్నట్లు జిఎస్‌టి కౌన్సిల్ గతంలో నిర్ణయించిన విషయం విదితమే. దీని అమలు తేదీని అక్టోబర్ 1గా పేర్కొంది. దీనికి సంబంధించి గేమింగ్ కంపెనీలకు నోటీసులు కూడా పంపారు. ఇకమీదట జిఎస్‌టి చట్టానికి అనుగుణంగా ఆఫ్‌షోర్ ఆన్‌లైన్ గేమింగ్ ప్లాట్‌ఫారమ్‌లు ఇండియాలో రిజిస్ట్రేషన్ తీసుకోవడం, అలాగే 28శాతం పన్ను చెల్లించడం తప్పనిసరి. ఆన్‌లైన్ గేమింగ్, గుర్రపు పందెం, క్యాసినోలపై 28శాతం జిఎస్‌టి విధిస్తున్నట్లు జిఎస్‌టి కౌన్సిల్ జులైలో ప్రకటించింది. కౌన్సిల్ నిర్ణయాన్ని అమలు చేసేందుకు కేంద్ర జిఎస్‌టి, ఇంటిగ్రేటెడ్ జిఎస్‌టి చట్టాలకు సవరణలను పార్లమెంట్ గత నెలలో ఆమోదించింది. ఈ నిబంధనలను అమలు చేయడానికి అక్టోబరు 1 అపాయింటెడ్ డేట్ అని ఆర్థిక మంత్రిత్వ శాఖ నోటిఫై చేసింది. ఇది అమల్లోకి వచ్చిన 6 నెలల తర్వాత ఫలితాలు ఎలా ఉన్నాయో సమీక్ష చేయనున్నారు. ఇంతకు ముందు ఆన్‌లైన్ గేమింగ్‌పై 18శాతం జిఎస్‌టి ఉండగా, ఇక అది 28శాతానికి చేరింది. భారత్‌లో ఆన్‌లైన్ గేమింగ్స్ పట్ల ఎక్కువ ఆదరణ ఉంది. 2025 నాటికి పరిశ్రమ రూ.41 వేల కోట్లకు చేరుకుంటుందని అంచనా.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14